ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 228 పేజీలు: 8+16 వెల: 8.00

**గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా**
త్వరలో ఆర్డినెన్స్ జారీ..
మరిన్ని విశేష అధికారాలు
కమిషనర్ రంగనాథ్ వెల్లడి
2



## ఆస్తి పన్ను, నల్లా బిల్లు
# ఇక నెలవారీగా!
### కరెంట్ బిల్లు తరహాలో జారీ చేసేట్లు చర్యలు

**గడువు దాటితే అపరాధరుసుం విధింపు**
**ఎల్ఆర్ఎస్‌పై ఆదాయం కార్పొరేషన్ల ఖతాలో జమ**
**సాధ్యాసాధ్యాలను పరిశీలించ వలసిందిగా సిఎం రేవంత్ ఆదేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇప్పుడున్న పన్నుల విధానాన్ని సరళీకృతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. నగరంలో ప్రస్తుత ఆస్తి పన్నులను జిహెచ్ఎంసీ,నల్లా బిల్లులను హైదరాబాద్ జలమండలి వసూలు చేస్తున్నాయి. జిహెచ్ఎంసీ పరిధిలోని నివాసాలకు నెలకు 20వేల లీటర్ల వరకు తాగు నీటిని ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోంది. అంతకు మించి నీటినివాడుతున్న ఆపార్ట్‌మెంట్ల నుంచి మాత్రమే నల్లా బిల్లులను జలమండలి వసూలు చేస్తోంది. జిహెచ్ఎంసీ ప్రస్తుతం ఆస్తి పన్ను ఆరు నెలలకు ఒకసారి,జలమండలి నల్లాబిల్లులను నెలకోసారి జారీ చేస్తోంది. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించేందుకు కొన్ని ప్రాంతాల్లో నామమాత్రంగా రూ.50 వసూలు చేస్తున్నారు. ఈబిల్లుల చెల్లింపు వినియోగదారులకు మరింత వెసులుబాటుగా ఉండేలా కొత్తవిధానం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల అధికారులతో చర్చించారు. డిస్కంలు ప్రతి నెలా కరెంట్ బిల్లు పద్ధతి ప్రకారం జారీ చేస్తాయి. గడువు తేదీలోగా చెల్లించే విధానం >>2



## మాజీ సిఎస్ సోమేశ్‌కు సిఐడి
# నోటీసు
### వాణిజ్య పన్నుల శాఖలో రూ.1400 కోట్ల కుంభకోణం
### బోగస్ ఇన్వాయిస్‌లతో స్కామ్, కేసులో ఎ-5గా సోమేశ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14:** తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కుంభకోణంలో సిఐడి అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్‌కు సిఐడి పోలీసులు నోటీసులు జారీ చేశారు. వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించారని అధికారులు గుర్తించారు. సోమేశ్‌కుమార్‌తో పాటు మరో ముగ్గురు అధికారులను సిఐడి అధికారులు నోటీసులు ఇచ్చారు.త్వరలోనే వీరి స్టేట్‌మెంట్లను రికార్డు చేయనున్నారు. ఈ కేసులో ఏ1గా వాణిజ్య పన్నుల అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు,ఏ2గా ఉప కమిషనర్ శివరామ్ ప్రసాద్,ఏ3గా హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్‌బాబు,ఏ4గా ప్లియంటో టెక్నాలజీస్ ఉండగా.. సోమేశ్‌కుమార్‌ను ఏ5గా సిఐడి పోలీసులు చేర్చారు. తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ విభాగంలో జరిగిన రూ.1400 కోట్ల కుంభకోణం కేసును జులై 29న సిఐడికి ప్రభుత్వం బదిలీ చేసింది. వాణిజ్య పన్నుల విభాగంలో నమోదైన ఈ కేసు పలు రాష్ట్రాలతో ముడిపడినట్లు ప్రాథమిక దర్యాప్తులో అధికారులు నిర్ధారణకు వచ్చారు. కేసు తీవ్రత దృష్ట్యా సిసిఎస్ నుంచి సిఐడీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం >>2

## గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం
# ప్రత్యేక బోర్డు



**మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.5లక్షల పరిహారం**
**ప్రజావాణిలో ప్రత్యేక కౌంటర్**
**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ వినోద్ ఆధ్వర్యంలో రూపొందించిన గల్ఫ్ బాదితులకు సంబంధించిన ఐదు అంశాలపై సమావేశంలో చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని, అందులో గల్ఫ్‌ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు ఈకమిటీలో సభ్యులుగా నియమించి దీనికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేయాలని నిర్ణయించారు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డుతో పాటు ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి నిర్వహిస్తే బాగుంటుందని అన్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రజావాణిలో ఈనెల 20వ తేది నుంచి గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామన్నారు. గురుకుల పాఠశాలలో, కళాశాలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో చదవాలని అనుకునే వారికి 100శాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గల్ఫ్‌దేశాలలో మరణించిన కుటుంబాలకు రూ.5లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, అంతకంటే ముందుకు చనిపోయిన వారికి లక్షరూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. వేములవాడ >>2



మావోయిస్టులు ఉపయోగించిన యుబిజిఎల్

## భద్రత బలగాలపై నక్సలైట్ల ప్రతీకార చర్య
**సుక్మా జిల్లాలో ఘటన**
**యుబిజిఎల్‌తో మెరుపు దాడులు**

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో భద్రతా దళాల శిభిరంపై నక్స లైట్లు ప్రతికార చర్యకు పూనుకున్నారు. సుక్మా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కిరణ్ చవాన్ ధృవీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. జగర్గుండ పోలీసు స్టేషన్ పరిధిలోని మావోయిస్టు అగ్రనేత హిడ్మాకు చెందిన పూర్వీ గ్రామంలో ఉన్న భద్రతా దళ శిభిరంపై దాదాపు 15 నుంచి 20 మంది నక్స లైట్ల బృందం శుక్రవారం సాయంత్రం క్యాంపు సమీపంలోకి చేరుకుని అకస్మాత్తుగా దాడి చేశారని అన్నారు. భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని అండర్ బారెల్ గ్రానేడ్ లాంచర్ (యూబీజీఎల్) ద్వారా 15 నుంచి 20 గ్రైనెడ్‌లను కాల్చారని పేర్కొన్నారు. వెంటనే స్పందించిన భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయని, గంటల తరబడి జరిగిన ఈ ఎన్‌కౌంటర్ అనంతరం నక్స లైట్లు పారిపోయారని పేర్కొన్నారు. ఈ దాడికి భద్రతా బలగాలు ధీటుగా సమాధానం ఇచ్చాయని, ఆ తరువాత నక్స లైట్లు అడవి, చీకటిని ఉపయోగించుకుని తప్పించుకున్నారని తెలిపారు. ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, నక్స లైట్‌ల సామాగ్రిని, భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయని, ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలియజేశారు.

## మానేరుపై బ్రిడ్జి..
# పెద్దపల్లికి బైపాస్




**ఇందిరా మహిళా శక్తి కింద మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం**
**విద్యుత్‌పై తెలంగాణ ఓ రోల్ మోడల్: ఉప ముఖ్యమంత్రి భట్టి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో / పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో తీసుకునే ప్రతీ నిర్ణయం ప్రజల అవసరాల కోసమేనని ఉపముఖ్య మంత్రి మల్లుభట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో విస్తృతంగా పర్యటించారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలోని 132కెవి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, పెద్దపల్లిమండలం రాఘవాపూర్‌గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, ఎస్‌ఈ ఎన్‌పిడిసిఎల్ నిర్మాణ పనులకు, పెద్దపల్లి పట్టణంలోని మార్కెట్ యార్డ్ 33/11 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, అమృత్ 2.0 టియుఎఫ్ఐడిసి కింద చేపట్టిన తాగునీటి సరఫరా పనులకు, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మేడారం వద్ద 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కట్నెనపల్లి గ్రామంలో 33/11 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం, వెల్గటూర్, గొల్లపల్లి, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

అనంతరం పెద్దపల్లిలో జెండా చౌరస్తా ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో, ధర్మారంలో మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల చిరకాల వాంఛ పత్తిపాక తప్పనిసరిగా నిర్మిస్తామని అన్నారు. దేశ తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు అనే భావించి ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే పెద్దపల్లి ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు, ఓదెల మండలంలో మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు సైతం ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లిలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 30 కోట్ల రూపాయలతో 5 సబ్ స్టేషన్ పనులు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అమృత్ 2.0, టియుఎఫ్ఐడిసి కింద 50 కోట్ల నిధులతో త్రాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజల బావోద్వేగాలను దృష్టిలో ఉంచుకొని 10వేల కోట్ల రూపాయలతో పెద్దపల్లి జిల్లాలో 800 మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం మంజూరు చేశామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన48గంటల వ్యవధిలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రతి నెల మహిళా ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం 400 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగే దశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు రాబోయే ఐదు సంవత్సరాలలో లక్షల కోట్లు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాటడుతూ సబ్ స్టేషన్ల నిర్మాణం, అమృత్ 2.0క్రింద 25 కోట్లతో తాగునీటి సరఫరా పనులు, టియుఎఫ్ఐడిసి కింద 30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మొన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో పనులు ప్రారంభించి, చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రాజెక్ట్ నిర్మిస్తామని అన్నారు.

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని, అదేవిధంగా పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెద్దపల్లి నుంచి జమ్మికుంట పోయే రోడ్డు పొత్కపల్లి నుంచి వెళ్లే విధంగా రోడ్డు వేస్తే 14 కిలోమీటర్లు తగ్గుతుందని, దీంతో ఓదెల మండలం, శ్రీరాంపూర్ మండలంలోని రైతులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు.సుల్తానాబాద్‌లో మంజూరు చేసిన భూమిలో ఐటి టవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. పెద్దపల్లి నియోజక వర్గానికి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు ప్రతిపాదనలు సైతం పరిశీలించాలని ఎమ్మెలే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్, ఆర్డీఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, మాజీ జడ్పిటిసిలు మినుపాల స్వరూప ప్రకాష్ రావు, బొద్దుల లక్ష్మణ్, యాట దివ్యా రెడ్డి, మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, అన్నయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

## మహేశ్ కుమార్ గౌడ్‌కు
# నేడు పిసిసి పగ్గాలు
**మ.2:45కు బాధ్యతల స్వీకరణ**
**ఇందిరాభవన్ ముందు బహిరంగ సభ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికైన మహేశ్‌కుమార్ గౌడ్ ఆదివారం పదవిబాధ్యతలు స్వీకరించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు భారీ ర్యాలీగా అసెంబ్లీ ఎదురుగా ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు ఆయన చేరుకుంటారు. అమరవీరులకు తొలుత నివాళ్ళు అర్పించి అనంతరం అక్కడ నుంచి గాంధీభవన్‌కు వేలాది మంది కార్యకర్తలు,అభిమానులతో కలిసి ర్యాలీ వెళ్ళుతారు. మధ్యాహ్నం 2:00 వరకు ర్యాలీ గాంధీభవన్‌కు చేరగానే తొలుత మహేష్‌కుమార్ పూజలు చేస్తారు. ప్రస్తుత టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నుంచి మహేష్‌కుమార్ గౌడ్ 2:45 బాధ్యతలు స్వీకరిస్తారు. అనంతరం ఇందిరాభవన్ ముందు ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొంటారు. గాంధీభవన్‌లో పిసిసి చీఫ్‌గా మహేష్ కుమార్‌గౌడ్ బాధ్యల స్వీకరణకార్యక్రమం సంబంధించిన ఏర్పాట్లను బిసిసంక్షేమం,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌తో కలిసి వేదిక ఏర్పాట్లు నాయకుల సంఖ్యకు అనుగుణంగా ఉండేలా సూచనలుచేశారు. ఎన్ఎస్‌యుఐనుంచి ఎదిగిన >>2

## కోల్‌కతా హత్యాచారం కేసు:
# మాజీ ప్రిన్సిపాల్ అరెస్టు
**తొలుత కేసు దర్యాప్తుచేసిన ఎస్‌హెచ్‌ఓ కూడా....**



**కోల్‌కత్తా, సెప్టెంబరు 14:** నగరంలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీడాక్టరు హత్యాచారం కరేసులో సిబిఐ మొట్టమొదటి అరెస్టునుప్రకటించింది. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను అరెస్టుచేసినట్లు ప్రకటించింది. అలాగే మొదట కేసును నమోదుచేసి దర్యాప్తుచేసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కూడా అరెస్టుచేసింది. దర్యాప్తులో తదుపరి విచారణను పక్కదారి పట్టించేందుకే కృషిచేసినట్లు ఎస్‌హెచ్‌ఓపై అభియోగాలునమోదుచేసింది. ప్రిన్సి పాల్‌ఘోష్, ఎస్‌హెచ్‌ఓ ఇద్దరూ కూడా దర్యాప్తును పకనకదారిపట్టించేందుకు కృషిచేసారని, సిబిఐ >>2

## కెయులో భారీగా
# భూకబ్జాలు!
**విజిలెన్స్ అధికారుల సర్వేతో ఆక్రమణలు వాస్తవమేనని నిర్ధారణ**
**కబ్జాదారులకు హైకోర్టులో లభించని ఊరట**



**ఎడ్యుకేషన్ కెయు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కేయూ సర్వే నంబర్ 229లో భూకబ్జాదారులు 235సర్వే నంబర్‌గా మార్చుకొని గత కొన్నేళ్లుగా ఇంట్లు కట్టుకుని నివాసం ఉంటున్న నేపథ్యంలో యూనివర్శిటీ అధ్యాపక సంఘం అకుట్, విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి కేయూ అధికారులకు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇటీవల విజిలెన్స్ అధికారులు ల్యాండ్, రెవెన్యూ అధికారులతో సర్వే చేయించగా కేయూ భూములు భూకబ్జా జరిగిందని దీనిలో కేయూ అధికారి నివాసం ఉంటున్న ఇల్లుతో సహాయ మరికొందరు కూడా ఉన్నారని విచారణ అధికారులు తేల్చడంతో తొమ్మిదిమంది హైకోర్టును ఆశ్రయించారు. గురువారం హైకోర్టులో వాదనలు విన్న ధర్మాసనం స్టే ఇవ్వడానికి నిరాకరించినట్లు తెలిసింది. వివరాలు ఇలా ఉన్నాయి.. సెక్షన్ 254కింద డిప్యూటీ కమిషనర్ కాజిపేట సర్కిల్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ వారు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ వారు ఈనెల 2న కేయూ పరిధిల ఉన్న భూముల ఆక్రమణకు సంబంధించి బీసీ కాలనీ గుండ్ల సింగారం,కుమార్‌పల్లిలో ఉంటున్న కొందరికి నోటీసులుజారీ చేయగా, వీరిలో తొమ్మిదిమంది హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. హైకోర్టులో గురువారం వీరి అభ్యర్థనను న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వినిపించగా వరంగల్ మున్సిపల్ వారు ఇచ్చిన నోటీసులకు ఇదే నెల 5న ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఇచ్చిన సమాధానాన్ని పరిగణలోకి తీసుకోవాలని, సమాధానం పరిగణలోకి తీసుకోకుండా ఎటువంటి చర్యలు మున్సిపల్ వారు చేపట్టకూడదని ఉత్తర్వులు వెలువరించాలని కోరారు.

కాగా, వాదనలు విన్న ధర్మాసనం గురువారం రాత్రి ఉత్తర్వులను విడుదల చేసింది. 2022, మార్చి 26న వరంగల్ మున్సిపల్ కాజిపేట సర్కిల్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న పెండ్లి అశోక్‌బాబు ఇంటితో సహాయ 13మందికి నోటీసులు జారీ చేయగా 2022, మార్చి 30న ఆ నోటీసులకు సమాధానం ఇచ్చారని, అనంతరంమున్సిపల్ అధికారులు ఆ సమాధానానికి ఎటువంటి చర్యలు చేపట్టకుండా తిరిగి 2024, సెప్టెంబరు 2వ తేదీ నాడు మళ్లీ నోటీసులు జారీ చేశారని, రెండవసారి నోటీసులు అందుకున్న భూ ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు మళ్లీ 5వ తేదీనాడు రెండవసారి కూడా వాటికి సమాధానం ఇస్తూ అన్ని డాక్యుమెంట్లు సమర్పించినట్లు తెలిపారు. అనంతరం విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, ల్యాండ్ సర్వే వారితో ఈనెల 9, 10తేదీల్లో సర్వే చేయించి ఆక్రమణకు గురైన భాగాన్ని కూల్చివేసేందుకు మార్కింగ్ చేశారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, మున్సిపల్ అధికారులు తదుపరి చర్యలు తీసుకునే ముందు భూ ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఇచ్చిన డాక్యుమెంట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులు చట్టానికి అనుగుణంగా ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని హైకోర్టు అభిప్రాయం వ్యక్తంచేసినట్లు సమాచారం.

**ఇక మున్సిపల్ అధికారుల చర్యలే..**

ల్యాండ్‌సర్వే అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి చేసిన సర్వే రిపోర్టులను వెంటనే బయట పెట్టాలని,రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు కూడా మున్సిపల్ అధికారులను ఆదేశించిన దరిమిలా వెంటనే మున్సిపల్ అధికారులు ఆక్రమణకు గురైన ఇండ్లను కూల్చివేసి కేయూకు అప్పగించాలని విద్యార్థి,ఉద్యోగ సంఘాల నుంచి డిమాండ్ వెలువడుతుంది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం సంబంధిత అధికారులు రంగంలోకి దిగి చర్యలు తీసుకోవాలని అంతేగాకుండా గతకొన్నేళ్లుగా ఏఆర్ అశోక్‌బాబు ఆక్రమణ భూమిని అనుభవించినందుకు గాను వెంటనే సస్పెండ్ చేసి ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తుంది.

## మారుమూల ప్రాంతాలకు
# ఐటి విస్తరణ
**మంథనిలో ఐటి కంపెనీని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ రంగాన్ని రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు విస్తరింపజేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రానున్న రోజుల్లో ఏఐతో పాటు ఐటీ రంగాన్ని మరింత విస్తరింపజేస్తామని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో గీట్లాస్‌హాబ్‌లో ఆయన ఐటీ సాఫ్ట్‌వేర్ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా మారుమూల ప్రాంతాలకు విస్తరింపచేసే విధంగా ప్రభుత్వపరంగా కృషిచేస్తున్నామని ఆయనఅన్నారు. మారుమూల మంథని ప్రాంతంలో ఐటీ సంస్థను నేరు ప్రారంభించుకోవటం సంతోష కరమన్నారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గంలో మరిన్ని ఐటీ కంపెనీలతో పాటు పలు పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగ ఉపాధి కోసం మంథని ప్రాంత యువకులు ఇతర రాష్ట్రాలకు పట్టణాలకు వెళ్లకుండా వారికి మంథనిలోనే ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, మాజీ సర ంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య,



శనివారం న్యూఢిల్లీలో ఏచూరి భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# ఏచూరి భౌతిక కాయం ఎయిమ్స్‌కు అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** వామపక్ష ఉద్యమనేత సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి భౌతిక కాయాన్ని పార్టీసాంప్రదాయాన్ని పాటిస్తూ కుటుంబసభ్యులు అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థకు అప్పగించారు. అంతకుముందు భౌతికకాయాన్ని సిపిఎం కేంద్రకార్యాలయంలో పార్టీకార్యకర్తలు, సందర్శకులకోసంఉంచారు. కుటుంబసభ్యులు, పార్టీనేతలు ఘన నివాళుల అనంతరం ఆయన భౌతిక కాయాన్ని శనివారం సాయంత్రం ఎయిమ్స్‌కు అప్పగించినట్లు వైద్యసంస్థ తెలిపింది. ప్రజల సందర్శనార్థం ఎకెజిభవన్‌లో ఉంచారు. భారీఎత్తున ప్రజలు సిపిఎం కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి తమ అభిమాన నేతకు కడసారి వీడ్కోలు చెప్పారు. ముందు వసంత్‌కుంజ్‌లోని ఆయననివాసంలో ఒకరోజంతా ప్రజల సందర్శనార్థం ఉంచారు. ప్రకాష్‌కారత్, బృందాకారత్ ఇతర ముఖ్యనేతలు, పార్టీరహితంగా ప్రముఖ నాయకులు అందరూ విచ్చేసి సీతారామ్ ఏచూరికి ఘననివాళులర్పించారు. ఏచూరి తుదిశ్వాసతో కేంద్రకార్యాలయంలోని పార్టీ జెండాను అవనతంచేసారు. శనివారం ప్రముఖులందరి సందర్శన తర్వాత 72 ఏళ్ల సీతారామ్‌ఏచూరి భౌతికకాయం ఎయిమ్స్‌కు తరలివెళ్లింది. ఆయన భౌతిక కాయాన్ని విద్యాసంబంధిత బోధనాంశాలకు, పరిశోధనలకు వినియోగిస్తారని తేలింది.

## ఆస్తి పన్ను, నల్లా బిల్లు ఇక నెలవారీగా!

>> అనుసరిస్తున్నాయి. యుపిఐ ద్వారా ఆన్‌లైన్‌లోనే ప్రతి నెలా కరెంట్ బిల్లు చెల్లించే సదుపాయం అందుబాటులో ఉంది. దీంతో వినియోగదారులు క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నారు. ఇదే తరహాలో ఆస్తి పన్ను,నల్లా బిల్లు,చెత్త సేకరణ బిల్లు కూడా నెలవారీగా జారీ చేసేలా కొత్త విధానంపై కసరత్తు చేస్తున్నారు. దీంతో ఒకేసారి ప్రజలపై ఎక్కువ ఆర్థిక భారం పడకుండా ఉంటుందని,సులభ వాయిదా పద్ధతిలో బిల్లులు చెల్లించినట్లు ఉంటుందని వచ్చిన విజ్ఞప్తులు,అభిప్రాయాలను ముఖ్యమంత్రి అధికారులతో పంచుకున్నారు. నెల నెలా బిల్లులు జారీకి ఉన్న సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. యుపిఐతో పాటు అన్ని ఈపేమెంట్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా నెల నెలా ఈ బిల్లులు చెల్లించేలా సిటిజన్ ఫ్రెండ్లీ ఈజీ పేమెంట్ విధానం ఉండాలని సూచించారు. కరెంట్ బిల్లు చెల్లించకుంటే గడువు దాటిన తర్వాత అపరాధ రుసుము,కరెంట్ కట్ చేసేలా చర్యలు ప్రస్తుతం అమల్లో ఉన్నాయి. కొత్తగా జిహెచ్ఎంసీ,జలమండలి అనుసరించే విధానంలోనూ ఆస్తి పన్ను,నల్లా బిల్లులకి నిర్ణీత గడవు ఉండాలని,గడువు దాటితే ఒకదానికొకటి లింకు ఉండేలా చర్యలపై కసరత్తు చేయనున్నారు. క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించే వారికి ప్రోత్సాహకాలు కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాంటి వారికి ఆర్థిక సంవత్సరం చివరి నెల బిల్లులో రాయితీలు ఇవ్వాలని, లేదా కాలనీల వారీగా కొందరికి బహుమతులు ఇవ్వాలని ఆలోచనలు ఉన్నాయి. బిల్లుల చెల్లింపుల విషయంలో ఉన్నట్లుగా... అంతే బాధ్యతగా మున్సిపల్ సేవలను మహా నగర ప్రజలకు అందించే విషయంలో జవాబుదారీగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. ఎల్ఆర్ఎస్‌పై వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ ఖతాలో కాకుండా నేరుగా కార్పొరేషన్ల ఖతాలో జమ అయ్యేలా ఏర్పాటు చేయాలని ఆర్థిక శాఖ అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# 20న కేబినెట్ భేటీ

### ఎస్సీ వర్గీవరణపై కోర్టు తీర్పు అమలు, హైడ్రాకు చట్టబద్ధత, రైతు భరోసా అజెండా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్14:** తెలంగాణ కేబినెట్ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 20న తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం ఈనెల 20న సాయంత్రం 4 గంటలకు కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ కేబినెట్‌లో ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ల అమలు అంశంలో కోర్టు తీర్పుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే విషయంతో పాటు హైడ్రాకు చట్టబద్ధత అంశం,అలాగే రూ.2లక్షల రుణాల మాఫీ చెల్లింపు, 200 గ్రామ పంచాయతీల ఏర్పాటు, రైతు భరోసాపై కేబినెట్‌లో చర్చించనున్నారు.
వీటిపి చర్చించి విధి విధానాలపై ఖరారు చేయనున్నారు. కేబినెట్ సమావేశానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, హైడ్రాపై ప్రజల్లో విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేబినెట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళి, వ్యవసాయకమిషన్ చైర్మన్ కోదండరెడ్డి నిమితులయ్యారు.ఈకమిషన్ల నియామకంపై కేబినెట్ ఆమోదం తెలుపనుంది. పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యల పరిష్కారంపై కేబినెట్ చర్చించనుంది.

## మహేశ్ కుమార్ గౌడ్‌కు నేడు పిసిసి పగ్గాలు

>> మహేశ్‌కుమార్‌గౌడ్ టిపిసిసి అధ్యక్షపదవి చేపట్టనున్నారు. మూడు సంవత్సరాలు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉంటూ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ రావడానికి తనవంతు కృషిచేశారు. ప్రతిపక్షాల విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పడం ఆయన నైజంలో ఉందని, కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాలకు సముచిత స్థానం ఇస్తుందని తెలపడానికి మహేష్‌కుమార్ నియామకం ఒకనిదర్శనంగా మారిందని అంటున్నారు. మహేశ్‌కుమార్ హయాంలో జిల్లాలో పార్టీ కార్యాలయాల నిర్మాణం జరగాలనే లక్ష్యం ఆయనముందు ఉంది. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పెద్ద ఎత్తు కార్యకర్తలు, నాయకులు రాష్ట్రం నలుమూల నుంచి హాజరయ్యేందుకు వస్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 682285
2nd Prize Rs.7000/- 06850
3rd Prize Rs.3500/-
21755 23577 24472 42523 48246
61760 77073 82268 84224 86245
4th Prize Rs.200/-
0316 0492 1086 1311 3106
4429 5792 7465 8540 9022
5th Prize Rs.100/-
0776 1198 1727 2079 2767
5276 8315 8597 9360 9862
6th Prize Rs.50/-
0061 1520 2844 5039 6414 8180
0067 1566 3050 5102 6585 8243
0134 1602 3058 5188 6690 8994
0341 1623 3066 5206 6723 9057
0363 1624 3315 5574 6743 9181
0656 1699 3386 5603 6858 9366
0784 1893 3389 5669 6933 9456
0866 1905 3474 5911 7003 9477
0930 1965 3607 5982 7127 9501
1040 2130 3786 6020 7219 9518
1085 2150 3871 6042 7402 9635
1142 2151 4066 6139 7528 9662
1352 2216 4285 6174 7621 9699
1374 2252 4286 6218 7629 9867
1376 2293 4304 6340 7683 9976
1407 2717 4702 6344 7833
1472 2725 4705 6395 7948

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 561597
2nd Prize Rs.7000/- 42707
3rd Prize Rs.3500/-
11726 17116 19008 21946 21953
31349 57885 59904 75822 93168
4th Prize Rs.200/-
0219 0608 0992 1661 1905
2983 5956 8360 9647 9698
5th Prize Rs.100/-
2580 3908 3941 4621 4797
4846 5662 7327 7730 9715
6th Prize Rs.50/-
0260 1861 3338 5333 7024 8353
0288 2102 3461 5361 7168 8401
0399 2163 3573 5395 7218 8427
0548 2193 3809 5475 7232 8550
0550 2194 3948 5979 7332 8571
0612 2251 3956 6061 7408 8828
0706 2356 4122 6086 7439 8863
0836 2505 4123 6207 7533 9080
0843 2525 4169 6237 7636 9193
0846 2528 4299 6344 7663 9264
0969 2657 4389 6347 7712 9537
1129 2839 4490 6404 7749 9819
1191 2847 4503 6564 7795 9884
1464 2848 4516 6602 7803 9920
1541 2909 4605 6745 7934 9969
1568 2935 4758 6828 7985
1756 3045 5155 6841 8146

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 440505
2nd Prize Rs.7000/- 86416
3rd Prize Rs.3500/-
07087 09423 24472 25687 40081
62012 66400 79989 85767 90533
4th Prize Rs.200/-
0640 1848 5027 5168 5421
5488 7111 7665 8706 9970
5th Prize Rs.100/-
1026 1272 4212 5250 6303
7465 8353 8763 9281 9919
6th Prize Rs.50/-
0176 2340 3940 5089 6419 8504
0330 2412 4090 5200 6615 8519
0503 2502 4143 5256 6699 8592
0582 2535 4144 5351 6866 8635
0795 2818 4177 5559 6930 8675
1205 3003 4231 5793 6996 8902
1224 3100 4309 5825 7065 8938
1292 3164 4405 5892 7106 8979
1303 3305 4446 5900 7135 9115
1311 3388 4575 6025 7466 9118
1398 3470 4596 6105 7617 9245
1449 3533 4612 6155 7672 9434
1576 3621 4619 6276 7788 9504
1717 3652 4654 6306 7797 9659
1901 3674 4688 6314 7817 9940
2019 3724 4907 6371 7867
2141 3818 4926 6372 8109

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 213900
2nd Prize Rs.7000/- 87456
3rd Prize Rs.3500/-
00485 02115 16893 17800 18695
22297 55486 55875 59779 64599
4th Prize Rs.200/-
1033 4446 4671 6492 7008
7881 8423 8501 8915 9235
5th Prize Rs.100/-
0714 1983 3990 4426 4593
4794 8240 8417 9495 9561
6th Prize Rs.50/-
0207 1347 3439 5186 6499 8528
0447 1393 3478 5236 6717 8700
0462 1499 3502 5277 6788 8721
0541 1620 3644 5314 6819 8980
0547 1738 3747 5336 6902 9007
0602 1763 3850 5533 6983 9029
0694 1804 3938 5555 7173 9077
0829 1887 4131 5732 7244 9102
0880 2163 4137 5777 7269 9282
1097 2191 4144 5804 7670 9296
1145 2527 4194 5919 7702 9369
1218 2530 4232 6044 7723 9393
1232 2843 4340 6078 7768 9413
1250 2997 4470 6085 7832 9771
1254 3014 4520 6180 8104 9830
1280 3062 4816 6285 8277
1284 3402 5163 6380 8393

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 672703
2nd Prize Rs.7000/- 64514
3rd Prize Rs.3500/-
14702 22335 29938 50191 54764
67805 71153 79042 91468 99516
4th Prize Rs.200/-
0669 0763 1619 3005 5740
7560 7958 8793 9102 9338
5th Prize Rs.100/-
0082 2004 2906 3165 3723
4312 5198 6151 6695 8358
6th Prize Rs.50/-
0009 1219 2829 4585 6595 8159
0066 1383 2998 4960 6637 8264
0140 1543 3437 5202 6675 8485
0147 1574 3464 5519 6690 8808
0152 1649 3775 5534 6694 8886
0208 1673 3839 5540 6782 8922
0221 1717 3956 5553 6808 8959
0353 1877 4053 5750 6881 9048
0417 1887 4127 5763 7101 9266
0633 1972 4146 5777 7298 9582
0635 1990 4232 6045 7392 9693
0784 2035 4262 6216 7502 9705
0967 2074 4284 6252 7618 9712
0981 2460 4293 6291 7747 9761
0997 2672 4351 6303 7845 9797
1113 2700 4482 6463 7861
1184 2746 4578 6548 8014

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 375651
2nd Prize Rs.7000/- 50947
3rd Prize Rs.3500/-
18827 22201 35786 38049 50571
52149 60860 78170 82625 96018
4th Prize Rs.200/-
0132 1516 4276 5365 5934
6503 6961 7638 8172 9856
5th Prize Rs.100/-
2762 4742 6175 6475 6621
6978 7456 7971 8674 9028
6th Prize Rs.50/-
0076 1517 3224 4804 6669 8870
0085 1522 3278 4873 6679 8898
0342 1546 3348 4892 6865 8983
0355 1666 3455 4992 7063 9066
0435 1723 3457 5202 7217 9112
0531 1739 3527 5419 7612 9210
0560 1802 3837 5445 7650 9282
0636 1933 3860 5447 7791 9356
0802 2023 3862 5453 7950 9472
0898 2047 3896 5528 8094 9557
0993 2155 3957 5598 8117 9623
1052 2224 4122 6099 8184 9768
1160 2763 4202 6185 8383 9783
1180 2816 4360 6369 8467 9883
1187 2889 4381 6395 8676 9961
1295 3155 4397 6400 8756
1430 3212 4436 6611 8758

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 592485
2nd Prize Rs.7000/- 77601
3rd Prize Rs.3500/-
00286 10860 14083 29820 31277
42365 47645 78879 92980 95522
4th Prize Rs.200/-
0011 0437 1582 2014 2650
3251 5264 6076 7487 9294
5th Prize Rs.100/-
0747 1940 2134 3168 3373
4350 4504 5271 5452 8217
6th Prize Rs.50/-
0030 1447 3031 4446 6462 8379
0152 1470 3041 4785 6601 8423
0174 1670 3166 4851 6608 8561
0212 1888 3349 4863 6730 8591
0247 1986 3564 5057 6827 8602
0488 2073 3566 5060 6900 8777
0648 2167 3645 5358 7057 8873
0850 2220 3666 5396 7167 8882
0885 2277 3855 5398 7334 8977
1026 2278 3901 5503 7581 9031
1117 2352 3961 5751 7618 9145
1241 2528 4047 5855 7660 9299
1292 2567 4155 5907 7889 9423
1320 2600 4182 5978 8003 9647
1350 2611 4231 6024 8029 9911
1380 2670 4287 6143 8183
1413 2883 4376 6438 8300

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 476136
2nd Prize Rs.7000/- 23252
3rd Prize Rs.3500/-
10407 28102 37915 47179 57115
64455 74486 82722 85649 89646
4th Prize Rs.200/-
0121 1235 2004 3706 4494
5061 7318 7592 8025 8693
5th Prize Rs.100/-
0323 4815 4911 6078 7029
7681 8240 8359 8963 9633
6th Prize Rs.50/-
0036 1534 2990 5827 7165 8910
0251 1692 2999 5894 7264 9080
0256 1751 3025 5895 7391 9094
0543 1841 3156 5941 7427 9225
0593 2188 3225 5950 7466 9271
0638 2247 3640 5971 7557 9386
0654 2273 3942 5981 7832 9432
0709 2324 4029 6113 7881 9559
0813 2334 4213 6128 7896 9573
0992 2347 4389 6138 7920 9593
1002 2463 4539 6356 8196 9782
1060 2478 4722 6562 8249 9786
1127 2521 4789 6563 8411 9850
1133 2799 5267 6886 8551 9857
1300 2819 5360 6946 8577 9913
1360 2919 5466 7056 8687
1447 2952 5790 7090 8713

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 854120
2nd Prize Rs.7000/- 95219
3rd Prize Rs.3500/-
02051 03650 13138 31039 59953
72566 73500 77671 78836 88625
4th Prize Rs.200/-
0836 1412 2333 2431 2797
4111 4327 6660 7176 9287
5th Prize Rs.100/-
0930 1128 1307 1726 3713
6039 6179 8445 8463 9454
6th Prize Rs.50/-
0040 1778 3360 4659 6565 8958
0112 2059 3361 4851 6581 8962
0145 2100 3586 4937 6895 8990
0221 2212 3590 4960 6916 9123
0223 2218 3591 4966 7093 9172
0338 2433 3827 4990 7188 9246
0451 2437 3834 5035 7448 9277
0485 2440 3965 5260 7536 9303
0492 2502 4026 5465 7828 9322
0604 2540 4079 5504 7999 9370
0852 2623 4150 5510 8012 9430
1150 2692 4167 5530 8174 9491
1162 2967 4184 5917 8196 9720
1205 3013 4397 6046 8561 9961
1309 3041 4443 6357 8617 9962
1314 3068 4527 6466 8886
1437 3311 4593 6549 8911

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 528328
2nd Prize Rs.7000/- 51530
3rd Prize Rs.3500/-
04957 36516 38915 39942 47887
60529 65913 80065 84045 84745
4th Prize Rs.200/-
1301 1859 4995 5464 6158
8132 8404 8433 8872 8917
5th Prize Rs.100/-
1185 1702 3032 4326 5092
5095 5528 5896 6316 7568
6th Prize Rs.50/-
0050 1543 3011 5456 6917 8411
0140 1575 3584 5530 6933 8544
0339 1875 3749 5666 6936 8561
0378 1890 3967 5741 7012 8653
0478 1922 4190 5761 7066 8698
0512 1940 4328 5792 7135 8765
0578 2001 4406 5827 7286 8858
0579 2096 4490 5882 7422 8923
0676 2218 4524 6383 7534 9353
0715 2251 4660 6402 7562 9370
1035 2289 5057 6462 7924 9498
1064 2349 5078 6595 7974 9508
1193 2540 5182 6634 8054 9583
1251 2565 5206 6758 8215 9699
1270 2609 5262 6857 8251 9736
1359 2812 5372 6868 8252
1534 2939 5413 6909 8308

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 761345
2nd Prize Rs.7000/- 83567
3rd Prize Rs.3500/-
26193 37289 37842 48427 59317
59726 72139 72946 83916 94454
4th Prize Rs.200/-
0284 1098 2027 3448 3496
7366 8090 8274 8457 9115
5th Prize Rs.100/-
0195 0454 1459 1773 3556
6834 7794 7799 8579 9513
6th Prize Rs.50/-
0010 1591 3378 5338 6907 8353
0037 1593 3479 5340 7261 8632
0102 1609 3491 5424 7325 8879
0191 1646 3760 5542 7350 9188
0359 1778 3936 5587 7419 9227
0502 1819 4140 5789 7458 9259
0602 1830 4163 5822 7468 9457
0671 1888 4265 5979 7505 9500
0702 2092 4301 6155 7507 9503
0704 2113 4338 6229 7567 9555
0955 2509 4530 6235 7803 9596
1065 2548 4599 6256 7814 9633
1077 2558 4746 6347 7921 9695
1155 2730 4853 6350 7964 9739
1305 2989 5003 6418 7992 9759
1409 3004 5134 6465 8230
1570 3316 5329 6628 8269

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 982760
2nd Prize Rs.7000/- 69403
3rd Prize Rs.3500/-
14552 25304 36251 47725 58243
58833 69858 71909 82571 93416
4th Prize Rs.200/-
1985 2330 3264 5498 7160
7206 7340 7705 9839 9914
5th Prize Rs.100/-
0629 1240 3474 4057 6018
7635 8020 9305 9758 9908
6th Prize Rs.50/-
0097 1915 3997 5217 6956 8328
0178 2122 4043 5235 7074 8602
0270 2282 4083 5394 7120 8612
0322 2364 4174 5413 7164 8762
0345 2481 4190 5531 7172 8829
0388 2570 4344 5553 7265 8850
0441 2616 4372 5651 7287 8951
0565 2707 4593 5849 7294 9269
1127 2713 4616 5987 7334 9412
1360 2832 4705 6268 7365 9450
1364 3022 4737 6308 7426 9455
1464 3025 4808 6388 7740 9617
1530 3406 4875 6531 7796 9691
1538 3407 4880 6822 7803 9888
1714 3714 4894 6894 7889 9892
1781 3728 4930 6895 7992
1847 3924 5042 6952 8262

# మాజీ సిఎస్ సోమేశ్‌కు సిఐడి నోటీసు

>> నిర్ణయం తీసుకుంది. విచారణ జరుపుతున్న క్రమంలో సోమేశ్‌కుమార్‌తో పాటు మరో ముగ్గురు అధికారులకు సిఐడి నోటీసులు జారీ చేసింది.ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్... సోమేశ్‌కుమార్ కలిసి జిఎస్టీ పన్ను ఎగవేతదారులకు సహకరించినట్లు వాణిజ్య శాఖ అధికారులు అంతర్గత ఆడిటింగ్‌లో గుర్తించారు. 11 ప్రైవేట్ సంస్థల వల్ల రూ,400 కోట్లు,తెలంగాణ బీవరేజెస్ కార్పొరేషన్ రూ.1000 కోట్ల మేర పన్ను ఎగవేతతో నష్టం వాటిల్లినట్లు నిర్ధారించారు. దీనిపై నగర సిసిఎస్‌లో ఫిర్యాదు చేయటంతో సోమేశ్‌కుమార్‌తో సహా ఐదుగురిపై కేసు నమోదు చేశారు. 72 కంపెనీలకు ప్రయోజనం చేకూరేలా సోమేశ్‌కుమార్ వ్యవహరించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. సంచలనం రేకెత్తించిన కేసుతో ఏపీ,ఢిల్లీ,గుజరాత్,మహారాష్ట్ర,కర్ణాటక తదితర రాష్ట్రాల్లోని కంపెనీలతో సంబంధాలున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారణకు వచ్చారు. ఈ స్కాంకు సంబంధించి వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వాణిజ్య పన్నుల శాఖకు సాంకేతికతను అందింప సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటి హైదరాబాద్ వ్యవహరించింది. రాష్ట్రంలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసిన ఐటీ రిటర్న్సులో అక్రమాలను గుర్తించడంతో పాటు డేటాను విశ్లేషించడం సర్వీస్ ప్రొవైడర్ చేయాల్సిన పని పన్ను చెల్లింపుదారుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన 'స్పూటీనీ మాడ్యూల్' ఐడెంటీపై చేయాల్సి ఉంటుంది, కానీ బిగ్‌లీప్ టెక్నాలజీస్ అక్రమాలకు పాల్పడినా ఈ మాడ్యూల్ కనిపెట్టలేదు. బిగ్‌లీప్ అక్రమాల నేపథ్యంలో వాణిజ్య పన్నుల శాఖ నియమించిన ఓ ఆఫీసర్ గతేడాది డిసెంబర్ 26న ఐఐటి హైదరాబాద్ ప్రాంగణంలో విచారణ జరిపారు. అప్పటి రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు ఎస్‌వి కాశీవిశ్వేశ్వరరావు,శివరామ్‌ప్రసాద్‌ల మౌఖిక ఆదేశాల మేరకు అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు ఆయన తన రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ఐజిఎస్టీలో అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో ఛేంజెస్ చేసిన కారణంగా ప్రభుత్వ ఖాజానాకు నష్టం వాటిల్లినట్లు వివరించారు.అలాగే ఐఐటి హైదరాబాద్ ప్రాంగణంలోని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వాణిజ్య పన్నుల శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నట్లు నివేదికలో వెల్లడించారు. ఈ రిపోర్ట్ ఆధారంగా కాశీ విశ్వేశ్వరరావు,శివరామప్రసాద్,ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వాణిజ్య పన్నుల శాఖ వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని సూచించినట్లు వారిద్దరు సమాధానం ఇచ్చారు. వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించి తామెలాంటి సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేయలేదని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వివరణ ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ శాఖకు,ఐఐటి హైదరాబాద్‌కు జరిగిన ఒప్పందం గురించి మరింత లోతుగా వివరాలు రాబట్టేందుకు జనవరి 25న స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌కు వాణిజ్య నన్నుల శాఖ ఉన్నతాధికారులు లేఖ రాశారు. పలులోపాలున్నట్లు ఆడిట్ డిపార్ట్‌మెంట్ రిపోర్ట్ ఇచ్చింది. డేటా అంతా ఐఐటి హైదరాబాద్ నియంత్రణలోనే ఉన్నట్లుడేటాలో అవసరమైనప్పుడు మార్పులుచేసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. ఈవిధంగా వాణిజ్య పన్నులశాఖ అంతర్గత విచారణతో తీగ లాగితే డొంక కదిలింది.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు

>> నియోజకవర్గానికి చెందిన గల్ఫ్‌లో మృతిచెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ నుంచి నష్టపరిహారం ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరిగా గల్ఫ్ భీమా ఉండాలని సూచించారు. పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సింగపూర్, మలేషియా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 చట్టంలో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉన్నాయన్నారు. ఏజెన్సీల ద్వారా మోసం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే వారిని తీసుకుని రావడానికి వారం రోజులు పడుతుందని, కనీసం 48గంటలలోపు వారిని తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేరళ, తెలంగాణలలోన గల్ఫ్ కార్మికుల ద్వారా జిడిపి వస్తుందని, వారికి కూడా మేలుజరగాలన్నారు. ఈసమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు సంజయ్, భూపతిరెడ్డి,నాగరాజు, మేడిపల్లి సత్య,శ్రీహరి,సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అనిల్, సీనియర్ నేతలు రాజేందర్‌రావు, వినయ్‌లు పాల్గొన్నారు.



న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి అధికారిక నివాసంలో జన్మించిన దూడ 'దీప్‌జ్యోతి'తో కలిసి శనివారం ప్రత్యేక పూజలు చేస్తున్న పిఎం నరేంద్రమోడీ

# దేశాన్ని రక్షించే బాధ్యత మనందరిది

### కలిసికట్టుగా అభివృద్ధి పథంలో నడిపించాలి

### రెండోసారి కూడా అధికారంలోకి వస్తాం..

### మూసీ ప్రక్షాళన కోసం మజ్లీస్ సహకారం తీసుకుంటాం

### అసదుద్దీన్‌తో కలిసి 'ప్రాఫెట్ ఫర్ ది వరల్డ్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14:** గీత,బైబిల్,ఖురాన్ బోధనల సారాంశం ప్రపంచశాంతి కోరుకోవడమేనని, అందరం శాంతియుతంగా ఉండాలని, కలిసికట్లుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్ని మత గ్రంధాలు చెబుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అరాంఘర్‌లో రచయత మౌలానా రెహమాన్ రాసిన 'ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని శనివారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఇతర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకమని సిఎంఅన్నారు.ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించే అకాశం నాకు లభించిందన్నారు. అన్నారు. ఒక మంచి మార్గంలో మనమంతా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కలిసిమెలిసి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతామన్నారు. చంద్రబాబు,రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు ప్రభుత్వాలను ప్రజలు రెండుసార్లు గెలిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రెండోసారి అవకాశం వస్తుందని నమ్ముతున్నామన్నారు. ఈ పదేళ్లపాటు పేదల సంక్షేమం కోసం పనిచేస్తామన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మన ప్రాంతానికి చెందిన వాడు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.గతంలో హైదరాబాద్‌లో ఒకవైపు ఓవైసి, మరోవైపు నేను ఎంపీగా ఉన్నామని, అసదుద్దీన్ ఓవైసి కొన్నిసార్లు కాంగ్రెస్‌పై కూడా విమర్శలు చేసేవారని, కొన్నిసార్లు కాంగ్రెస్‌ను ఓవైసి విమర్శించినా సంతోషంగా అనిపించేదని, ఎందుకంటే విమర్శించేది నా సోదరుడే కాబట్టి అనిపేర్కొన్నారు. మంచి ప్రభుత్వాన్ని నడపాలంటే మంచి ప్రతిపక్షం కూడా ఉండాలన్నారు. అసద్,నేను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆయన గిరిజనులు,మైనారిటీల గురించి మాట్లాడుతుంటే చాలా సంతోషంగా ఉండేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట, ఆ తర్వాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యమన్నారు. ఎన్నికల ముగిసే వరకే రాజకీయాలు ఆ తర్వాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం అంతా పని చేయాలన్నారు. మజ్లీస్ పార్టీ నుంచి వచ్చే సలహాలు,.సూచనలు స్వీకరిస్తున్నామని,నగర అభివృద్ధికి కలిసి పనిచేయాలన్నారు. మూసీ నదిలోకి నగరంలోని చెత్తంతా వస్తోందని, మూసీ ప్రక్షాళన కోసం మజ్లీస్ సహకారం తీసుకుంటామని, మజ్లీస్ సూచనలు స్వీకరిస్తామన్నారు. పేదలకు డబుల్ బెడ్రూం,ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వనున్నామన్నారు.




శనివారం హైదరాబాద్‌లో 'ప్రాఫెట్ ఫర్ ది వరల్డ్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

## వారం - వర్జ్యం

తేది : 15-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి సా.6.12
శ్రవణం సా.6.48
వర్జ్యం : రా.10.26-11.53
దు.సా.4.37-5.26
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు ఎదురై చికాకులుపెడతాయి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మిథునం:** పూర్వపు మిత్రుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకొంటారు. వస్తుసేకరణ.

**కర్కాటకం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని ఎంతటిపనినైనా సాధిస్తారు.

**సింహం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సాంకేతిక విద్యలపట్ల ఆసక్తిచూపుతారు.

**కన్య :** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృశ్చికం:** కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ప్రయాణాలు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుండును. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులు పదోన్నతి అవకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా

### త్వరలో ఆర్డినెన్స్ జారీ.. మరిన్ని విశేష అధికారాలు

### కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా ఉండబోతుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హైడ్రా చట్టబద్ధతపై కొందరు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని దీనిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేస్తుందని చెప్పారు. జీవో 99 ద్వారా జూలై 19న హైడ్రా ఏర్పాటైందని తెలిపారు. దీనిపై త్వరలోనే సర్కార్ అర్డినెన్స్ జారీ చేయనుందని అలాగే ఆరువారాల్లో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టబోతుందన్నారు. హైడ్రా చట్టబద్ధతపై ఎవరికీ సందేహాలు అవసరం లేదని అసెంబ్లీలో బిల్లు పాసైన తర్వాత మరిన్ని విశేష అధికారాలు రాబోతున్నాయన్నారు. తెలంగాణ భూఆక్రమణ చట్టం -1905కు సవరణ చేసి కొత్త చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ..ప్రస్తుతం ఉన్నచట్టంలో 1ఏ,7ఏ సెక్షన్లను సవరించనుందని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు లేనందున చట్టం తేవడం ప్రస్తుతానికి వీలుకాదని రెవెన్యూ, నీటిపారుదల, పురపాలక ,జిహెచ్ఎంసి బిపాస్,వాట్లా, ఫైర్ సర్వీసెస్ తదితర శాఖలు చట్టం ద్వారా ఉన్నందున కొన్ని అధికారాలను, కొన్ని ప్రత్యేక జీవోల ద్వారా ఉన్న ఆధికారాలను తాజాగా తెచ్చే ఆర్డినెన్స్ ద్వారా హైడ్రాకు అప్పగించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

## మాజీ ప్రిన్సిపాల్ అరెస్టు

>> ఆరోపించింది. నిరసన తెలుపుతున్న వైద్యవిద్యార్థులు ముఖ్యమంత్రి నివాసం నుంచి ఎలాంట ఇసమావేశం లేకుండా తిరిగి వచ్చిన కొద్దిసేపటికే సిబిఐ ఈ అరెస్టులుప్రకటించింది. సమావేశం ప్రత్యక్షప్రసారానికి అంగీకరించకపోవడంతో వైద్యవిద్యార్థులు వెనక్కి తిరిగి వచ్చేసారు. ఇదిలా ఉంటే దర్యాప్తులోభాగంగా సిబిఐ మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను ప్రశ్నిస్తూనే ఉంది. అలాగే ఆర్థికపరంగా కూడా కొన్ని అవకతవకలకు పాల్పడినట్లు తేలింది.అంతేకాకుండా ఘోష్‌పై అత్యాచారం, హత్య అభియోగాలను కూడా నమోదుచేసింది. ఈకేసులోప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌తోపాటు సహనిందితుడు అనూప్‌దత్తాను కూడా సిబిఐ పలుమార్లు ప్రశ్నించింది.

# వడ్ల టెండర్లలో రూ.750కోట్ల కుంభకోణం

## నిధులను స్వాహా చేసే ప్రయత్నం
## ఇప్పటికే భారీ నష్టాల్లో సివిల్ సప్లై కార్పొరేషన్
## సిబిఐ విచారణ చేయాలని బిజెపి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడ్ల టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని బిజెపి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ఆరోపించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పిలిచిన దాదాపు 35లక్షల టన్నుల వడ్ల టెండర్‌లలో పారదర్శకత లోపించిందని, ఇందులో దాదాపు రూ.750కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని ఆరోపించారు. టెండర్ల ప్రక్రియ నిర్వహించిన విధానమే ఈ అనుమానాలకు కారణమన్నారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొన్నవారికి వేల కోట్ల రూపాయల సామర్థం ఉండాలని నిబంధనలు విధించి, తమ అనుయాయలకు మాత్రమే అవకాశం దక్కేలా చేశారన్నారు. ఎక్కువ మంది బిడ్డింగ్‌లో పాల్గొంటే వాళ్ల అక్రమాలకు అవకాశ ముండదని, నిబంధనలు విధించి చాలామంది మిల్లర్లు బిడ్డింగ్‌లో పాల్గొనకుండా చేశరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాల్సిన వడ్ల కొనుగోలు టెండర్లను తక్కువ ధరకే బిడ్డర్లకు అప్పగించి, వేల కోట్ల రూపాయలను అక్రమాలకు, అవకతవకలకు కారణమైందన్నారు.

90 రోజుల్లో 35లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను రూ.7250కోట్ల ప్రభుత్వం ఖజానాకు చెల్లించి, మిల్లర్ల దగ్గర నుంచి తీసుకెళ్తామన్న బిడ్డర్లపై శనివారం నాటికి గడువు దాటిపోయిందని, గడువు దాటిపోయినా ప్రభుత్వం బిడ్డర్లకు కనీసం పెనాల్టీలు ఎందుకు వేయలేకపో యిందని ప్రశ్నించారు. అదేవిధంగా కట్టినటువంటి డిపాజిట్‌ను ప్రభుత్వం ఎందుకు జప్తు చేయడం లేదన్నారు. మిల్లర్లంతా ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టి వడ్లు కొనుగోలు చేసిందో అంత వాళ్ల దగ్గరున్న స్టాక్‌కు డబ్బు చెల్లిస్తామన్న కూడా ప్రభుత్వం ఆ అవకాశం ఇవ్వలేదన్నారు. 35లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు టెండర్‌పెడితే బిడ్డర్లు 90 రోజుల్లో రూ.7245 కోట్ల బిడ్డర్లకు ప్రభుత్వంకు చెల్లించి వడ్లను తీసుకెళ్లాల్సి ఉండగా, కానీ అలా జరగకుండా మిల్లర్ల దగ్గర నుంచి బిడ్డర్లు నేరుగా రూ.2230 కోట్లు చెల్లించి బిడ్డర్లు మిల్లర్లపై ఒత్తిచేసి కొందరు మిల్లర్ల దగ్గర ఇప్పటికే డబ్బులు వసూలు చేశారంటూ మండిపడ్డారు. అంటే క్వింటాలుకు రూ.227 చొప్పున టన్నుకు రూ.2270 బిడ్డర్‌లు మిల్లర్ల దగ్గర నుంచి అదనంగా వసూలుచేశారన్నారు. ఈ అదనంగా వసూలు చేసిన డబ్బు ఎక్కడి వెళ్లిందన్నారు. 2024-25 ఖరీఫ్‌లో దాదాపు 75లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందకే గోదాంలను ఖాళీ చేసేందుకు టెండర్ల ద్వారా వడ్లు అమ్మినట్లు చెబుతున్న ప్రభుత్వ మాటాల్లో చిత్తశుద్ధి లేదన్నారు. బిడ్డర్లు దక్కించుకున్న వ్యక్తులు ఇప్పటి వరకు కనీసం 10లక్షల టన్నుల ధాన్యం కూడా లిఫ్టు చేయలేదన్నారు.

2023-24 ఖరీఫ్‌లో కొన్నటువంటి 30లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ 2023-24 రబీలో కొన్నటువంటి 40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలతో గోదాంలు నిండుగా ఉన్నాయన్నారు. మరి త్వరలో 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తారన్నారు. ఒకవేళ బిడ్డర్లు వెంటనే మిల్లర్ల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రాబోయే పంట మళ్లీ రోడ్డు పాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు.

అంతేకాకుండా క్వింటాలుకు 2007 రూపాయలు చొప్పున కొన్న బిడ్డరు, ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధర, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్‌తో కలిపి ధర పెరగనుండడంతో ఈ వడ్లను ఈ సైక్లింగ్ చేసే అవకాశం ఉందన్నారు. ఒకవేళ అదే జరిగితే అది మరో పెద్ద కుంభకోణానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే వేల కోట్ల నష్టాల్లో ఉన్న సివిల్ సప్లై కార్పొరేషన్ దాదాపు 55 వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని గుర్తుచేశారు. పారదర్శకత లేని ప్రభుత్వ నిర్ణయాలతో కార్పొరేషన్ పూర్తిగా అథ పాతాళానికి పోవడం ఖాయమన్నారు.

రాష్ట్రంలో వడ్ల కొనుగోలు టెండర్లలో జరిగినటువంటి అవకతవకలపై న్యాయ నిపుణులతో లోతుగా చర్చించి, పార్టీ అనుమతితతో గవర్నర్ దృష్టి తీసుకెళ్తామని, అదేవిధంగా సిబిఐ, ఈడికి ఫిర్యాదు చేయడానికి బిజెపి నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు సంగప్ప, విఠల్, మురళీధర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# టాలివుడ్ నటి సమంతకు ఉమన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు



**హైదరాబాద్, సెప్టెంబరు 17:** దక్షిణాది చలనచిత్రనటి సమంతా రూత్‌ప్రభుకు ప్రతిష్టాత్మక ఐఐఎఫ్ఎ అవార్డు లభించింది. సమంతను వుమన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డుతో సత్కరించనున్నట్లు ఇండియన్ ఫిలిమ్ అకాడమీ ఉత్సవం అవార్డుల కమిటీ ప్రకటించింది. అబూ దాబిలోని యాస్ ఐలాండ్‌లో ఈనెల 27వ తేదీ జరిగే అవార్డులప్రధానోత్సవంలో సమంతకు ఈ పురస్కారం ప్రధానంచేస్తారని నిర్వాహకులు తెలిపారు. చలనచిత్ర రంగంలో సమంతసాధించిన అనితర సాధ్యమైన లక్ష్యాలకు గుర్తుగా ఈ అవార్డును బహూకరిస్తున్నట్లు ఐఐఎఫ్ కమిటీ ప్రకటించింది. దక్షిణాది చలనచిత్ర రంగాన్ని మొత్తం విశ్వవ్యాప్తంచేయడంలో ఐఐఎఫ్ఎ కీలకంగా పనిచేస్తోందని, తనను ఈ అవార్డుకు ఎంపికచేయడం ఎంతో ఆనందంగా ఉందని తాను ఎంతో థ్రిల్ ఫీలవుతున్నట్లు ఆమె చెప్పారు. అయితే తనహద్దులు బాధ్యతలను కూడా ఈ అవార్డు గుర్తు చేస్తుందని, మరింతగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ చలనచిత్ర రంగంలో మరింత ముందుకు వెళ్లాలన్నదే తన లక్ష్యమని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆమె నటించిన సిటాడెల్, హనీబన్నీ, బంగారం రెడీ అవుతున్నాయి. ఆమె 37వ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రకటించారు. ఆమెసొంతంగా బ్యానర్ ఏర్పాటుచేసి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ సంస్థను ప్రకటించిన సంగతి తెలిసిందే.

# నెలాఖరులో డీఎస్‌సీ జనరల్ ర్యాంకింగ్ లిస్టు!

## ముగిసిన టెట్-2024 ఎడిట్ ఆప్షన్
## టెట్, డీఎస్‌సీ మార్కుల ఆధారంగా జీఆర్ఎల్ ప్రకటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఈ ఏడాది జులైలో జరిగిన డీఎస్‌సీ-2024 పరీక్షలకి సంబంధించిన పరీక్షల జనరల్ ర్యాంకింగ్ లిస్టును ఈ నెలాఖరులో విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. శనివారంతో టెట్-2024లో అభ్యర్థులు తమ వివరాలను ఎడిట్ చేసుకోవడానికి ఇచ్చిన ఎడిట్ ఆప్షన్ అవకాశం ముగిసింది. ఇప్పటి వరకు టెట్ రాసిన వారిలో వారి మార్కులను, ఇతర తప్పులను సరి చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దీంతో గతంలో సరి చేసిన వాటిని.. ఇప్పుడు సరి చేసిన వాటిని కలిపి 20 మార్కులకి పరిగణనలోకి తీసుకుంటారు. డీఎస్‌సీలో 80 మార్కులకి మొన్న ప్రకటించిన ఫైనల్ కీతో ఎన్ని మార్కులు వచ్చాయో చూస్తారు. రెండింటిని కలిపి 100 మార్కులకి ఫైనల్ మార్కులను ప్రకటిస్తారు. అయితే ఇప్పటికే ప్రకటించిన ఫైనల్ కీలో 59 ప్రశ్నలకి జవాబులపై అభ్యంతరాలను అభ్యర్థులు వ్యక్తం చేశారు. వాటిని ఫైనల్ చేయడానికి కమిటీకి సిఫారసు చేయనున్నట్టు పాఠశాల విద్య అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను కమిటీ పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. పరిశీలించిన అనంతరం మరో వారం, 10 రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కమిటీ పరిశీలన అనంతరం తుది కీని ప్రకటించే అవకాశం ఉంది. అనంతరం డీఎస్‌సీ 80 మార్కులు, టెట్ 20 మార్కుల వెయిటేజీతో కలిపి ఫైనల్‌గా జనరల్ ర్యాంకింగ్ లిస్టును ప్రకటించే అవకాశం ఉంది. జనరల్ ర్యాంకింగ్‌ను జిల్లాల వారీగా ప్రకటించనున్నారు.

# పామాయిల్ దిగుమతిపై 5.5 నుంచి 27.5 శాతానికి సుంకం పెంపు

## రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని పెంచడంతో తెలంగాణ రైతులకు భారీ ఊరట లభించిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కేంద్రానికి తాము చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది, అందుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపినట్లు శనివారం ఒక ప్రకటనలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 నుండి 27.5 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వల్ల దాన్ని సాగు చేసే రైతులు నిరాశకుగురైనారు, ఫలితంగా ఈ సాగుపై ప్రతికూల ప్రభావం పడిందని వివరించారు. రాష్ట్రంలో పామాయిల్ సాగును లాభసాటిగా మార్చి రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దిగుమతి సుంకాన్ని విధించాలని కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసి కోరినట్లు వెల్లడించారు. దీంతో తన విన్నపం మేరకు స్పందించిన కేంద్రం 27.5 శాతానికి పెంచిందని పేర్కొన్నారు. ఫలితంగా ప్రస్తుతం టన్నుకు 14,392 రూపాయలుగా ఉన్న పామాయిల్ గెలల రేటు సుంకం పెంపు వల్ల కనీసం 1,500 నుండి 1,700 రూపాయల వరకూ పెరిగి, 16,500 రూపాయలు దాటే అవకాశం ఉందన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 9,366 మంది రైతులు లబ్దిపొందుతారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం 44,400 ఎకరాల మర పామాయిల్ తోటలు ఉండగా, తద్వారా 2.80 లక్షల టన్నుల గెలలు దిగుబడి అవుతున్నాయని తెలియచేశారు.

# వ్యవసాయ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన పోచారం శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ సలహాదారునిగా పోచారం శ్రీనివాసరెడ్డి బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని హార్టికల్చర్ కార్యాలయంలో శనివారం ఈ మేరకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ,రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, నూతన టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, పలువురు ఎమ్మెల్యేలు,ఎంపీలు, మాజీ మంత్రులు హాజరై ఆయనను అభినందించారు. కాగా శ్రీనివాసరెడ్డి బాన్సువాడ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత బిఆర్ఎస్ తరఫున ఎన్నికై వ్యవసాయ మంత్రి, అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2023 ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై తదుపరి 2024 జూన్ 21న కాంగ్రెస్‌లో చేరారు. గతంలో వ్యవసాయ శాఖ మంత్రిగా విధులు నిర్వహించినందున పోచారం అనుభవాన్ని వినియోగించుకునే క్రమంలో వ్యవసాయ శాఖ సలహాదారునిగా కేబినెట్ ర్యాంక్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయన్ను నియమించారు. దేశానికి, రాష్ట్రానికి రైతే వెన్నుముక అలాంటి రైతు కష్టాలను తీర్చేలా ప్రభుత్వ,అధికారులు కృషి చేయాలని పోచారం కోరారు. వ్యవసాయదారుడు దేశానికి అన్నం పెట్టేవాడని, ఆయనను సరిగ్గా చూసు కుంటే దేశ ప్రగతి సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా... రైతుల సంక్షేమం కోసం రుణ మాఫీ,రైతు భరోసా పథకాలు, ప్రాజెక్టులు పూర్తి వంటి వాటికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రైతులు తలెత్తుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, రూ.2లక్షల రైతు రుణమాఫీ చేపట్టి రైతులను రుణ విముక్తి చేశారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన అనుభవంతో సల హాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## వర్షంతో దెబ్బతిన్న నీటివనరుల మరమ్మతుకు

# రూ.488కోట్లు కావాలి

## వర్షాలకు దెబ్బతిన్న చెరువులు,కాలువల పునరుద్దరణకు కేంద్రానికి వినతి
## తాత్కాలిక పునరుద్దరణ పనుల పరిశీలనకు వెళ్లనున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణలో ఆగస్టు 31నుంచిసెప్టెంబర్ మొదటి వారం వరకు కురిసిన అతిభారీ వర్షాల వల్ల కలిగిన వరదలతో దెబ్బతిన్న నీటివనరుల మరమ్మతుకు నిధులు కేటాయించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కేంద్రప్రభుత్వంను విన్నపాలు చేసింది. రాష్ట్రంలో కురిసిన వర్షాలకు 773 చెరువలు,కాలువలు, మధ్యతరహా రిజర్వాయర్లు,లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు సంబందించినవి దెబ్బతిన్నాయి. వీటి తాత్కాలిక మరమ్మతుకు75కోట్లు, శాశ్వత మరమ్మతుకు 483కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనావేశారు. తాత్కాలిక శాశ్వత మరమ్మతులకు రూ.558 రూపాయలు మంజూరు చేయాలని కేంద్రానికి రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ పంపినని వేదికలో పేర్కొన్నారు. తాజాగా కురిసన వర్షాకలకు 265చెరువులకు గండ్లు పడ్డాయి. 285 చెరువుల మత్తడి కాలువలు దెబ్బతిన్నాయి. మద్యతరహా ప్రాజెక్టుఉల 132 చోట్ల గండ్లు పడగా83చోట్ల దెబ్బతిన్నాయి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పట్టెం పంప్ హౌజ్ మునిగిపోయింది. ఖమ్మంలోని భక్తరామదాస్ లిఫ్ట్ ఇరిగేషన్ పంపుహౌజ్ పరికరాలు దెబ్బతిన్నాయి. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 94 ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నీటిని నిండి ఉన్నాయి. పాలేరు రిజర్వాయర్ బ్యాక్ వాటర్ తోనే సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడాయి. దీనితో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలపై ప్రభావంపడింది. దీనితో కేంద్రం నిధులు మంజూరు చేయాలని ఒకవైపు ప్రయత్నం చేస్తూనే సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటివనరులను వెంటనే మరమ్మతులు చేయడానికి జివో 45ను జారీచేసినారు. వర్షంనీటికి గండ్లు పడిన కోదాడ నియో జకవర్గంలోని నడిగూడెం మండలం రామచంద్రాపు రంవద్ద సాగర్ ఎడమ కాలువను, కరక్కాయలగూడెం వద్ద ముక్త్యాల బ్రాంచికెనాల్ తోపాటు అర్లగూడెం రెడ్లకుంట మఠంపల్లి మండలంచెరువు పునరుద్దరణ పనులు చేపట్టడానికి రోడ్ మ్యాప్ చేయడానికి ఉత్తమ్‌కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు.

# మరో రూ.500 కోట్ల రుణం

## ఈ నెలలో ఇప్పటికే రూ.4 వేల కోట్ల అప్పు
## మరోపక్క అప్పుల కోసం మర్చంట్ బ్యాంకర్ల ఎదురీత

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**తెలంగాణ సర్కార్ మరో 500 కోట్ల రూపాయల మేర రుణం సేకరించేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లపై ఈ రుణం తీసుకోనుంది. ఇందుకు గాను 500 కోట్ల రూపాయల విలువైన బాండ్‌ను 12 సంవత్సరాల కాలానికి రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంక్‌కు జారీ చేసింది. ఈ బాండ్లను ఈ నెల 17న బహిరంగ మార్కెట్లో రిజర్వ్ బ్యాంక్ వేలం వేయనుంది. తద్వారా తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు ఈ సొమ్ము జమ కానుంది. కాగా ఈ నెలలో బాండ్లను వేలం వేయడం ద్వారా ఇప్పటికే 4 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరించింది. దీంతో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 5 నెలల 13 రోజుల కాలానికి 31,500 కోట్ల రూపాయల రుణాలను తీసుకొచ్చినట్లయింది. మరోపక్క కోకాపేట్, రాయదుర్గం తదితర భూములను తనఖా పెట్టి రుణం తీసుకునేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ ఇచ్చే ప్రాతిపదికన మర్చంట్ బ్యాంకర్లకు 10 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరించే బాధ్యతను అప్పగించింది. ఇందుకు అనుభవం ఉన్న బ్యాంకర్ల నుండి ఇప్పటికే సాంకేతిక బిడ్లను అహ్వానించి అర్హత కలిగిన మర్చర్ బ్యాంకర్లను ఎంపిక చేసింది. అయితే అప్పుల కోసం ప్రభుత్వం తరపున ఫైనాన్స్ సంస్థల వద్దకు వెళ్లిన మర్చంట్ బ్యాంకర్లకు ఎదురీత తప్పడం లేదు. భూములను తనఖా పెడతామని చెబుతున్నా ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వాలని ఫైనాన్స్ సంస్థలు కండిషన్ పెడుతున్నట్లు తెలిసింది. హామీ ఇచ్చి నట్లయితే అది ఎఫ్ఆర్‌బిఎం పరిధిలోకి వచ్చే అవకాశం ఉండటంతో అందుకు ప్రభుత్వం అంగీకరించడం లేదని సమాచారం.

కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 69,012 కోట్ల రూపాయల మేర రుణం సేకరించనున్నట్లు వార్షిక అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందులో బహిరంగ మార్కెట్ నుండి 57,112 కోట్ల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం నుండి 3,900 కోట్ల రూపాయలు, ఇతర రుణాల కింద మరో 1,000 కోట్ల రూపాయలను సేకరించనున్నట్లు పేర్కొంది.

# విద్యుత్ కేంద్రాలకే కొరత లేకుండా బొగ్గు

## సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం తెలిపారు. ఇందుకు అనుగుణంగా రోజుకు 2 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గును ఉత్పత్తి, రవాణా చేయల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బొగ్గ తీసేందుకు వీలుగా భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇంకా నిల్వ ఉన్న నీటిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు పంపులను వినియోగించాలని సూచించారు. ప్రధానంగా రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో సింగరేణి సంస్థ తన వంతుగా తగినంత బొగ్గును అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు లక్ష్యాలకు అనుగుణంగా బొగ్గును ఉత్పత్తి చేయాలన్నారు. అదే సమయంలో వర్షాల వల్ల గత మూడు నెలలో కోల్పోయిన ఉత్పత్తి నష్టాలను భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అలాగే కొత్తగూడెంలోని వికెఒసికి తొలి దశ అటవీ అనుమతులు లభిం చినందున రానున్న రెడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరక్టర్లు డి సత్యన్నారాయణ రావు, జి వెంకటేశ్వర్‌రెడ్డి, పలువురు జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.




# నేటి నుంచి మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు షురూ

**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం ఉదయం గాంధీభవన్‌లో లాంఛనంగా ప్రారంభిస్తామని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునితారావ్ తెలిపారు. తెలంగాణలో అత్యధిక మంది మహిళలు కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగా ఎదుగాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తే మరిన్ని సంక్షేమపథకాలు కొత్త రంగాల్లో అభివృద్ధికి బాటలువేస్తుందని ఆమె తెలిపారు. గాంధీభవన్‌లో శనివారం మెంబర్‌షిప్‌లాంఛ్ ప్రోగాంలోగోను ఆమె విలేఖరుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భగాఆమె మాట్లాడుతు తెలంగాణలో మహిళకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కలిగించిందని అదే విధంగా రూ.500 గ్యాస్ , రూ.200 యూనిట్లు ఫ్రీగా కరెంటు ఇస్తున్నదని దీనివల్ల కేంద్ర ప్రభుత్వ అసమర్థనిర్వాకం వల్ల పెరిగిన ద్రవ్యోల్బణంతో పెరిగిన ధరలనుంచి కొంత ఉపశమనం మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం కలిగిస్తున్నదని ఆమె తెలిపారు,. తెలంగాణలో పదిలక్షల వరకు ఆరోగ్యశ్రీ పథంక పెట్టారని రెండులక్షల రూపాయలు రైతుకు రుణమాఫి చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ మరింత బలోపేతం చేస్తే చట్టసభల్లో రిజర్వేషన్ మహిళలకు తీసుకొస్తుందని ఆమె తెలిపారు.

# చెప్పేది నీతి సుత్రాలు, చేసేవి దౌర్జన్యాలు

## మీడియా స్వేచ్ఛపై రాహుల్ గాంధీ దుష్ప్రచారం
## బంగ్లా హిందువులపై రాహుల్ మాట్లాడతారా?
## రాజ్యంగం చేతిలో పట్టుకుని తిరిగినంత మాత్రాన కాంగ్రెస్‌ను జనం విశ్వసించరు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** విదేశీ గడ్డపై భారతదేశ ప్రజాస్వామ్య విలువలను దిగజార్చేలా, రాజ్యాంగాన్ని కించపరిచేవలా మాట్లాడుతున్న విపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ మాట్లాడే మాటలకు చేసే చేతలకు సంబంధం ఉండదని మరోసారి నిరూపితమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. సెప్టెంబరు 7న అమెరికాలోని డల్లాస్‌లో కాంగ్రెస్ పార్టీ గుండాల ద్వారా జరిగిన దౌర్జాన్యకాండపై అప్రజాస్వామిక చర్యపై మాత్రం ఒక్కమాట కూడా మాట్లాడపోవడం దుర్మార్గమన్నారు. రోహిత్ శర్మ అనే జర్నలిస్టు ఇటీవల రాహుల్‌గాంధీ అమెరికా పర్యటనను కవర్ చేసేందుకు డల్లాస్ వెళ్లిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విదేశీ వ్యవహారాల ఇంచార్జ్ శ్యాం పిట్రోను ఇంటర్వ్యూ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపైన రాహుల్ స్పందించారా అంటూ అడిగారు. దీనికి రోహిత్ శర్మను దూషిస్తూ దౌర్జన్యానికి దిగి ఆయన ఫోన్‌ను లాక్కొని మొత్తం ఇంటర్వ్యూ వీడియోను డిలీట్ చేసేందుకు వరకు దాదాపు 30 నిమిషాలసేపు దుర్భాషలాడుతూ గదిలో నిర్బ దించారు. విదేశీ గడ్డపై భారతదేశంలో పాత్రికేయులకు రక్షణ లేకుండా పోయిందని దుష్ప్రచారం చేస్తున్న రాహుల్‌గాంధీ, తన పార్టీ సన్నిహితుల వ్యవహరిస్తున్న తీరును ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని ఎప్పుడు చేతిలో పట్టుకుని తిరుగుతూ రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై కపట ప్రేమను ప్రదర్శించే రాహుల్‌గాంధీ భారతదేశ పరువు తీయాలనే ఏకైక లక్ష్యంతో విదేశీ పర్యటనలుచేయడం నిజం కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ ఏరోజు కూడా హిందువుల రక్షణ గురించి ఆలోచించదని, ఇప్పుడు బంగ్లాదేశ్ హిందువులపై జరగుతున్న హత్యాకాండ మారణకాండ గురించి ఏ కాంగ్రెస్ నాయకుడూ మాట్లాడటం లేదన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సహలదారు మహ్మద్ యూనుస్‌తో ప్రధాని మోడి ఫోన్‌లో మాట్లాడారని, బంగ్లాదేశ్ గడ్డపై హిందువులపై భద్రత కల్పించే విషయంలో బంగ్లా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదే విషయాన్ని అమెరికా అధ్యక్షుడితో ఇటీవల జరిగిన చర్చల సందర్భంగా మోడి ప్రస్తావించాన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు హిందూ వ్యతిరేక ఆలోచనలే అన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగినా కాంగ్రెస్ పార్టీని ఎవరూ విశ్వసించరని అన్నారు.


# మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కుమారులపై రెండు కేసులు నమోదు

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించి.. వాహన అద్దాలు ధ్వంసం చేశారని ఫిర్యాదులు
## ఎమ్మెల్యే గాంధీ ఇంటిని ముట్టడించేందుకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య కుట్ర

**షాద్‌నగర్, ప్రభాతవార్త, సెప్టెంబరు 14 :** షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటు అతని కుమారులు వై. రవి యాదవ్, మురళీ యాదవ్‌లపై బి.ఎస్.ఎస్. యాక్టు ప్రకారం పలు సెక్షన్ల కింద కేశంపేట పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేశారు. గత గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పాడి కౌశిక్ రెడ్డిల మధ్య రేగిన గొడవ క్రమంలో పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్‌రావు, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు మరికొంత మంది నాయకులను అదుపులోకి తీసుకు న్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉద్రిక్త వాతావరణం చల్లబరిచేందుకు పోలీసులు వారిపై హైదరాబాద్ నుండి షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే మార్గ మధ్యంలోని కొత్తపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కుమారులు రవి యాదవ్, మురళీ యాదవ్‌లు తమ అనుచరులతో కలిసి పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడిచేసి బస్సుపైకి ఎక్కి అద్దాలు పగలగొట్టి పోలీసు విధులకు ఆటంకం కలిగించారని బస్సు డ్రైవర్ దోనాదుల రమేష్ ఫిర్యాదు మేరకు వై. రవి యాదవ్, మురళీ యాదవ్, నవీన్, జమాల్, లక్ష్మణ్, జగన్, బండ నిరంజన్, మల్లయ్య, సుధాకర్, వెంకట్‌రెడ్డి, ధన్‌రాజ్‌రెడ్డిలతో పాటు మరికొంత మందిపై క్రైమ్ నెంబరు 296/2024 ద్వారా బిఎన్ఎస్ యాక్ట్ 126, 132, 189/2, 191/2/ఆర్-డబ్ల్యు 190 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# పౌరహక్కుల సంఘం నేతలు అరెస్ట్

## ప్రభుత్వం కూడా ప్రత్యేక కమిటీ వేయాలి : ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్



**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14 :** ఈ నెల 5వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెంలో జరిగిన మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ కోసం వెళుతున్న తరుణంలో పోలీసులు సంఘ నేతలకు గట్టి షాకిచ్చారు. పౌరహక్కుల సంఘం తరుపున 16మంది సభ్యుల బృందం మణుగూరు చేరుకోగానే అదుపులోకి తీసుకున్న పోలీసులు రఘునాథపాలెం వెళ్లకుండా గట్టి బందోబస్తు నడుమ సబ్‌డివిజన్‌లోని అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శనివారం రోడ్డు, రైలు మార్గాల ద్వారా ఉదయం 7గంటల కల్లా మణుగూరు చేరుకున్న పౌరహక్కుల సంఘం బృందాన్ని వేర్వేరు ప్రాంతాల్లో బస్టాండ్, రైల్వేస్టేషన్‌ల వద్ద 16మంది పౌరహక్కుల సంఘం నేతలను పోలీసులు అరెస్టు చేశారు. పౌరహక్కుల సంఘం నేతలు రఘునాథపాలెం ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణ కోసం వచ్చిన తరుణంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని తెలుసుకున్న పలు వామపక్ష నేతలు వారిని కలిసేందుకు చేసిన ప్రయత్నాలను కూడా పోలీసుల నియంత్రించారు. అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో సుమారు 5గంటల పాటు పూర్తి పోలీసు నిర్బంధంలో నేతలను ఉంచి విచారించిన సబ్‌డివిజన్ పోలీసులు ప్రత్యేక వాహనం ద్వారా ఖమ్మం తరలిస్తున్నట్లుగా సమాచారం ఇచ్చినప్పటికీ ఎక్కడికి తరలించారన్న విషయం మాత్రం పూర్తిస్థాయిలో అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం. నేతలపై అరెస్టును కూడా పోలీసులు నిర్ధారించలేదు. పౌరహక్కుల సంఘం నేతలు ఏమయ్యారన్న విషయంపై ఆందోళన చెందుతున్న సంఘం నేతలు పోలీసులపై మండిపడుతున్నారు. గతంలో ఎన్‌కౌంటర్‌లు జరిగిన సందర్భంగా సంఘటనా స్థలాలలో విచారణ చేపట్టేందుకు పౌరహక్కుల సంఘానికి ఎటువంటి అడ్డంకులు ఎదరయ్యేవి కావని, ఈ నేపథ్యంలో ఈ నెల 5న జరిగిన రఘునాథపాలెం ఎన్‌కౌంటర్‌పై అనేక అనుమానాలు ఉన్నాయని, వీటిని నిజనిర్ధారణ చేసేందుకు సంఘటనా స్థలాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలపై పోలీసులు చేపట్టిన చర్యలను పౌరహక్కుల సంఘం గట్టిగా ఖండించింది. పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, కార్యదర్శి నారాయణతో పాటు అరెస్టు కాబడ్డ 14మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గోప్యంగా రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లుగా సమాచారం. పోలీసులు అడ్డుకోవడంపై పౌరహక్కుల జాతీయనేత ప్రొఫెసర్ హరగోపాల్ తీవ్రంగా ఖండించారు. ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణ కోసం మణుగూరు వెళ్లిన 16మంది సభ్యుల బృందాన్ని వెంటనే విడుదల చేయాలని, కమిటీ ఏర్పాటుచేసి ఎన్‌కౌంటర్‌లోని నిజానిజాలను బయటపెట్టాలని హరగోపాల్ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యేలు రోడ్డెక్కి తన్నుకుంటే చర్యలు తప్పవు: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హెచ్చరిక

**కరీంనగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బాధ్యత గల ఎమ్మెల్యేలు బజారు నపడి తన్నుకోవడం బాధ కలిగించిందని వ్యాఖ్యానించారు. శనివారం ఉమ్మడి, కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై ఆయన స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందని బీఆర్ఎస్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును కూడా గుంజుకున్నారని మండిపడ్డారు. ఆసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని తాము కోరుకుంటున్నామని, అందుకే తాము కేసీఆర్ సభకు రావాలని కోరుతున్నామన్నారు. ప్రతిపక్ష నేతలంటే తమకు గౌరవం ఉందన్నారు. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారన్నారు. అరెకపూడి గాంధీని కాంగ్రెస్‌లో చేర్చుకుని పిఏసి చైర్మన్ పదవి కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే భట్టి కౌంటర్ ఇచ్చారు. మరోవైపు బీజేపి ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందంటూ ఆయన విమర్శించారు. ఇది ఇలా ఉండగా పెద్దపల్లి జిల్లా నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఫీజుల భారం ఎప్పటికి తీరేను?

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. పాఠశాలల నుంచి జూనియర్, డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు, ఇంజినీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు కూడా విద్యాసంవత్సరాన్ని ప్రారంభించాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే విద్యా సంస్థల యాజమాన్యాలు మొదట అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు, స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలను కూడా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేస్తున్నాయి. ఇంజినీరింగ్ కాలేజీలు, పీజీ కాలేజీల్లో ఫీజురీయింబర్స్ ప్రభుత్వం నుంచి చెల్లించకపోవడంతో విద్యార్థులనే చెల్లించాలని లేకపోతే ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వబోమని స్పష్టం చేస్తున్నాయి. అయితే విద్యార్థులు అయినా ఫీజులు చెల్లించాలని లేకపోతే ప్రభుత్వం నుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినా చేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. తమకు ఫీజుల రూపంలో డబ్బులు రాకపోతే వారికి ఇవ్వాల్సిన ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను ఇవ్వబోమని యాజమాన్యాలు స్పష్టం చేశాయి. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజులు భరించలేనంతగా ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న 11వేల ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో 40వేల ప్రభుత్వ స్కూల్స్‌లోని విద్యార్థుల కంటే ఎక్కువ మంది చేరుతున్నారు. ప్రభుత్వ స్కూల్స్‌లో 28 లక్షల మంది చేరితే ప్రైవేటు స్కూల్స్‌లో 32 లక్షల మంది చేరుతున్నారు. దీంతో ప్రైవేటు స్కూల్స్ ఫీజులను తమకు ఇష్టానుసారంగా పెంచేస్తున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల వసూలుకి సంబంధించి ఇప్పటి వరకు ఎటువంటి ఉత్తర్వులు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు బాగా ఇబ్బందిపడేది పాఠశాల స్థాయి లోనే. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాలపాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతారు. ఒకరికి ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలుంటే వారి సంపాదనలో 90శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు దేశంలో ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతమైంది. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర



ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే 2019లో తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితేకమిటీ ప్రతిపాదనలు ప్రైవేటుస్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్ పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే తక్కువగా అయితే యాజమాన్యాలు తమ ఇష్టంప్రకారం పెంచుకోవచ్చనేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాల పరిమితిని ప్రభుత్వం రెండు, మూడుసార్లు పొడిగిస్తూ వచ్చింది. రెండు మూడు సార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటు అయిన దగ్గర నుంచి కూడా ప్రైవేటు స్కూల్స్ ప్రతి ఏడాది కనీసం 10 శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు. ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఫీజులను ప్రైవేటు స్కూల్స్ తమఇష్టానుసారం వసూలు చేస్తున్నప్పటికీ వాటిలో కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం అరకొరగానే ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌లో వేయకతప్పడం లేదని కానీ ఇక్కడ సౌకర్యాలు లేకునప్పటికీ ఫీజులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సరైన మార్గదర్శకాలను జారీచేసి ఫీజునియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజునియంత్రణ కోసం చట్టంతీసుకురావాలనే యోచనలో ఉన్నట్టుతెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం విద్యాశాఖపై ఇద్దరు మంత్రులతో సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీ కొద్దిరోజుల క్రితం విద్యాశాఖ అధకారులతో సమావేశమైంది. ఫీజుల నియంత్రణ కోసం తగిన మార్గదర్శకాలను జాగ్రత్తగా పంపించాలని ప్రైవేటు యాజమాన్యాలకి అనుకూలంగా లేకుండా మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంతవసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీ లేవు. కానీ ట్యూషన్‌ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ.1940 ద్వితీయ సంవత్సరంవారికి రూ.1980 వసూలు చేయాలని. ప్రతిఏడాది ఈ ఫీజును 10శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 10 శాతం పెంపును అమలు చేయలేదు. పెంపును అమలు చేయాలని తెలంగాణ ప్రైవేటుజూనియర్ కాలేజీల యాజమాన్యాలసంఘం ప్రభుత్వాన్ని గత 10 సం॥గా కోరుతూనేఉంది. అయితే ఇంటర్ బోర్డు నుంచి కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ. 10,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. అయితే కార్పొరేట్ కాలేజీలు ప్రతి ఏడాది రెసిడెన్షియల్ పేరుతో రూ.లక్ష నుంచి రూ.4లక్షల వరకు వసూలు చేస్తున్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీల్లో అయితే ఫీజులను నిర్ణయించినప్పటికీ వాటికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం ఇస్తోంది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. ఇప్పటివరకు 2020, 2021 బకాయిలతోపాటు 2022 బకాయిలు అలాగే 2023 బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు కాలేజీల యాజమా న్యాలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోతే విద్యార్థులు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకెళ్లాలని రీయింబర్స్‌మెంట్ వచ్చిన తరువాత వాటిని విద్యార్థులే తీసుకోవచ్చని చెబుతున్నాయి. ●

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఇంజనీరింగ్‌తోపాటు, ఇతర ప్రొఫెషనల్ విద్యార్థులకు ఇవ్వాల్సిన రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేదు. దీంతో డిగ్రీనుంచి ఆపై స్థాయివరకు ఉన్న విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌ను చెల్లించలేదు. గత ఏడాదిలో ఇంజినీరింగ్ ఫీజులను పెంచుతూ తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) నిర్ణయం తీసుకుంది. దీంతో గత ఏడాదితోపాటు ఈ ఏడాది. వచ్చే ఏడాది కూడా గత ఏడాదిలో పెంచిన ఫీజులను వసూలు చేస్తారు. ఇక ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీలకు సంబంధించిన ఫీజులను గత ఏడాది నిర్ణయించింది. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ రూ.3650కోట్లు ఉంటుందని ప్రైవేటు



కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. వాటిలో రూ. 600 నుంచి రూ.650 కోట్ల వరకు కేవలం డిగ్రీ, పీజీ విద్యార్థులకు సంబంధించినవి ఉన్నాయి. ప్రస్తుతం డిగ్రీ పూర్తయిన వారు అటు పీజీలోకి అలాగే ఇతర ఉన్నత విద్యలోకి వెళ్లాలంటేవారికి సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి. ఈ నేపథ్యంలో తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అయినా చెల్లించండి లేదంటే విద్యార్థుల నుంచి ఫీజులను అయినా వసూలు చేసుకోనివ్వండని యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. రీయింబర్స్‌మెంట్ బకాయిలతో గత మూడేళ్ల నుంచి ఉన్నందున తాము విద్యార్థులు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్‌ను ఇస్తామని కాలేజీల యాజమాన్యాలు స్పష్టం చేశాయి.

---

# ‘మణి’ మంటలు..

మణిపూర్

**ఎ.వి.వి ప్రసాద్**

మల్లీ మంటలు చెలరేగు తున్నాయి. అయినా చల్లారిందెప్పుడు? నాలుగైదు నెలల క్రితం ఎన్నికల సమయంలో కొంత విరామం ఇచ్చినా, తరువాత నుంచి అదే కథ సీరియల్‌గా సాగుతోంది. మణిపూర్‌లో జాతుల ఘర్షణ హఠాత్తుగా మొదలయిింది కాకపోయినా,పదహారు నెలలుగా మాత్రం రావణ కాష్టంలా రగులుతోంది. అటు మైతీలు, ఇటు కుకీలు ఇద్దరూ తమపట్టును విడవకుండా బరిలోకి దిగుతున్నారు. వాళ్లకు మద్దతునిచ్చేవిద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు యథాశక్తి ఆందోళనలు చేపడుతున్నాయి. ఆందోళనలు ఆయుధాలను, డ్రోన్‌లను ఉపయోగించే స్థాయికి చేరుతూండడంతో ‘మణిపూర్ దృశ్యం’ దేశంలోచాలా ఆసక్తికరంగా మారుతోంది. ఈ పరిస్థితిని స్థానిక ఉగ్రవాదులు తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడంతో కేంద్రం అదనపు బలగాలను పంపించి రాష్ట్రంలో అలజడులను ఆదుపుచేయడానికి ప్రయత్నిస్తోంది. అయితే అది తాత్కాలికమే అవుతోంది. మైతీలు,కుకీల ఘర్షణలను అదుపుచేయడం ఒక ఎత్తయితే విద్యార్థుల ఆందోళనలను అదుపు చేయడం భద్రతా బలగాలకు పెద్దతలనొప్పిగా మారుతోంది. గతవారం రోజులుగా విద్యార్థుల ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో మరో రెండువేల మంది సిఆర్‌పి సిబ్బందిని కేంద్రం మణిపూర్‌కు పంపించింది. వారం రోజులుగా పన్నెండు మందిమరణించగా, కొన్ని వేలమంది గాయపడ్డారు. పలుచోట్ల డ్రోన్, రాకెట్ దాడులు జరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి. పౌర ఆవాసప్రాంతాల్లో డ్రోన్ల రాకెట్ల శకలాలను స్వాధీనం చేసుకొన్నట్లు డిజిపి జయంత్ సింగ్ ప్రకటించడాన్ని బట్టి పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా ఉన్నదో అర్థమవుతుంది. గతవారం తాబల్ ప్రాం తంలో జరిగిన ఆందోళనల్లో నిరసనకారుల నుంచి దూసుకొచ్చిన తూటాలకు కొందరు పోలీసులు కూడా గాయపడినట్లు సమాచారం. దానితో లోయలోని ఐదు సమస్యాత్మక జిల్లాల్లో ఇంటర్నెట్‌ను నిలిపి వేయడంతోపాటు ఇంఫాల్, పరిసర ప్రాంతాల్లో కర్ఫ్యూ కూడా విధించారు. కొన్ని చోట్ల స్కూళ్లు, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమైన డిజిపి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, మహిళలు గత మంగళవారం రాజ్‌భవన్ ముట్టడికి ప్రయత్నించడంతో సంక్షుభిత వాతావరణం మరింత వేడెక్కింది. రాష్ట్ర భద్రతా సలహాదారును తొలగించాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు. వారు మైతీల డిమాండ్ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలియడంతో విద్యార్థుల ఆందోళనలు అధికమయ్యాయి. ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుండి తమకు స్పష్టమైన హామీ లభించేదాకా ఆందోళనలు ఆగబోవని కూడా వారు అంటున్నారు. గత 16 నెలలుగా జరుగుతున్న ఆందోళనల్లోదాదాపు 230 మంది మరణానికి కారణమైన మైతీలు,కుకీల విషయంలో కేంద్రంఒక స్పష్టమైన విధానం అనుసరించక పోవడంకూడా ఈ అంతర్యుద్ధానికి మరో కారణమనిపిస్తుంది. రాష్ట్ర జనాభాలో దాదాపు53 శాతంగాఉన్న మైతీలు తమను



బీరేన్ సింగ్

ఎస్టీలుగా గుర్తించాలని చాలాకాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. అయితే దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్న కుకీలు కేంద్రం తమకుఅన్యాయం చేస్తే ఎంతటి పోరాటానికైనా తాము వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు. మైతీలకు ఆర్థికబలం, రాజకీయబలం ఎక్కువకావడంతో తమకు అన్యాయం జరుగుతుందనే కుకీలు భావిస్తున్నారు. దానితో ఇరువర్గాలు హింసాత్మక ఘర్షణలకు పాల్పడడంతో పరిస్థితిపూర్తిగా అదుపు తప్పినట్లు కనిపిస్తోంది. కేంద్ర హోంశాఖ సారథ్యంలోని యూనిఫైడ్ కమాండ్ రాష్ట్రప్రభుత్వ ఆధీ నంలో ఉంచాలని విద్యార్థి సంఘాలు గవర్నర్‌ను కూడా కలిసి డిమాండ్ చేశాయి. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ విద్యార్థి నేతలనుచర్చలకు కూడా ఆహ్వానించినా వారు శాంతియుతంగా సిఎంను కలవడంలో విఫలమయ్యారు. నిఘావ్యవస్థ వైఫల్యం కూడా ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. జాతుల మధ్య వైరం, జాతులు ప్రభుత్వం నడుమ అంతులేని అగాథం సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. సిఎం బీరేన్ సింగ్ కుకీలపై దాడులను ప్రోత్సహించినట్లు తెలిపే ఆడియోలు బహిర్గతం కావడంతో ఈఅంశం కూడా సంక్షోభాన్ని మరింతగా రగుల్చుతోంది. రెండువారాలక్రితం ఓ గ్రామంపై డ్రోన్లతో జరిగిన బాంబుదాడుల వెనుక సిఎం మద్దతుదారులున్నారని కూడా వినిపించింది. డ్రోన్‌దాడులు మిలిటెంట్ గ్రూపులు జరిపాయా,లేకప్రభుత్వ మద్దతుదారులదే ఆ పాపమని రుజువైతే చివరికి సిఎంకూడా రాజీనామా చేయవలసిరావచ్చు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువమంది కుకీలే అయినట్లుఇటీవల ఒకసర్వే తేల్చడంతో అదికూడా ప్రభుత్వంపై బురద చల్లుతోంది. గవర్నర్ లక్ష్మణ్‌ప్రసాద్ ఆచార్య గతవారం రెండుసార్లు ప్రత్యేకంగా సిఎంను పిలిపించుకొని తాజాపరిస్థితిపై చర్చలుజరిపారు. కేంద్రంలోను, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమేఉంది గనుకసమస్య తేలికగా పరిష్కారమవుతుందని చాలా మంది భావించారు గానీ అటువంటి సూచనలేవీ కనిపించకపోవడం, గవర్నరే ప్రత్యేకంగా పిలిపించి సిఎంతో మాట్లాడడంతో రాష్ట్రంలోనాయకత్వ మార్పునకు అవకాశం ఉన్నట్లు కూడా పరిశీలకులు భావిస్తున్నారు. కుకీతెగలకు చెందిన తడౌ కమ్యూనిటీతో త్వరలో చర్చలు జరుపుతామని బీరేన్ సింగ్ ప్రకటించినట్లు చెబుతున్నారు. వెంటనే చర్చలు జరపకుండా, ఇంకాఇలాంటి ప్రకటనలతోనే ప్రభుత్వం కాలయాపన చేస్తే లోయలో పరిస్థితి పూర్తిగా చేతులు దాటిపోతుంది. తామునివసించే కొండప్రాంతాన్ని ‘కూకీలాండ్’గా గుర్తించి నోటిఫై చేయాలనే డిమాండ్ కూడా ఇటీవల అధికంగా వినిపిస్తోంది. అందుకే కేంద్రం, రాష్ట్రప్రభుత్వం, ఆందోళన జరుపుతున్నవర్గాలతో త్వరగా చర్చలు జరిపితే ఏదైనా పరిష్కారం లభిస్తుంది. తొలుత ఆపని చేయాలి. అదిలేకుండా బలగాలను పెంచుకుంటూ వెళ్లినంత మాత్రాన శాంతియుత పరిస్థితులు ఎలాఏర్పడతాయి! ప్రభుత్వ వర్గాలు ఈ విషయంపై సీరియస్‌గా ఆలోచించాలి. ఆందోళనకారులు ఆయుధాలను వదలిచర్చల టేబుల్‌వద్దకు వస్తేనే రాష్ట్రంలో సూర్యోదయమవుతుంది. ●

---

# కమల వాగ్ధాటికి కంగుతిన్న ట్రంప్!

అమెరికా

**గన్ని మోహన్**

ప్రపంచదేశాలన్నీ ఎంతో ఆసక్తిగా చూసిన అమెరికా అధ్యక్ష అభ్యర్థుల డిబేట్ నవంబరులో జరిగే పోలింగ్‌పై ప్రభావంచూపిస్తున్నది. అధ్యక్ష అభ్యర్థులుగా రిపబ్లికన్ల వైపునుంచి మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమొక్రాట్లనుంచి ప్రస్తుత ఉపాధ్యక్షురాలుకమలా హ్యారిస్‌ల మధ్యనడిచిన ఉత్కంఠ భరితమైన చర్చ ప్రపంచదేశాలన్నీ ఎంతోఆసక్తిగా చూసాయి. అధ్యక్ష అభ్యర్థులు ఇరువురి మధ్య జరిగిన చర్చనుబట్టిచూస్తే పోటీ ముఖాముఖిగా ఉంటుందన్న అంచనాలు పెరిగాయి. చర్చాకార్యక్రమంలో బైడెన్‌ను తడబాటుకు గురిచేసిన ట్రంప్ ఈసారి జరిగిన చర్చలోతానే తడబాటుకు గురికావడంహ్యారిస్ పైచేయి సాధించడం వంటి సంఘటనలు వీక్షకులను కట్టిపడేశాయి. 90 నిమిషాలపాటు జరిగిన సుదీర్ఘ చర్చలోట్రంప్‌ను ప్రతి అంశంలోను కమలా హ్యారిస్ ఇరుకునపెట్టగలిగారు. అలాగే హ్యారిస్ బలహీనతలను బయటపెట్టినా వాటిని తనకు సానుకూలంగా మలుచుకోవడంలో ట్రంప్ విఫలం అయ్యారు. డిబేట్‌లో తానే నెగ్గానని ట్రంప్ సమర్థించుకున్నప్పటికి మీడియా నిజ నిర్ధారణ పరంగా చూస్తే హ్యారిస్ పైచేయి సాధించారనే చెప్పాలి. చర్చకు సారథ్యం వహించిన మోడరేటర్లకు కూడా ట్రంప్ అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. ఒక నిమిషంలో ఆర్థికవ్యవస్థపైనా వెనువెంటనే ఇమిగ్రేషన్ విధానం, ఆ తర్వాత హెల్త్‌కేర్ ఇలా పలుఅంశాలను ఏక కాలంలో ప్రస్తావించే ప్రయత్నంచేసి తనకుతానుగా విఫలం అయ్యారనిపిస్తోంది. హైతీ వలసదారులపై చేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలం అయ్యాయి. ట్రంప్‌ను మరోసారి ఎన్నుకుంటే ప్రపంచం మనల్ని చూసి నవ్వేపరిస్థితి వస్తుందని కమలా హ్యారిస్ తనదైనశైలిలో వ్యాఖ్యలుచేసి ట్రంప్‌ను మరింతగా రెచ్చగొట్టారు. ఫిలడెల్ఫియాలోని నేషనల్ కాన్‌స్టిట్యూషన్ సెంటర్‌వేదికగా జరిగిన ఈ చర్చాకార్యక్రమాన్ని ప్రపంచం మొత్తం ఎంతో ఉత్కంఠతో వీక్షించింది. గృహనిర్మాణ వ్యయం భరించి యువతకు మరింత చేయూతనిస్తామని, అవకాశాలను బట్టి ఆర్థికవ్యవస్థ పునర్‌నిర్మాణానికి కృషి జరుగుతుందని, తనలా కాకుండా ట్రంప్ మాత్రం ధనవంతులకు, కార్పొరేట్లకు పన్నులు తగ్గించాలన్న యోచనలో ఉన్నారంటూ ఆది నుంచే సుతిమెత్తని విమర్శలతో ట్రంప్‌ను ఇరుకున పెట్టగలిగారు. రిపబ్లికన్లు ప్రత్యేకించి ట్రంప్ అధికారంలోకి వస్తే అమెరికా ప్రజలు నిత్యావసరాలపై ట్రంప్ ట్యాక్స్ చెల్లించుకోవాల్సిందేనంటూ ఎద్దేవా చేసారు. ట్రంప్ తన హయాంలో ఇతరదేశాలపై విధించిన సుంకాల వల్ల అమెరికాకు రాబడులుపెరిగాయని చైనాపై తాను విధించిన సుంకాలు ఇప్పటికీ వసూలవుతున్నాయంటూ చెప్పుకొచ్చారు. ట్రంప్ విధానాలను మరోసారి తిప్పికొట్టిన హ్యారిస్ ప్రపంచంలోని ప్రముఖ ఆర్థికవేత్తలు 16 మంది ట్రంప్ విధానాలు అమలుచేస్తే వచ్చే ఏడాదిలోనే మళ్లీ మాంద్యంలోకి అమెరికా వెళుతుందని విశ్వసిస్తున్నారని ఛలోక్తులు వేస్తూ ట్రంప్‌లో అసహనం పెంచేసారు.




కమలా హ్యారిస్

దేశ ఆర్థిక వృద్ధి, ప్రజల సంక్షేమానికి డొనాల్డ్‌ట్రంప్‌వద్ద ఎలాంటి ప్రణాళికలేదని, మీకోసం పనిచేయడం కంటే తననుతాను రక్షించుకోడానికే ట్రంప్ ఎక్కువ పాటుపడతారంటూ విమర్శనాత్మక చర్చకు తావిచ్చి హ్యారిస్ పైచేయిగా నిలిచారు. ప్రత్యేకించి ట్రంప్‌కు ఎంతమాత్రం ఇష్టంలేనిప్రాజెక్టు2025, కొవిడ్ మహమ్మారి అంశాలను లేవనెత్తి రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిని మరింత ఇరకాటంలోకినెట్టారు. చర్చలో కేంద్ర బిందువుగా మారిన అబార్షన్ హక్కులపై వాడివేడి చర్చ జరిగినా కమలా హ్యారిస్ చాకచక్యంగా అధిగమించారు. తొమ్మిదోనెలలో కూడా గర్భస్రావం అనుమతించాలని డెమొక్రాట్లు కోరుకుంటున్నారని ట్రంప్ ప్రస్తావనకు తెచ్చారు. ఇందుకు కారణం డెమొక్రాట్ల వైస్‌అభ్యర్థి టిమ్ వాల్జ్ తొమ్మిదోనెలలో గర్భస్రావంకోసం వాదించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సమస్యపై నిర్ణయం తాను రాష్ట్రాల పరిధిలో ఉండేందుకే ఇష్టపడతానని, అత్యాచారం అక్రమసంబంధాలకేసుల్లో మినహాయింపులను తాను నమ్ముతానంటూ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలుచేసి మరింతగా చిక్కులు కొనితెచ్చుకున్నారు. ఈ కీలక అంశంతోపాటు క్యాపిటల్ హిల్స్ అల్లర్లపై ట్రంప్‌కు ఎలాంటి పశ్చాత్తాపం లేదంటూ మరోసారి ఆ అంశాన్ని లేవనెత్తి ట్రంప్‌ను మాట్లాడనీయకుండా చేయడంలో కమలా కృతకృత్యురాలైంది. క్యాపిటల్‌హిల్స్ దాడిలో ట్రంప్‌తీరు, మాజీ అధికారులు ట్రంప్‌పైచేసిన విమర్శలను పదేపదే ప్రస్తావించి ట్రంప్‌ను ఇంచుమించు అగాథంలోకినెట్టివేసారు. చర్చ కొనసాగుతున్న కొద్దీ హ్యారిస్ ట్రంప్‌ను మరింత డిఫెన్స్‌లోకి నెట్టివేయగలిగారు. విదేశీ నేతలు ఆయన్నుచూసి నవ్వుకుంటున్నారని ఆయన ర్యాలీలకు వచ్చే ప్రజలు ముందుగానే వెళ్లిపోతున్నారంటూ వ్యంగ్యోక్తులు విసిరి ట్రంప్‌లో అసహనం పెంచడంతోపాటు ఆయన వాదించుకోలేనిపరిస్థితిని తెచ్చిపెట్టారు. ద్రవ్యోల్బణం కట్టడి, వలసలు నియంత్రణ, అఫ్ఘాన్ నుంచి సేనల ఉపసంహారణ వంటి అంశాల్లో బలమైన వాదనలు లేని కమలాహ్యారిస్‌ను ట్రంప్ ఎంత మాత్రం ఇరుకున పెట్టలేకపోయారు. ప్రచారంలో కూడా ట్రంప్ వ్యక్తిగతంవైపు వెళ్లారు. హ్యారిస్ కంటే తానే అందంగా ఉంటానని ఒకసారి, ఆమె ఒక నల్లజాతీయురాలని మరోసారి, మార్క్సిస్టు అని దేశానికి ప్రమాదం అని రకరకాలుగా చెప్పుకుంటూ ప్రచారంచేసినా తీరాడిబేట్‌కు వచ్చేసరికి ట్రంప్ తనను తాను రక్షించుకోలేక హ్యారిస్‌కే ఓటుబ్యాంకును పెంచినవారయ్యారు. అంతేకాకుండా మరోసారి డిబేట్‌లో పాల్గొనడానికి తనకు ఆసక్తిలేదని ప్రకటించి తానే గెలిచానని తనకు తాను గొప్పలుచెప్పుకోవడం ట్రంప్ తన బలహీనతలు తానే స్పష్టంచేసుకున్నట్లయింది. కమలా హ్యారిస్ బలహీనతలు తెలిసినా వాటిపైదాడిచేసే అవకాశం కూడా ట్రంప్‌వదులుకుని నిస్సహాయులయ్యారని ఈ డిబేట్ స్పష్టంచేసింది. తొలిచర్చలోనే తన అనర్గళమైన వాగ్ధాటితో హ్యారిస్ రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌ను అడుగడుగునా ఇరుకునపెట్టి అమెరికా అధ్యక్షపీఠంపై తొలి మహిళ తప్పదన్న సంకేతాలు ఇచ్చారు. ●


---

# ఇంజినీరింగ్‌లో ‘భారతరత్న’ మన మోక్షగుండం



సుంకవల్లి సత్తిరాజు

మానవ పరిజ్ఞానాన్ని అర్థవంతంగా, నిర్మాణాత్మకమైన పద్ధతిలో ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే శాస్త్ర, సాంకేతిక ప్రక్రియను ‘ఇంజినీరింగ్’ అని నిర్వచించవచ్చు. చెరువులు తవ్వడం, బావులు తవ్వడం, మోటతో నీటిని పంటలకు మళ్లించడం, రాతి కట్టడాలు నిర్మించడం మట్టితో కుండలు తయారు చేయడం, కలపతో, లోహలతో యంత్ర సామాగ్రిని తయారు చేసి వినియోగించడం వంటి పనులతో మన పూర్వీకులు ఏనాడో తమఇంజినీరింగ్ ప్రతిభను నిరూపించుకున్నారు. అయితే అప్పట్లో ఇంజినీరింగ్ అనే పదానికి ఇంత ప్రాముఖ్యత లేదు. కాలక్రమంలో అనేక మార్పులు సంభవించి, అనేక ఆధునిక పద్ధతులు అమల్లోకి వచ్చాయి. ప్రతి విషయంలోను ఇంజినీరింగ్ ప్రక్రియ విస్తృతంగా వినియోగించబడుతున్నది. ఆనకట్టలు కట్టడం, వరద గేట్లు ఏర్పాటు చేయడం, భవనాల నిర్మాణం వంటి విషయాలకే ఒకప్పుడు ఇంజినీరింగ్ ప్రక్రియ వినియోగించబడేది. మారిన పరిస్థితుల్లో ఇంజినీరింగ్ రంగం అనేక రూపాలు సంతరించుకుంది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందింది. ఇంజినీరింగ్ రంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని, తన పరిధిని మరింత విస్తృతపరచుకుంది. సృజనాత్మకత, శాస్త్రీయత, సాంకేతికత, రూపకల్పన అనే అంశాలు ఇంజినీరింగ్ రంగాన్ని శిఖరాగ్రంలో నిలబెట్టాయి. సాంకేతిక పరిజ్ఞానం తోడవడం ఇంజినీరింగ్ రంగం ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసింది. సైన్స్‌ను గణితాన్ని రంగరించి, శాస్త్రీయ సూత్రాలను ఆచరణలో పెట్టి, వివిధ యంత్రాలకు రూపకల్పన చేయడం, వాటిని వివిధ వ్యవస్థలకు అన్వయించి వేగంగా పనిచేయించడంలో ఇంజినీరింగ్ విభాగం ప్రాధాన్యత సంతరించుకుంది. యంత్రపరికరాల రూపకల్పన, రహదారుల నిర్మాణం, నౌకాయానం,నీటి ప్రాజెక్టులు, భవన నిర్మాణాల వంటి పలుఅంశాల్లో ఇంజినీరింగ్ రంగం వర్తమాన సాంకేతిక పరిజ్ఞానంతో కలిసిపయనిస్తున్నది. ఆధునిక యుగంలో ఇంజినీరింగ్ రంగం శాఖోపశాఖలుగా విస్తరించింది. ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. భువన, గగనాలను శాసించే స్థాయికి మానవ విజ్ఞానం పెరిగింది. ఇంత అభివృద్ధి సాధించిన మానవుడు ప్రకృతిని జయించలేక చతికిలపడుతున్నాడు. ప్రకృతి సృష్టిస్తున్న విధ్వంసాలకు అనేక మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తమైపోతున్నాయి. ఎంతో మంది నిరాశ్రయులై అలమటిస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోను, తెలంగాణలోను సంభవించిన వరద ముంపునకు లక్షలాది మంది ప్రజలు నరకయాతన పడ్డారు. ప్రజలు రోజుల తరబడి వరద ముంపులో బిక్కుబిక్కుమని బతుకీడ్చారు. ఇటీవల కేరళలోని వయనాడ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి పలు రాష్ట్రాలు భారీ వర్షాలతో వరద ముంపునకు గురయ్యాయి. దేశంలోని అనేక నదులు, వాటి ఉపనదులు పొంగిపొర్లాయి. ప్రకృతి విలయ తాండవానికి పలు దేశాలు కకావికలమైపోతున్నాయి. ఇటీవల చైనాలో సంభవించిన యాగీతుఫాను సృష్టించిన విలయానికి సంబంధించిన దృశ్యాలుఅత్యంత భయానకంగా ఉన్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికలు పంపించినా, ముందు జాగ్రత్త చర్యలతో ప్రాణనష్టాన్ని కొంతవరకు నివారించవచ్చు. కాని ప్రకృతి ప్రళయాన్ని ఆపడం సాధ్యంకాదు. వాయుమనో వేగంతో దూసుకొస్తున్న నీటి ప్రవాహాన్ని అప్పటికప్పుడు నిరోధించడం దుర్లభం. అయితే నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో వరద ముంపు నుండి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడవచ్చు. వరద నీరు జనావాసాలను ముంచెత్తకుండా పటిష్టమైన ఇంజినీరింగ్ ప్రణాళికలతో వరదలను నివారించి, అపారమైన జలరాశులను పరిరక్షించి, సాగునీటికి, తాగునీటికి, విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవచ్చు. చిత్తశుద్ధితో నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి, నీటి ఎద్దడి రాకుండా కాపాడవచ్చు. అందుకోసం ప్రతిభవంతులైన ఇంజినీర్ల సహాయం అవసరం. భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రాణనష్టం జరగకుండా నీటి ప్రవాహాన్ని నిలువరించడం ప్రస్తుతం మనముందున్న తక్షణ సమస్య. ఈ సంవత్సరం




జరుపుకుంటున్న జాతీయ ఇంజినీర్ల దినోత్సవం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పేర్కొనవచ్చు. దేశంలోనిపలు ప్రాంతాల ప్రజలు వరద ముంపునకు గురికావడం, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడడం, ఆంధ్రప్రదేశ్‌లో బుడమేరు, తెలంగాణలో మున్నేరు పొంగిపొర్లి మునుపెన్నడూ లేని విధంగా ప్రజలను వరద ముంపునకుగురిచేయడం, విజయవాడలో బుడమేరు నీటి ఉధృతికి లక్షలాది మంది ప్రజలు సుమారు వారంరోజులపాటు వరద ముంపులో నానాఇబ్బందులు పడడం, భవంతులన్నీ నీట మునిగిపోయి,ప్రజలంతా ఆహారం కోసం ఎదురుచూడడం వంటి దృశ్యాలను చూసి దేశ ప్రజలందరి కళ్లుచెమర్చాయి. బుడమేరు బెజవాడ ‘దుఃఖదాయిని’గా మరో మారు నిరూపించుకున్నది. తెలంగాణ రాష్ట్రంలో కూడా వాగులు, వంకలు,పొర్లి ప్రజలు అతలాకుతలమైపోయారు. భారీ వర్షాలు కురవడం కొత్తేమీకాదు. గతంలో ఇంతకంటే ఎక్కువ వర్షాలు కురిసిన సందర్భాలున్నాయి. అయితే ప్రస్తుత వరదల్లో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజల నివాసాలన్నీ ముంపునకు గురికావడం, రోజుల తరబడి ప్రజలు వరదల్లో అగచాట్లు పడడం చూశాం. ఇందుకు గల కారణాలను అన్వేషించాలి. పరిష్కారమార్గాలు కనుగొని, ఈ వరదసమస్యకు ముగింపునివ్వకపోతే భవిష్యత్తులో నగరాలన్నీ నీటమునగక తప్పదనే సంకేతాలు వెలువడుతున్నాయి. అర్బన్ ప్రాంతాలతోపాటు రూరల్ ప్రాంతప్రజలు కూడా వరదముంపునకు గురికాకతప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల వలన సంభవించిన వరదలు ప్రభుత్వాలకు అనేక పాఠాలు నేర్పాయి. భవిష్యత్తులో నిర్మించే నీటిప్రాజెక్టుల నిర్మాణ విషయంలోను, గేట్ల విషయంలోను, నదులు,సరస్సుల విషయంలోను, నూతన కట్టడాల నిర్మాణంలోను అత్యంత ప్రతిభావంతులైన ఇంజినీర్ల సేవలను వినియోగించుకోవలసిన అవశ్యకతను ప్రస్తుత పరిస్థితులు చాటిచెబుతున్నాయి. చెరువులను పునరుద్ధరించడం,చెరువుగట్లను పటిష్టపరచడం, అక్రమ కట్టడాలను నిర్మించకుండా కట్టుదిట్టమైన చర్యలను చేపట్ట డం, బ్యారేజీల నిర్మాణంలోను, నాణ్యత విషయంలోను, వరద ప్రవాహాన్ని అదుపులో ఉంచడానికి, గేట్ల ఏర్పాటు విషయంలోను, అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంతరించుకున్న ఇంజినీరింగ్ నిపుణులు వినియోగించాలి. వాగులు వంకలు పొంగిపొర్లకుండా, నీటిసామర్థ్యాన్ని తట్టుకునే విధంగా పటిష్టమైన ఇంజినీరింగ్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. నగరాల్లో కురిసేవర్షాలకు ఇళ్లు మునిగిపోకుండా కట్టుదిట్టమైన డ్రైనేజీవ్యవస్థలను రాబోయే అవసరాలకు తగ్గట్టుగా నిర్మించాలి. సాగునీటి ప్రాజెక్టులకుమోక్షం కలుగునా? అనే సందేహంకలుగుతున్నది. ఆలసయ్యమయ్యే కొద్దీప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరిగిపోతున్నది. ప్రాజెక్టుల విషయంలో అలసత్వం అంతిమంగా ప్రజా జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నది. టెక్నాలజీ అంతగా అభివృద్ధిచెందని రోజుల్లోనే మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్‌కాటన్ వంటి ప్రతిభావంతులైన ఇంజినీర్లు భారతదేశంలోని పలు ప్రాంతాల్లో నీటిపారుదల ప్రాజెక్టుల కోసం విశేషమైన కృషిచేసి, లక్షలాది ఎకరాల భూములను సస్యశ్యామలం చేయడమేకాకుండా వరదముంపును నివారించగలిగారు. ఎంతోమంది భారతీయ ఇంజినీర్లు తమ ప్రతిభతో ప్రపంచప్రఖ్యాతిగాంచారు. మనదేశానికి చెందిన సుప్రసిద్ధ ఇంజినీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తన అపారమైన మేథాశక్తితో, ఇంజినీరింగ్ నైపుణ్యంతో నీటిప్రాజెక్టులను నిర్మించి ప్రజల హృదయాల్లో ‘ఎం.వి’గా చిరస్థాయిగా మిగిలిపోయారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య అపారమైన ఇంజినీరింగ్ సామర్థ్యానికి మైసూర్‌లోని కావేరీ నదిపై నిర్మించబడ్డ కృష్ణరాజ సాగర్ ఆనకట్ట ప్రత్యక్ష నిదర్శనం. ఇంజినీరింగ్ రంగంలో విశ్వేశ్వరయ్య చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా నాటిభారత ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న నిచ్చిసత్కరించింది. ఇంజినీరింగ్ రంగానికే వన్నెతెచ్చి ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఇంజినీరింగ్’గా పిలవ బడ్డ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్నిజాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా పాటించడం జరుగుతున్నది. ప్రతిభకు ఎల్లలు లేవని, ప్రతిభ ఉంటే ఏ రంగంలోనైనా విశేషంగా రాణించవచ్చని నిరూపించిన మోక్షగుండం విశ్వేశ్వర్య ఖ్యాతి అజరామరం. ఆచంద్ర తారార్కం. ●

# మీ సోదరిగా వచ్చా..ఇదే నా చివరిప్రయత్నం

## వైద్యుల నిరసన శిబిరంలో సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, సెప్టెంబరు 14:** కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారంకేసులో డిమాండ్ల సాధనకోసం వైద్యులుచేస్తున్న నిరవధిక ఆందోళనలో అనూహ్యపరిణామం చోటుచేసుకుంది. అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీక్షా శిబిరానికి వెళ్లి వైద్యులనుద్దేశించి ప్రసంగించారు. నేను ముఖ్యమంత్రిగా మీవద్దకు రాలేదని, మీ పెద్దసోదరిగా మాత్రమే వచ్చానని అన్నారు. స్వాస్థ్యభవన్‌ఎదుట జూనియర్ వైద్యులు గత నెలరోజులుగా ఆందోళన సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మధ్యాహ్నం నిరసన శిబిరానికి సిఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. ఆమెను చూడగానే న్యాయం కావాలి అంటూ జూనియర్ డాక్టర్లు నినాదాలుచేసారు. మీ సమస్యను పరిష్కరించడానికి ఇదే నా చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో తాను కూడా విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు కానీ సమస్యను పరిష్కరించేందుకు మీతో చర్చలకోసం చాలారోజులనుంచి ఎదురుచూస్తున్నా భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్‌చేసేందుకు ఇక్కడకు వచ్చాయి. ముఖ్యమంత్రిగా కాదు మీ దీదీ అంటే సోదరిగా వచ్చా నాకు సిఎం పదవి ముఖ్యం కాదు నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడిపించడంలేదు. బాధితురాలికి న్యాయం జరగాలనే తాను కోరుకుంటున్నట్లు మమతా బెనర్జీ అన్నారు.

ఎండా,వానాల్లోను మీరు రోడ్లపై ఆందోళనచేస్తుంటే నాకు ఎన్నో నిద్రలేని రాత్రులు ఎదురయ్యాయని, మీ డిమాండ్లను కచ్చితంగా అధ్యయనంచేస్తాం. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం. ఆర్జీకర్ ఆసుపత్రిలో రోగుల సంరక్షణ కమిటీని రద్దుచేస్తున్నా. దర్యాప్తును వేగవంతం చేయాలని సిబిఐని కోరుతున్నా. నామీద విశ్వాసం ఉంటే చర్చలకు రండి. మీరు వెంటనే విధుల్లోచేరండి. మీపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని బెనర్జీ అన్నారు. తమ డిమాండ్లపై చర్చ జరిగేవరకూ రాజీకొచ్చే ప్రసక్తేలేదని వైద్యులు తేల్చిచెప్పడంతో సిఎం అక్కడినుంచి వెళ్లిపోయారు. మీనిరవధిక ఆందోళన వల్ల అటు మీ కుటుంబాలు కూడా ఆందోళన చెందుతున్నాయని, అనేకమంది రోగులు వైద్యం అందక చనిపోయారని అన్నారు. తానేమి ఉత్తరప్రదేశ్ తరహా కార్యాచరణ అమలుచేయనని మీరు ఎంతోశ్రమిస్తున్నారని, మీరెంత ముఖ్యమో నాకు తెలుసునని ఆమె అన్నారు. ఇదే నాచివరి ప్రయత్నం అని మీకు నాపై నమ్మకం ఉంటే మీ ఫిర్యాదులన్నింటినీ పరిశీలించి చర్యలు తీసుకుంటానన్నారు. సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ ఉందని, పదవ తేదీవరకు మాత్రమే గడువు ఇచ్చిందని గుర్తుచేసారు. మీరు ఇబ్బందిపడటం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదని, మీసోదరిగా మిమ్మల్ని విజ్ఞప్తిచేసేందుకే ఇక్కడికి వచ్చానని ఆమె చెప్పారు. తానుసైతం 26 రోజులపాటు సింగూర్‌లో ఆందోళన చేసానని ఆనాడు తనవద్దకు ప్రభుత్వపరంగా ఎవ్వరూ రాలేదని ఆమె అన్నారు. ఆమె దీక్షాశిబిరానికి రావడంపై వైద్యులు స్వాగతించారు. పారదర్శకమైన సమావేశం జరగాలని, ఐదు డిమాండ్లపై చర్చలుజరగాలని వారు చెప్పారు. ట్రైనీ డాక్టర్ హత్యోదంతంలో బాధ్యులైన అందరిపైనా చర్యలు తీసుకోవాలని, వారిలో కళాశాల ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌పైనా కఠిన చర్యలుండాలని డిమాండ్‌చేసారు. అలాగే కోల్‌కత్తా నగర పోలీస్ కమిషనర్ వినీత్‌గోయల్ రాజీనామా చేయాలని, ఆరోగ్యశాఖ కార్యదర్శి నారాయణ్ స్వరూప్‌నిగమ్ కూడా రాజీనామా చేయాలన్నారు. హెల్త్‌కేర్ వర్కర్లు పనిచేసే చోట సరైనభద్రత కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెదిరింపుల ధోరణులు నిర్మూలించాలని వారు కోరుతున్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఏచూరి భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి జెపి నడ్డా, కేరళ సిఎం పినరయ్ విజయన్ తదితరులు

# 15-17 తేదీల్లో ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన

## వేలకోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు శంకుస్థాపన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:**ఒకవైపు హర్యానా, జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూనే ప్రధానిమోడీ ఆదివారం నుంచి మంగళ వారం వరకూ మూడు రాష్ట్రాల్లో పర్యటనకు వెళుతున్నారు. జార్ఖండ్‌లోని టాటానగర్‌లో 660కోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు భూమి పూజ, మరికొన్నింటిని జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే జార్ఖండ్ నుంచే ఆరు వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. గుజరాత్ పర్యటనలోభాగంగా ఎనిమిది వేల కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులకు శంకుస్థాపనలుచేస్తారు. అలాగే ప్రపంచ స్థాయి పునరుత్పత్తి ఇంధన ఇన్వెస్టర్ల సదస్సును ఆయన ప్రారంభిస్తారు. ఈసందర్భంగా గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను కూడా ప్రారంభిస్తారు. మహిళా సంక్షేమానికి ఒడిశా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తున్నారు. అలాగే భువనేశ్వర్‌నుంచే ప్రధానమంత్రి 26 లక్షలమంది ప్రధానిమంత్రి ఆవాస్‌యోజన లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదనపు కుటుంబాల ఎంపికకోసం ఈసందర్భంగా గృహనిర్మాణ శాఖ రూపొందించిన ఆవాస్‌ప్లస్2024 యాప్‌ను కూడా ప్రారంభిస్తారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన లబ్దిదారులతో ముచ్చటిస్తారు. అహ్మదాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టును ప్రారంభించి గిఫ్ట్‌సిటీవరకూ మెట్రోలో ప్రయాణిస్తారు. ఒక్క గుజరాత్‌లోనే ఎనిమిది వేలకోట్ల విలువైన ప్రాజెక్టులుప్రారంభిస్తారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్ జిల్లా హజారిబాగ్ పట్టణంలో కోచింగ్ డిపోకు శకుంస్థానచేయడంతోపాటు మాధుపూర్ బైపాస్ లైన్‌కు శంకుస్థాపనచేస్తారు. గిరిధ్ జైసిధ్ హజారిబాగ్ పట్టణాలమధ్య దూరాన్నిఈ బైపాస్‌లైన్ తగ్గిస్తుంది. గుజరాత్‌లో భుజ్‌నుంచి అహ్మదాబాద్‌కు వందే మెట్రో రైలును ప్రారంభిస్తారు. మొట్టమొదటిసారిగా 20 కోచ్‌ల వందేభారత్‌ను వారణాసినుంచి ఢిల్లీకి ప్రవేశపెడుతున్నారు. ఒడిశాలో కోటిమంది మహిళలకు లబ్దిచేకూరేందుకు వీలుగా మొట్టమొదటిసారి సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తారు. ఈ స్కీం కింద 21ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు ఐదేళ్ల పాటు 50వేల రూపాయలు అందుకుంటారు. రెండు సమాన వాయిదాల్లో పదివేల వంతున ఆతర్వాత అందిస్తారు.అలాగే భువనేశ్వర్‌లోనే 2800 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు భూమి పూజనిర్వహిస్తారు. జాతీయ రహదారులప్రాజెక్టులకు సంబంధించి వెయ్యికోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. 14 రాష్ట్రాలపరిధిలో సుమారు పది లక్షలమంది లబ్దిదారుల పిఎం ఆవాస్‌యోజన పక్కాగృహాల లబ్దిదారుల గృహప్రవేశం వర్చు వల్‌గా ప్రారంభిస్తారు.



# అంతరిక్షం నుంచే ఓటు వేయనున్న సునీతా విలియమ్స్!

**వాషింగ్టన్, సెప్టెంబర్ 14:** బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా అంతరిక్షంలోనే చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ తాజాగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాలో త్వరలోనే జరగబోయే ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఆ ఎన్నికల్లో తాము అంతరిక్షం నుంచే ఓటు హక్కు వినియోగించుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సునీత, విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఐఎస్ఎస్ నుంచే ఓటు వేయాలనుకుంటున్నట్లు వీరిద్దరు తెలిపారు. బ్యాలెట్ కోసం మా అభ్యర్థనను కిందకు పంపించాం. అమెరికా పౌరులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం మా కీలక కర్తవ్యం. మా విధిని నెరవేర్చు కునేందుకు నాసా సహకరిస్తుంది అని విల్‌మోర్ వెల్లడించారు. అనంతరం సునీత మాట్లాడుతూ ఓటు మాబాధ్యత. అంతరిక్షం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎదురుచూస్తున్నా అని ఆనందం వ్యక్తం చేశారు.

# టపాసులతో కేజ్రీవాల్‌కు స్వాగతం

## అభిమానులపై కేసు నమోదు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** మద్యం విధానానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిన్న రాత్రి తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సిఎంకు టపాసులతో స్వాగతం పలికారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. బాణసంచా వినియోగంపై ఢిల్లీలో నిషేధం ఉండటమే ఇందుకు కారణం. తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఢిల్లీ సివిల్ లైన్స్‌లో సిఎం నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు టపాసులు పేల్చారు. దీంతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో భారతీయ న్యాయ సంహిత చట్టం కింద గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు.

# ఏమో.. నా మనసు మారొచ్చేమో!

## కమలాహారిస్‌తో మరో డిబేట్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 14:** అమెరికాలో నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన మొదటి డిబేట్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ హోరాహోరీగా తలపడ్డారు. ఈ క్రమంలో తాను కమలా హారిస్‌తో మరో డిబేట్‌కు సిద్ధంగా లేనని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇంతలోనే ఆయన తన మాట మార్చేశారు. తన మూడ్‌బాగుంటే చర్చలో పాల్గొంటానని వ్యాఖ్యానించారు. కాలిఫోర్నియాలో విలేకరుల సమావేశంలో ఆయన కమలాహారిస్‌తో మరో చర్చకు సిద్ధమేనా అని విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.

# మోడీ పర్యటనవేళ జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ల మోత!



**శ్రీనగర్, సెప్టెంబరు 14:** కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్‌లో మరో నాలుగురోజుల్లో అసెంబ్లీ ఎన్నికలుప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో వరుసగా ఉగ్రవాదులు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలోనే మూడుచోట్ల జరిగిన కాల్పుల ఘటనల్లో ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. మరోవైపు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌లో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జమ్ముకాశ్మీర్ పర్యటనకు ముందు ఈపరిణామాలు చోటుచేసుకోవడంగమనార్హం. బారాముల్లా జిల్లాలోని పట్టాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘావర్గాలనుంచి పక్కాసమాచారం వచ్చింది. దీంతో ఆర్మీ, జమ్ముకాశ్మీర్ పోలీసులు అర్థరాత్రి దాటిన తర్వాత సంయుక్త ఆపరేషన్‌చేపట్టారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుఝామున భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. దీనితో బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు హత మైనట్లు ఆర్మీ నార్తర్న్ కమాండ్ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోంది. అంతకుముందు కతువా జిల్లాలో రైజింగ్‌స్టార్ కార్ప్స్ జమ్ముకాశ్మీర్ పోలీసులు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌ను చేపట్టాయి. సుదీర్ఘంగా కొనసాగిన ఈఎన్‌కౌంటర్‌లో ముందు రోజు రాత్రి ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు కిష్త్‌వార్ జిల్లాలో ఉగ్రవాదులతోజరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. వారిలో ఒకరు జూనియర్‌కమిషన్డ్ అధికారి కావడం గమనార్హం. ఉగ్రవాదుల కదలికలపై అందిన సమాచారంతో యాంటి టెర్రిస్ట్ ఆపరేషన్ చేపట్టగాఈఘటన చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధానిమోడీ శనివారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించారు. దోడా జిల్లాలో జరిగే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే వరస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం గమనార్హం. కిష్త్‌వార్, ఉధంపూర్; పూంఛ్; రాజౌరి జిల్లాల్లో యాంటి టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లుభద్రతా బలగాలు వెల్లడించాయి.

ఈ ప్రాంతాల్లోవరుసగా రెండోరోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారతప్రధాని ఈజిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి. జమ్ము కాశ్మీర్‌లో ఈనెల 18న తొలివిడతపోలింగ్ జరుగుతుంది. చీనాబ్ లోయలోని కిష్త్‌వాడ్ రాంబన్, దోడాతోపాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24స్థానాలకు పోలింగ్‌జరగనుంది.

# అమెరికాలో మన జర్నలిస్టును అవమానించిన కాంగ్రెస్

## ప్రధాని నరేంద్ర మోడీ



**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 14:** అమెరికాలో మన జర్నలిస్టును కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాక్‌స్వాతంత్ర్యానికి సారథులుగా ప్రకటించుకునేవారు ఈ పరిస్థితికి కారణమయ్యారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం జమ్మూకశ్మీర్ పర్యటనలో జర్నలిస్టుపై దాడి గురించి ప్రస్తావిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపి రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఒక జర్నలిస్టుపై దాడి జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. రాహుల్‌గాంధీ బృందం ఆ ఘటనకు పాల్పడినట్లు వాటి సారాంశం. వారు ప్రేమ దుకాణాలు నడుపుతున్నామని ప్రచారం చేసుకుంటుంటారు. కానీ అమెరికాలో మన జర్నలిస్టును అవమానించారు. ఈ ఘటన విదేశీ గడ్డపై మన గౌరవాన్ని తగ్గించింది. రాజ్యాంగం అనే పదం కాంగ్రెస్‌కు సరిపోదు' అని ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎండగట్టారు. వారు కేంద్రంలో అధికారంలోకి రావాలనుకునేది ప్రజలను జైలుకు పంపడానికా? లేక ప్రజల కోసం పనిచేయడానికా? అని ప్రశ్నించారు. తాము ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు వెల్లడించారు. ఎలాంటి ఎజెండా లేనప్పుడు ప్రజలను జైలుకు పంపాలని అనుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఖర్గే 400 అంటూ ప్రచారం చేసిన వారు ఎక్కడికి వెళ్లారు? వారి సీట్లు 240కి పడిపోయాయి. మాకు మరో 20 సీట్లు వచ్చి ఉంటే వారంతా జైలుకు వెళ్లేవారు. వారు జైలుకెళ్లడానికి అర్హులు అని బిజెపిపై విమర్శలు చేశారు. నాలుగు రోజుల్లో తొలివిడత ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో ఈరోజు ప్రధాని మోడీ దోడా జిల్లాలో పర్యటించారు.

వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి అని దుయ్యబట్టారు. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్ 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్‌వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

# వైద్యులపై దాడికి కుట్ర..

## టిఎంసి సంచలన ఆరోపణలు




**కోల్‌కతా, సెప్టెంబర్ 14:** నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడి చేసేందుకు కుట్ర జరుగుతోందని తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. మమతాబెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీసిందుకు కొన్ని విపక్ష శక్తులు యత్నిస్తున్నాయని విమర్శించింది. ఈ ఆరోపణలకు ఒక వీడియో క్లిప్‌ను రుజువుగా చూపింది. ఈనేపథ్యంలో ఆరోగ్యవిభాగం ప్రాంగణం సమీపంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కుట్రతో ప్రమేయం ఉందని అనుమానిస్తోన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించి టిఎంసి ఓ ఆడియో క్లిప్‌ను విడుదల చేసింది. అందులో ఇద్దరు వ్యక్తుల సంభాషణ వినిపించింది. స్వస్థ్ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడికి ప్లాన్ చేసినట్లు అందులో వినిపించింది. దీనిని సుమోటోగా తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్లిప్‌తో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అందులో ఓ సిపిఎం నేత కూడా ఉన్నారు. ఇదిలా ఉంటే స్వస్థ్ భవన్ వద్ద మంగళవారం నుంచి వైద్యులు నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల్లో మెరుగైన భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్ హత్యాచార ఘటన నేపథ్యంలో మెడికల్ సెక్టార్‌లో జరుగుతోన్న అవకతవకల గురించి వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి ఆరోగ్య విభాగంలోని ఉన్నతస్థాయి అధికారులపై వేటు వేయాలని వారు పట్టుబడుతున్నారు. అలాగే బాధితురాలి కుటుంబానికి న్యాయం దక్కాలంటూ వారు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారితో చర్చలు జరిపేందుకు మమతా బెనర్జీ ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే చర్చల విషయంలో ప్రభుత్వం, వైద్యుల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. దీనికి ముగింపు పలికేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని జూనియర్ వైద్యులు కోరారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. పశ్చిమబెంగాల్ జూనియ్ డాక్టర్స్ ఫ్రంట్ తరఫున రాసిన నాలుగు పేజీల లేఖను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డాకు సైతం పంపారు.

# ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్‌కుంభకోణంపై సిట్ ఛార్జిషీట్



**బెంగళూరు, సెప్టెంబరు 14:** జనతాదళ్ సెక్యూలర్ ఎంపిప్రజ్వల్ రేవణ్ణపై సెక్స్ కుంభకోణానికి సంబంధించి దర్యాప్తుచేస్తున్న ప్రత్యేక దర్యాప్తు టీమ్ (సిట్) 1690 పేజీలతో మూడో ఛార్జిషీట్ దాఖలుచేసింది. ఎంపి, ఎమ్మెల్యేల కేసుల విచారణ కోర్టుకు ఛార్జిషీట్‌ను నివేదించిన సిట్ కొన్ని అనూహ్యమైన వివరాలను కూడా పొందుపరిచింది. ఈ నివేదికలో బాధితుల వివరాలను కూడా వెల్లడించింది. లైంగికంగా విపరీతంగా వేధించేవాడని అకృత్యాల సమయంలో మహిళలు నవ్వాలని బెదిరిస్తుండేవాడని, అనేక సార్లు తుపాకిని చూపించి మాపై అత్యాచారాలుచేసినట్లు బాధిత మహిళలు వాంగ్మూలం ఇచ్చినట్లు ఛార్జిషీట్‌లో వివరించింది. 2020 నుంచి 2023 మధ్యకాలంలో రేవణ్ణ ఈ లైంగిక దాడులన్నింటినీ విడియోలు తీసి వాటిపై ఎవరికి చెప్పినా వాటిని సోషల్‌మీడియాలో పోస్టుచేస్తానని బెదిరించేవాడన్నారు. ప్రజ్వల్‌కు ఉన్న హోలేనరిసిపుర నివాసంలోని మూడో అంతస్తు గదిలో ఈ అకృత్యాలు జరిగేవని ప్రతి మహిళపై జరిగే అత్యాచారాన్ని ముందు జాగ్రత్తగా విడియోలు తీసేవాడని మహిళలు తెలిపినట్లు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఈ ఛార్జిషీటులో ఒక ఎమ్మెల్యే సాక్ష్యం కూడా పొందుపరిచారు. ప్రజ్వల్ ఒక బాధితురాలితోజరిగిన వాగ్వాదాన్ని స్వయంగాచూసానని, ఇద్దరూ హాజరయిన ఒక కార్యక్రమంలో ఆమహిళను గెస్టుహౌస్‌కు రావాలని బెదిరించారని, ఆ తర్వాత ఆమెను బెదిరించి లైంగికంగా లోబరుచుకున్నారని ఎమ్మెల్యే వెల్లడించినట్లు ఛార్జిషీట్‌లో సిట్ వెల్లడించింది. తమ దర్యాప్తులో సుమారు 120 సాక్షులను ప్రశ్నించామని, సుదీర్ఘ వాంగ్మూలాలు సేకరించినట్లు వెల్లడించింది.

పదేపదే అత్యాచారంకింద సెక్షన్ 376(2)ఎన్, బెదిరింపులు 506, ఆమోదనీయం కాని లైంగిక వైఖరి 354(ఎ)(1), నేరపూరితంగా ఒత్తిడి లొంగుబాటు 354(బి), 354(సి), ఐటి చట్టం పరిధిలోని పలు సెక్షన్ల కింద కేసులునమోదు చేసినట్లు ఛార్జిషీటులో పొందుపరిచారు. ఇదిలా ఉంటే ప్రజ్వల్‌రేవణ్ణ బెయిల్ పిటిషన్‌పై ఈనెల 19న కర్ణాటక హైకోర్టు విచారణచేయనున్నది.

# ఆధార్ అప్‌డేషన్‌కు మరో మూడునెలలు గడువు పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్‌చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగుస్తున్నవేళ మరోమారు ఈ గడువును పొడిగించారు. ఆధార్ జారీ సంస్థ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) ఒక ప్రకటనచేస్తూ 2024 డిసెంబరు 14వరకూ పెంచుతున్నట్లు తెలిపింది. దీనితో ఆధార్ కార్డులో చిరునామాల మార్పులు చేసుకోవాలనుకునేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకోవచ్చు. ప్రతి పదేళ్లకో సారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్‌చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువుపత్రాలు అందించాలి. ఉచిత సేవలు మై ఆధార్ పోర్టల్‌ద్వారా మాత్రమే లభిస్తాయి. పేరు, పుట్టినతేదీ,చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిసాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో 50 రూపాయలు చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. ముందు ఆధార్ వెబ్‌సైట్‌లో ఆధార్‌నెంబరుతో లాగిన్ అయిన తర్వాత రిజిస్టరు అయిన మొబైల్ నంబరుకు ఒటిపివస్తుంది. ఆ తర్వాత క్లిక్‌చేస్తే వివరాలన్నీ స్క్రీన్‌పైకి వస్తాయి. వివరాల్లో సవరణ ఉంటే చేసుకుని ఉన్న వివరాలను మరోసారి పరిశీలించుకుని నెక్ట్స్‌పై క్లిక్‌చేయాలి. తర్వాత డ్రాప్‌డౌన్ లిస్ట్‌లో డాక్యుమెంట్లు ఎంచుకోవాలి. డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్‌చేసి సబ్మిట్‌పై క్లిక్‌చేయాలి. 14 అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నంబరు వస్తుంది. దీనిద్వారా అప్‌డేట్ స్టేటస్ ఎక్కడివరకూ వచ్చిందో ఎప్పటికప్పుడు చెక్‌చేసుకోవచ్చు.

# అణ్వాయుధాల తయారీ పెంపునకు కిమ్ ఆదేశం

**ప్యాంగాంగ్(ఉ.కొరియా), సెప్టెంబరు 14:** నిత్యం క్షిపణులు శక్తివంతమైన బాంబుల పరీక్షలతో కవ్వించే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ మరోసారి వార్తల్లోకి వచ్చారు. అణ్వాయుధాల తయారీలో కీలకమైన యురేనియం శుద్ధికేంద్రాన్ని సందర్శించి శతృదేశాలపై మరింత ఒత్తిడిపెంచే ప్రయత్నంచేసారు. ఆ కేంద్రానికి కిమ్ వెళ్లిన చిత్రాలను శాస్త్రవేత్తలతో ఆయన మాట్లాడుతున్న దృశ్యాలను ఉత్తరకొరియా అధికారిక మీడియా వెల్లడించింది. అణ్వాయుధాల ఉత్పత్తి కార్యకలాపాలగురించి కిమ్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయుధాల సంఖ్యను భారీగా పెంచడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యురేనియం శుద్ధి కేంద్రం సాంకేతికస ఆమర్థ్యం పట్ల కిమ్ సంతృప్తి వ్యక్తంచేసారని మీడియా సంస్థ వివరించింది. ఈ కేంద్రానికి సంబంధించి చాలా ఏళ్లుగా గోప్యత పాటించిన ఉత్తరకొరియా కొత్తగా ఆచిత్రాలు బయటపడటంపై సర్వత్రా ఆసక్తి పెరిగింది. శుద్ధికేంద్రం సందర్శించిన తర్వాత ఒక రాకెట్ లాంచర్‌ప్రయోగాన్ని కిమ్ వీక్షించారు. అనంతరం ప్రత్యేకదళాలు శిక్షణపొందుతున్న ప్రాంతానికి వెళ్లి వారితోగ్రూప్ ఫోటో దిగారు. ఈ క్రమంలోనే గన్‌చేతపట్టి కాల్పులు జరిపారు. యురేనియం శుద్ధికేంద్రం ఎక్కడ ఉంది. దానివద్దకు కిమ్ ఎప్పుడు వెళ్లారన్న వివరాలు సంస్థ వెల్లడించలేదు.

2010లో యోంగ్‌బ్యోన్‌లోని యురేనియం శుద్ధి కేంద్రాన్ని ఉత్తరకొరియా తొలిసారి బాహ్య ప్రపంచానికి చూపించింది. అప్పట్లో దానిని అమెరికా ప్రతినిధుల బృందం సందర్శించింది. ఇటీవలి కాలంలో యోంగ్‌బ్యోన్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌లో శుద్ధీకరణ సౌకర్యాలను మరింత విస్తరించుకున్నట్లు ఉపగ్రహ చిత్రాల ఆధారంగా తెలుస్తోంది.



### ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా
## 17 నుంచి అక్టోబరు 2వరకు సేవా కార్యక్రమాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా 15 రోజుల పాటు సేవా కార్యాక్రమాలు నిర్వహించాలని నిర్ణయించిందని పార్లమెంటు సభ్యులు డా.లక్ష్మణ్ తెలిపారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సేవా పక్వాడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. సెప్టెంబరు 17న ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేది ఈ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం, ఫోటో ఎగ్జిబిషన్, స్వచ్ఛత అభియాన్, మెగామెంబర్ షిప్, మెగా హెల్త్ క్యాంపు తదితర కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు గంగిడి మనోహర్‌రెడ్డి, జయశ్రీ, అమర్నాథ్, గుండగోని భరత్‌లు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్స్‌లో 2757 మందికి బదలీలు

### అడిషనల్ డైరక్టర్ శ్రీనివాసాచారి

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదలీలు కొనసాగుతున్నాయి. వాస్తవంగా జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా బదలీలకి అవకాశం కల్పించింది. అయితే వాటిలో కొన్ని శాఖల్లో బదలీలను చేయడానికి అవకాశం లేకపోవడంతో ఆ తరువాత కూడా ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకుని బదలీలను చేపడుతున్నారు. అందులో భాగంగానే పాఠశాల విద్యలో పనిచేసే మోడల్ స్కూల్స్‌లోనూ బదలీలను చేపట్టారు. బదలీల ప్రక్రియను ఈ నెల ప్రారంభంలో చేపట్టగా బదలీలకి దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం బదలీ ఆర్డర్లను ఇచ్చారు. మోడల్ స్కూల్స్‌లో మొత్తం 2757 మందికి బదలీలు చేసినట్టు మోడల్ స్కూల్స్‌లో అదనపు డైరక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు. వారిలో 89 మంది ప్రిన్సిపాల్స్ ఉండగా పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్స్(పీజీటీ) 1923 మంది ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టీజీటీ) 745 మందికి బదలీలు చేసినట్టు తెలిపారు. మొత్తం 2757 మందికి బదలీలను చేపట్టినట్టు అడిషనల్ డైరక్టర్ తెలిపారు. బదలీ ఆర్డర్లు పొందిన వారు తగిన సమయంలో కొత్త ప్రాంతంలో చేరాల్సి ఉంది.

## విశేష సేవలందించిన మహావ్యక్తి బూర్గుల

### తొలి సిఎం వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్14:** స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, హైదరాబాద్ స్టేట్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామ కృష్ణా రావు వర్దంతి సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక సందేశర విడుదల చేశారు. నిస్వార్థ నాయ కుడిగా, తెలంగాణ గడ్డపై ప్రజలు ఎన్నుకున్న తొలి ముఖ్యమంత్రిగా విశేష సేవలు అందించిన మహా వ్యక్తి బూర్గుల అని, విలువలతో కూడిన వారి జీవితం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని సిఎం పేర్కొన్నారు. కాగా, బూర్గుల రామ కృష్ణా రావు మార్చి 13,1899 మహబూబ్‌నగర్ జిల్లాల్లో జన్మించారు. ఆయన బాహు భాషావేత్త, స్వాతంత్ర ఉద్యమ నాయకుడు, కవి. రచయిత, న్యాయవాది, హైదరాబాద్ రాష్ట్రానికి ఎన్నికైన తొలి ముఖ్యమంత్రి, రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా కూగా పనిచేసాడు, సెప్టెంబర్ 14,1967లో తుది శ్వాస విడిచారు.

## జగిత్యాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### సిఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్14:** జగిత్యాల అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని ముఖ్యమంత్రి సిఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌తో పాటు సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. జగిత్యాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని సిఎం హామీ ఇచ్చినట్లుగా తెలుస్తుంది.

ఆయన వెంట మాజీ బల్దియా చైర్మన్ గిరి నాగభూషణం, మెట్ట బట్టి ఉన్నారు.

## షబ్బీర్ ఇంటికి నూతన టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ శనివారం ప్రభుత్వసలహాదారు షబ్బీర్ అలీని మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ తన నివాసంకు వచ్చిన మహేష్‌కుమార్‌కు పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. తనను కలిసిన మహేష్‌కుమార్‌ను షబ్బీర్ అలీ మనస్పూర్తిగా అభినందించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు తన సహాయ సహకరాలు అందిస్తానని ఆయనకు



హామిచ్చారు. తెలంగాణ కేంద్రంగా రాహుల్‌ను ప్రధానిచేయడానికి మనం అంతా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ తెలిపారు.

## బిఆర్ఎస్ సర్కస్ ఫీట్లను ప్రజలు గమనిస్తున్నారు

### టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 14 ,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేస్తున్న సర్కస్‌ను ప్రజలు గమనిస్తున్నారని టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో సామమోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధులు నిజాముద్దీన్ రవళిరెడ్డిలతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ హరీష్‌రావుకు పిఎసి చైర్మన్ పదవి దక్కలేదు అనే అక్కసుతో పాడికౌశిక్‌రెడ్డిని రెచ్చగొట్టి చిచ్చుపెట్టారని అన్నారు. కెసిఆర్‌కు చిత్తశుద్ధి వుంటే ముందు హరీష్‌రావును కౌశిక్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని రాంమోహన్‌రెడ్డి సవాల్ చేశారు. కెటిఆర్ అమెరికాలో విలాసాలు చేసి హైదరాబాద్ రాగానే ఆయన నిజంగా ప్రజాప్రతినిధి అయితే తుఫాన్ వరదలతో దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించేవారని ఆయన అన్నారు. కానీ ఆయన కౌశిక్ ఇంటికిపోయి రెచ్చగొట్టే మాటలు మాట్లాడినారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చూపించే విధంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తుందని ఆయన తెలిపారు. ఒక స్వార్థపు కుటుంబం తమ స్వలాభం కోసం విధ్వంసపు రాజకీయాలకు తెరలేపుతోందని ఆయన దుయ్యబట్టారు. మా నాయకుడి సహనాన్ని పరీక్షించొద్దని బిఆర్ఎస్ నేతలకు సలహా ఇచ్చారు. ఇద్దరు ఎమ్మెల్యేల గొడవను ప్రాంతీయ గొడవలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీలో ఉండే గొడవకు కాంగ్రెస్ కు అంటగట్టడానికి యత్నించడం తగదన్నారు.

## కంగనపై కేసు బుక్ చేయకపోతే ధర్నా చేస్తా: విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** కంగనపై కేసు బుక్ చేయపోతే అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు హెచ్చరించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కంగనరనౌత్ రాహుల్‌గాంధీపై చేసిన ఆరోపణలపై అంబర్‌పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాను పోలీసులు ఇంకా స్పందించడంలేదని ఆవేదన చెందారు. పోలీసులు చర్యతీసుకోకపోతే పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేయడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించు కొంటామని ఆయన తెలిపారు. అమిత్‌షాపై ఆరోపణల చేశారని గతంలో కేసులు పెట్టలేదా అమిత్‌షాకు ఒక రూల్ రాహుల్‌గాంధీకి ఒక రూల్ ఉందా అని ఆయన ప్రశ్నించారు. కంగనరనౌత్‌పై కేసుబుక్ చేయాలని చర్యలు తీసుకోవాలని అన్నారు. రేపు అమిత్‌షా ఏదో దేశాన్ని ఉద్దరించినట్లు



సభ పెడుతున్నారు. బిజె పికి ఏం సంబంధంలేకుండా సభ పెడుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ విమోచనోద్య మంలో బిజెపి మాతృసంస్థ ఆర్ఎస్ఎస్, జన సంఘ పాత్రలేదని ఆయన అన్నారు. అప్పుడు మీ పార్టీ కూడా పుట్టలేదని ఆయన అన్నారు. ఇప్పుడు హంగామా చేస్తున్నదని ఆయన ఎకసె క్కాలు చేశారు.

## కౌశిక్‌రెడ్డితో సారీ చెప్పించే బాధ్యత కెటిఆర్‌దే: ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో క్షమాపణ చెప్పించాల్సిన బాధ్యత ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌దే అని కాంగ్రెస్ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మహిళలను కించపరిచిన కౌశిక్‌రెడ్డి ఇంటికి ఏ మొహంపెట్టుకొని వెళ్ళారని మండిపడ్డారు. వెంటనే కౌశిక్‌రెడ్డితో కెటిఆర్ క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. అసలు పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదని సీరియస్ అయ్యారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శిస్తే చూస్తు ఊర్కోవాలా అని ఆయన అడిగారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ నేతల అరాచరికాలు సాగనివ్వబోమని అన్నారు.

# వృత్తికి వన్నె తెచ్చేలా ఇంజినీర్లు పనిచేయాలి

## నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లతో కఠినంగా వ్యవహరించండి

### పంచాయతీరాజ్ డిప్లమా ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర చాలా గొప్పదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఆనకట్టలు, రహదారులు, వంతెనలు నిర్మించి దేశ ప్రగతిని పరుగులు పెట్టించారని తెలిపారు. తమ వృత్తికి వన్నె తెచ్చే విధంగా ఇంజనీర్లు పనిచేయాలన్నారు. ఇంజనీర్లకు వాహనసదుపాయం, పెండింగ్‌లో ఉన్న డిఏ, పిఆర్‌సి, పదోన్నతులు వంటి అంశాలను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేటలో శనివారం జరిగిన పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశానికి ఆమె హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశ మొట్టమెదటి సీవిల్ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తిగా ఇంజనీర్లు అంతా పనిచేయాలన్నారు. ఎన్నో ఆనకట్టలకు కూలీలతో పాటు ఇంజనీర్లు కూడా



రాళ్లేతారని, వారి కృషి ఫలితంగానే ఆహారం సంక్షోభం వంటి ఎన్నో సంక్షోభాలను ఈ దేశం అధిగమించగలిగిందన్నారు. మరీ ముఖ్యంగా సివిల్ ఇంజనీర్లు లేకపోతే మనదేశంలో ఈ స్థాయి అభివృద్ధి జరిగేది కాదన్నారు. నాణ్యతా ప్రమాణాలను పెంచేలా ఇంజనీర్లు పనిచేయాలన్నారు. ఒకప్పుడు 20 సంవత్సరాలు పాటు భద్రంగా ఉండే సిసి రోడ్లు, ఇప్పుడు చిన్నపాటి వర్షానికే దెబ్బతినడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణం, నిర్వహణలో సివిల్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లతో కఠినంగా వ్యవహరించాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా వృత్తి ధర్మాన్ని నిర్వహించాలన్నారు. వర్షాలు వరదల నేపథ్యంలో దెబ్బతిన్న రహదారులను మెరుగుపరిచే విషయంలో ఇంజనీర్లంతా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రోడ్ల మరమత్తులు కోసం అవసరం అయితే అధిక సమయాన్ని కేటాయించేందుకు కూడా సిద్ధపడాలన్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఈఎన్‌సి కనకరత్నంతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిసి కులగణనపై త్వరలో జిల్లాల పర్యటన

### బీసీ కమిషన్‌ను కలిసిన పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో.. రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టనున్నారు. బీసీ కులగణను చేపట్టాలని ఇప్పటికే తెలంగాణ బీసీ కమిషన్ నిర్ణయించిన నేపథ్యంలో శనివారం పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు బీసీ కమిషన్‌తో సమావేశమయ్యారు. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, డిప్యూటీ కమిషనర్ సుధాకర్ తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయానికి వెళ్లి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కులగణనకు రాష్ట్రంలో చేపట్టాల్సిన విధివిధానాలపై సుమారు 2 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. త్వరలోనే కుల గణనకి సంబంధించిన కార్యాచరణను ప్రకటించాలని నిర్ణయించారు.

# 'ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి'

### ఫిరాయింపుల్లో మాస్టర్, డాక్టరేట్ బిఆర్ఎస్‌కే
### బిఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త :** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే కుట్ర జరుగుతున్నదని, ఇటువంటి వాటికి ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని బిసి సంక్షేమ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన చెందారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అధికార పక్షంవారైనా ప్రతిపక్షంవారైనా పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశామన పొన్నం వివరించారు. బిఆర్ఎస్ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రి సలహాఇచ్చారు. పాడి కౌశిక్‌రెడ్డి అరికెపూడి గాంధీని రెచ్చగొట్టారని, అయితే ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు మంచి పద్దతి కాదన్నారు. హైదరాబాద్‌లో ఉన్నవారిపై తాము ఏనాడు వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. కెసిఆర్ ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టారని గుర్తుచేశారు. "బిర్యానీ మాదీ పెండమీది" అని కేసిఆర్ అనలేదా అని ప్రశ్నించారు. ఆంధ్రోళ్లపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాట్లాడిన వీడియోను కెటిఆర్‌కు పంపుతానన్నారు. పదేళ్ళు పరిపాలించిన వారు పదినెలలు కూడా ఓపిక పట్టకపోతే దాన్ని అసహనం అంటారని పేర్కొన్నారు. తాము ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించలేదని, ఫిరాయింపుల్లో మాస్టర్ బిఆర్ఎస్సేనని ఆవిషయంలో డాక్టరేట్ సాధించిందని పొన్నం వ్యంగ్యోక్తి విసిరారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ సభ్యులను చేర్చుకున్నదని గుర్తుచేశారు.



పార్టీకి రాజీనామా కూడా చేయని టిడిపి వ్యక్తికి బిఆర్ఎస్‌లో అనైతికంగా చేర్చుకొని మంత్రి పదవి ఇచ్చిన చరిత్ర ప్రజలు మరువలేదన్నారు. బిఆర్ఎస్, బిజెపి గొంతుకలిపి తమ ప్రభుత్వాన్ని కూలగొడ డామన్న మాట నిజంకాదా అని ప్రశ్నించారు పేదలకోసం పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తుంటే వారిపై బురద జల్లుతున్నారని ఆయన ఆవేదన చెందారు. బిఆర్ఎస్ వాళ్ళు చేస్తే రాజకీయం తాము చేస్తే తప్పా అని పొన్నం ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దళిత వ్యక్తిని సిఎల్‌పి లీడర్ చేస్తే ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీని బలహీనపరిచిందని చివరకు ప్రతిపక్షనాయకుడి హోదాను కూడా దళితనాయకుడికి తీసివేసి దుర్మార్గంగా ప్రవర్తించిన సంఘటనను ఆయన గుర్తుచేసుకొని బాధపడ్డారు. తాము ఏనాడు ప్రతిపక్షాల గొంతును నొక్కలేదని అసెంబ్లీలో వారి వాదన విన్నామని దర్నాచౌక్‌లో ధర్నాలు చేయడానికి అవకాశం ఇచ్చామని ఆయన తెలిపారు. ప్రభుత్వంను అస్థిరపరిస్తే, వ్యక్తిగత విమర్శలుచేస్తే జాగ్రత్త అని మంత్రి ప్రశ్నించారు.

## రేవంత్‌ను విమర్శిస్తే నాలుక కోస్తాం

### బిజెపి డైరెక్షన్‌లో కాంగ్రెస్‌పై కెసిఆర్ వెన్ను పోటు

### కెటిఆర్‌కు జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరిక

గాంధీ, కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ అంతర్గత పంచాయతీ అందులో కాంగ్రెస్‌ను ఎందుకు రెచ్చగొడు తున్నారు, మా నేత రేవంత్ జోలికివచ్చానా, విమర్శించినా నాలుక కోస్తా అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి హెచ్చరించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పదేళ్ళు అధికారం అనుభవించి లోకల్ -నాన్‌లోకల్ కామెంట్లపై మాట్లాడటం ఇప్పుడు ప్రాంతీయవాదం రెచ్చగొట్టడం విడ్డూరం అని ఆయన విమర్శించారు. పార్టీఫిరాయింపులను ప్రోత్సహించి కండువా కప్పే సాంప్రదాయాన్ని తీసుకొచ్చిందే కెసిఆర్ ఆయన అన్నారు. పార్టీ మారినవారికి మంత్రి పదవులు కూడా కట్టబెట్టారని గుర్తుచేసుకున్నారు. పోలీసులు పెండ్లాం పిల్లలను వదిలేసి మండపాల్లో ఉన్నారు.. వినాయక చవివి జరిగే సమయంలో బిఆర్ఎస్ నాయకులు కొట్టుకొంటు వుంటే పోలీసులు వినాయక చవితి ఉత్సవాలు చూడాలా బిఆర్ఎస్ నేతల పంచాయతీని చూసుకోవాలా? అని ఆయన ప్రశ్నించారు. పొలిటికల్ పవర్ పోవడంతో కెటిఆర్ బిఆర్ఎస్ నేతలు ఏమీ అర్థం కావడంలేదని అందుకే కెసిఆర్ ఫ్యామిలీ రోడ్లపైపడి దూకుతున్నదని అన్నారు. ఆంధ్ర ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకొన్నది మీరే చేపల పులుసు తిన్నది మీరే ఆంధ్రోళ్ళకు టికెట్లు ఇచ్చింది మీరే పవర్‌పోయాక కల్లుతాగిన కోతిలెక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. కెసిఆర్ సిఎం అయ్యాక రాజకీయాల్లో ఎథిక్స్ పోయాయి. కెసిఆర్ బిజెపి డైరెక్షన్‌లో కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచారు. కెసిఆర్ తాతలు విజయనగరం నుంచి వచ్చారని అందుకే కెటిఆర్‌కు ఆంధ్రబాష వచ్చిందని ఆయన అన్నారు. హరీష్‌రావును ఎలుగుబంటి కరిచింది అందుకే బుర్రపనిచేయడంలేదు అని అన్నారు. కౌశిక్‌కు ఉత్తమ్‌కు ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. రేవంత్‌కు కౌశిక్‌పై క్లారిటీ తో ఉన్నారు అని ఆయన అన్నారు. రెండురోజులు టివిల్లో ఎంటర్టైన్మెంట్ ఇచ్చారు అని ఆయన అన్నారు.

# అత్తింటి ఆస్తి కోసం బావమరిదిని హత్య చేసిన బావ

### ఆన్‌లైన్ కోడి పందాలకు బానిసగా మారి.. కోట్లు నష్టపోయిన బావ

### గచ్చిబౌలిలో ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన

**గచ్చిబౌలి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో కోడి పందాలకు బానిసగా మా రిన ఓ వ్యక్తి కోట్లు పోగొట్టుకొని నష్టపోయాడు. తన నష్టాలను పూడ్చుకు నేందుకు అత్తింటి ఆస్థిపై కన్నేసి సొంత బావమరిదినే హత్య చేయించిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మాదాపూర్ ఏసిపి శ్రీకాంత్, గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ తెలిపిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా కావలిలోని జనతాపేటకు చెందిన మద్దసాని ప్రకాశం వ్యాపారవేత్త. కావలిలో బంగారు ఆభరణాల దుకాణం నిర్వహిస్తున్న ప్రకాశంకు ఓ కుమార్తె అమూల్య, కుమారుడు ముద్దసాని యశ్వంత్(25)లు ఉన్నారు. 2017లో కుమార్తె అమూల్య వివాహం నెల్లూరు జిల్లా ఆగ్రహారంకు చెందిన గోగుల శ్రీకాంత్‌కు ఇచ్చి జరిపించాడు. శ్రీకాంత్ హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి రాఘవేంద్రకాలనీలో నివాసం ఉంటూ గచ్చిబౌలి ప్రాంతంలో బాలాజీ వర్కింగ్ మెన్స్ హాస్టల్ నిర్వహి స్తున్నాడు. కాగా బిటెక్ పూర్తి చేసిన యశ్వంత్ సైతం ఉద్యోగం కోసం నగరానికి వచ్చి తన సోదరి, బావల వద్ద నివాసం ఉంటున్నాడు. శ్రీకాంత్ గత కొంత కాలంగా ఆన్‌లైన్‌లో కోళ్ల పందాలు ఆడడం ప్రారంభించాడు. రోజుకు 2నుంచి 3లక్షల పరిధిలో ఖర్చు చేస్తుండడం, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు,



మృతుడు యశ్వంత్(ఫైల్)



నిందితుడు శ్రీకాంత్

ఆన్‌లైన్ కోళ్ల పందాలతో భారిగా నష్టపోయాడు. దాదాపు 4కోట్ల రూపాయలు అప్పులు కావడం, అప్పు ఇచ్చిన వారు డబ్బుల కోసం శ్రీకాంత్ మీద ఒత్తిడి తీసుకువస్తున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన శ్రీకాంత్ చూపు అత్తింటి ఆస్థుల మీద పడింది. అదే సమయంలో శ్రీకాంత్ భార్య అమూల్య ప్రసవం, అనారోగ్య సమస్యలతో గత సంవత్సర కాలంగా కావలిలోని తల్లిదండ్రుల వద్దే ఉంటుండడంతో బావమరిది యశ్వంత్‌ను తీసుకు వచ్చి హాస్టల్‌లోని ఓ గదిలో ఉంచాడు. యశ్వంత్‌ను హత్య చేయాలని పథకం వేసిన శ్రీకాంత్ ఇందుకోసం హాస్టల్‌లో వంటమనిషిగా పనిచేస్తున్న కర్ణాటక రాష్ట్రం కరావర్ జిల్లాకు చెందిన పులిశ్రమానే ఆనంద్(35)కు విషయం చెప్పాడు. తన బావమరిదిని హత్య చేస్తే 10లక్షల సుపారి ఇసానని బేరం కుదుర్చుకున్నాడు. ఆనంద్ తన స్నేహితుడు అంబటి వెంకటేష్(23)ను కలుపుకొని హత్య చేయాలని నిర్ణయించు కున్నాడు. ముగ్గురు కలిసి యశ్వంత్‌ను హత్య చేసి ఆత్మ హత్యగా చిత్రీకరించాలని పథకం వేశారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 2వ తేదీన అర్థరాత్రి హాస్టల్ సిసి కెమెరాలను పని చేయకుండా చేసి రాత్రి 1.30గంటల ప్రాంతంలో నిద్రలో ఉన్న యశ్వంత్ మెడకు ఉరిబిగించి హత్య చేశారు. అనంతరం చున్నీతో ఫ్యాన్‌కు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. అనంతరం శ్రీకాంత్ తన అత్తింటి వారికి ఫోన్ చేసి యశ్వంత్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని నమ్మించాడు. కాగా యశ్వంత్ శరీరం మీద ఉన్న గాయాలు, ఆత్మహత్య చేసుకున్నట్లు లేకపోవడంతో బంధువులకు అనుమానం వచ్చింది. ఇదే విషయాన్ని మృతుడి తల్లిదండ్రు లకు చెప్పడంతో వారు 10వ తేదీన హైదరా బాద్‌కు వచ్చి హాస్టల్‌లో విచారించారు. హాస్టల్‌లో సిసి కెమెరాలు పనిచేయకపోవడంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు హాస్టల్ దారిలో ఉన్న సిసి కెమెరాలను పరిశీలించి, శ్రీకాంత్ మీద అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించ చగా, హత్య విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో శ్రీకాంత్ చేత సుపారీ గ్యాంగ్ ఆనంద్, వెంకటేష్‌లకు ఫోన్ చేయించి వారిని సైతం అదుపులోకి తీసుకున్నారు. పోలీసు విచారణలో ముగ్గురు నేరస్తులు హత్య విషయాన్ని వెల్లడించడంతో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి యశ్వంత్ మృత దేహాన్ని తరలించేందుకు ఉపయోగించిన కారును, 90వేల నగదు, 4సెల్‌ఫోన్లు, హత్యకు ఉపయోగించిన చున్నీని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రంలో కులగణన చేపట్టాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్) సెప్టెంబరు 14 ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా, హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తక్షణమే రాష్ట్రంలో కులగణన చేపట్టాలని, స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర బ్యాప్తంగా బంద్ చేపడతామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలతోపాటు బిసిలు కూడా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమగ్ర కులగణనపై షెడ్యూల్డ్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ 'అఖిల పక్షాల- సంఘాల సమావేశం' లో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పెంచిన రిజర్వేషన్ల రక్షణకై తమిళనాడు తరహాలో షెడ్యూలు (9)లో పొందుపరచడానికి అవసర మైన రాజకీయ కార్యాచరణను రూపొందిం చాలని ఆర్. కృష్ణయ్య కోరారు. రాజ్యసభ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశవ్యా ప్తంగా రాష్ట్రాల వారిగా కులగణన జరపా లని, కోర్టు తీర్పు ప్రకారం తక్షణమే కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

## వక్ఫ్ సవరణ చట్టం ఎవరికి వ్యతిరేకం కాదు

### జెపిసి సభ్యురాలు, ఎంపి డికె అరుణ

**బోడుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** వక్ఫ్ సవ రణ చట్టం ముస్లింలకు వ్యతిరేకమని చేసే ప్రచా రంలో ఎంతమాత్రం నిజం లేదని జాయింట్ పార్టీ మెంటరీ కమిటీ సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ పేర్కొన్నారు. బోడుప్పల్‌లోని సుమారు ఆరువేల కుటుంబాల వక్ఫ్ బోర్డు బాధితుల గోడును వినడానికి శనివారం బోడుప్పల్‌కు స్థానిక ఎంపి ఈటెల రాజేందర్‌తో పాటు వచ్చారు. ఈ సందర్బంగా బోడుప్పల్ నగర బిజెపి అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనేక మంది బాధితులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. గత 2018వ సంవత్సరంలో హఠాత్తుగా వక్ఫ్ బోర్డు స్థలమని పేర్కొంటూ బోడుప్పల్‌లో సుమారు ఆరువేల ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుండి ఇల్లు ఉన్నా లేనివారిగానే



డికె అరుణకు వినతి ప్రతం అందజేస్తున్న బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, తదితరులు

మిగిలిపోయామని పేర్కొన్నారు. పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు, ఆరోగ్య సమస్యల కోసం ఈ ఆస్తిని ఉపయోగించుకోలేక క్షోభ అనుభవిస్తున్నామని తెలిపారు. అనంతరం అరుణ మాట్లాడుతూ 1954వ సంవత్సరంలో వక్ఫ చట్టాన్ని తెచ్చారని, 1995లో ఆ చట్టానికి పలు సమరణలు చేశారని తెలిపారు. 2013లో వక్ఫ్ బోర్డుకు అసంబద్ధమైన అధికారాలను కట్టబెట్టారని తెలిపారు. అప్పటి నుండి వక్ఫ్ బోర్డు బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు.

## సమ్మిరెడ్డి మరణం కాంగ్రెస్‌కు తీరని లోటు

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్,మంత్రి పొన్నం, బల్మూరి వెంకట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి మృతితో కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటు ఏర్పడింని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, బిసి సంక్షేమం, ట్రాన్స్‌పోర్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వేర్వేరు ప్రకటనలో సంతాపం వ్యక్తంచేశారు. మహేష్‌కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనారు. తుమ్మేటి సమ్మిరెడ్డి మూడు దశాబ్దాలుగా విద్యార్థి దశనుంచి ప్రజల సేవకోసం పనిచేశారని కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేయడానికి ఆయన తీవ్రంగా కృషిచేశారని తెలిపారు. సమ్మిరెడ్డి కొడుకుతో మహేష్‌కుమార్ మాట్లాడుతూ కుటుంబపెద్ద మరణంతో ఏర్పడిన తీర్చలేని నష్టాన్ని భరించేందుకు సర్వశక్తివంతుడైన దేవుడు మీకు మనోధైర్యం ఇవ్వాలని, ఆయన ఆత్మకూడా శాంతించాలని సంతాప సందేశంలో తెలిపారు. తుమ్మేటి సమ్మిరెడ్డి కమలాపూర్, హుజురాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ఎంతగానో కృషి చేశారని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పొన్నం ప్రభాకర్ అన్నారు.



సమ్మిరెడ్డి(ఫైల్)

జమ్మికుంట మార్కెట్ కమిటీచైర్మన్‌గా మీడి యా కమటి చైర్మన్‌గా వివిధ పదవులు ఆయన నిర్వహించారు ఆయన ఆకస్మిక మరణం బాధిస్తున్నది ఆయన ఆత్మక శాంతి చేకూరాలని అన్నారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ నుంచి కాంగ్రెస్ భావాజాలంతో రాజకీయాలు చేశారని ఇలాంటి గడ్డుపరిస్థితులను ఎదుర్కొ నేందుకు వారికి సర్వశక్తివంతుడైన దేవుడు సమ్మిరెడ్డి కుటుంబసభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ ప్రజలపై కక్షగట్టిన రేవంత్

## తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయి: కెటిఆర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ దుష్ట సాంప్రదాయానికి తెరలేపుతున్నాడని, తప్పకుండా ఇది రేవంత్‌రెడ్డిని దహించి వేస్తుందని, అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటి.రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యేల మీద దాడులకు పాల్పడుతున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నగర ప్రజల మీద కక్షగట్టారని, అందుకే హైడ్రా పేరుతో డ్రామాలు అడుతున్నారన్నారు. కొండాపూర్‌లోని బిఆర్‌ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసాన్ని మాజీమంత్రి కెటిఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి ఇంటి మీద జరిగిన దాడి వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు కౌశిక్‌రెడ్డిని పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, అభివృద్ధి పనులపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నాడని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన తొత్తులు ఎమ్మెల్యేల మీద దాడులకు పాల్పడుతున్నారన్నారు. పది మంది


కౌశిక్‌రెడ్డి నివాసం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్ తదితరులు

బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రే కండువాలు కప్పాడని, ఈ విషయాన్ని సొంత మీడియా సంస్థల్లో ప్రచారాలు చేసుకున్నారన్నారు. కానీ హైకోర్టు తీర్పు తరువాత పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల మీద చర్యలు తప్పవని తెలిసి స్వరం మార్చి కొత్త డ్రామాలకు తెరలేపారని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల మీద స్పీకర్ చర్యలు తీసుకోకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల మీద చర్యలు తీసుకోవాలని డిస్క్వాలిఫికేషన్ పిటిషన్ మీద మొదట సంతకాలు చేసింది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కెపి వివేకానందలు అని అన్నారు. ముగ్గురి మీద తీర్పు వచ్చిన తరువాత కౌశిక్ రెడ్డి మాట్లాడాడని, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు దమ్ముంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలన్నారని అన్నారు. కౌశిక్‌రెడ్డి హైకోర్టు తీర్పు తరువాత మాట్లాడాడని, కానీ ఆనాడు పార్టీ మారిన ఎమ్మెల్యేల గురించి రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడాడో గుర్తు చేసుకోవాలని, పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలని, వారి ఇళ్ల ముందు చావుడప్పు కొట్టాలని పిలుపునిచ్చిన చరిత్ర రేవంత్‌రెడ్డిదని అన్నారు. పార్టీ మారిన అని బాహాటంగా ప్రకటించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని పిఏసి చైర్మన్‌ను చేశారన్నారు. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి పార్టీ మారానని చెప్పిన ఎమ్మెల్యే గాంధీ నేడు పదవి పోతుందని తాను పార్టీ మారలేదని కొత్తరాగం ఎత్తుకున్నాడన్నారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన తమ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మీద దాడి చేశారని, గేటెడ్ కమ్యూనిటీ గేట్లు బద్దలు కొట్టి ఫ్యాక్షన్ తరహా చర్యలకు పాల్పడుతున్నా పోలీసులు కళ్లప్పగించి చూస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున ఈ విధమైన గుండాగిరి జరుగుతుంటే శాంతి భద్రతలను పట్టించుకోనే సోయి ముఖ్యమంత్రికి లేదని, తెలంగాణ రాష్ట్రంలో హోంమంత్రి, ముఖ్యమంత్రి ఉన్నారా అని ప్రశ్నించారు. ఓ ఎమ్మెల్యే ఇంటి మీదకు గుండాలను ఇచ్చి పంపించిన చరిత్రహీన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి నిలుస్తాడన్నారు. గత పదేళ్లలో ఎప్పుడు ప్రాంతీయ విభేదాలు రాలేదని, అభివృద్ధి, సంక్షేమం మీదే దృష్టి సారించామన్నారు. కానీ నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజాక్షేత్రంలోనే ఎండగడుతామని అన్నారు. పదేళ్లుగా హైదరా బాద్ ఎంతో ప్రశాంతంగా ఉందని, దాన్ని గమనించి నగర ప్రజలు పూర్తిగా బిఆర్‌ఎస్ పక్షానే నిలబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్

# జమ్ముకాశ్మీర్ అభివృద్ధిని దెబ్బతీసిన వారసత్వ రాజకీయాలు

### జమ్ములో తొలి ఎన్నికల ప్రచారసభలో ప్రధానిమోడీ

**జమ్ము, సెప్టెంబరు 14:** వారసత్వ రాజకీయాలే జమ్ముకాశ్మీర్ అభివృద్ధిని దెబ్బతీసాయని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఈ తరహా పార్టీలు ఈప్రాంతంలో అభివృద్ధికి విఘాతం కలిగించాయని విమర్శించారు. ఇకపై జమ్ముకాశ్మీర్‌లో అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆరోజులు పోయాయయని చెప్పారు. బిజెపి కార్యకర్తల అవిరళ కృషికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికలు జమ్ముకాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని, స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి మన జమ్ముకాశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగాచేసుకున్నాయన్నారు. ఆ తర్వాత ఈప్రాంతాన్ని పరివార వాదులు అంటే వంశపారంపర్య పాలకులు వంచనచేయడం ఆరంభించారని ఆరోపించారు. మీరు విశ్వసించిన రాజకీయ పార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదని, వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారని అన్నారు.జ జమ్ముకాశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడిందని, ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి వేడుక చూసాయని ఎద్దేవాచేసారు. 2000వ సంవత్సరంనుంచి ఇక్కడ పంచాయితీ ఎన్నికలు జరగలేదని మీకు తెలిసిందేనని, కొత్త నాయకులకు అవకాశమే ఇవ్వలేదని, అందుకే కొత్తనాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని ప్రయత్నించామన్నారు. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్ని కలు జరిగాయని, ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి చేర్చడమేఈ ఎన్నికల అసలు లక్ష్యమన్నారు. ఈ ప్రాంతంలో నిరంతరం అప్రకటిత కర్ఫ్యూలు ఉండేవని, లాల్‌చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారని, కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగాపనిచేసిన వ్యక్తికూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. ఇపుడు ఆరోజులు ముగిసాయని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వంప్రకటించిన అభివృద్ధికార్యక్రమాలను



వివరిస్తూ ఎన్నికల హామీలు కూడా ప్రకటించారు. ఈఎన్నికలతో జమ్ముకాశ్మీర్‌ప్రజల అన్ని హక్కులను భర్తీచేసేందుకు కర్తవ్యబద్ధతతో పనిచేస్తామన్నారు. ప్రధానిమోడీ మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికల ర్యాలీలో పాల్గొని కేడర్‌లో చైతన్యం నింపారు. ఈ ఎన్నికలు జమ్ముకాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయిస్తాయన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి గత పాలకులు యువతను నిర్లక్ష్యం చేసారన్నారు. ఇపుడు జమ్ములో ఉగ్రవాదం కొన ఊపిరితో ఉందని అన్నారు. ఇటీవలే కొత్త స్కూళ్లు, కళాశాలలు, దోడాలో వైద్యకళాశాలనుప్రారంభించామన్నారు. ఈప్రాంతంలోనియువతకు విద్యావకాశాలను పెంపొందించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మోడీ చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాతనుంచే జమ్ముకాశ్మీర్ విదేశీ శక్తులు, వంశపారంపర్య రాజకీయాలకు వేదికగా మారిపోయిందని, ఈ సుందరప్రాంతం అంతా విచ్ఛిన్నకర రాజకీయాలతో నలిగిపోయిందన్నారు. ఈ అనువంశిక పాలకులు తమతమ పిల్లలను మాత్రమే ఎదగాలనికోరుకున్నారని, కొత్తనాయకత్వాన్ని రానీయలేదని ఆరోపించారు. అందుకే తాము కొత్తనాయకత్వంతో జమ్ముకశ్మీర్ భవిష్యత్తును అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లాలని నిశ్చయించినట్లు మోడీ చెప్పారు. 2014లో తాము అధికారంలోకి వచ్చినప్పటినుం చేయువ నాయకత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేసామన్నారు.

# నిమజ్జనం సందర్భంగా పోలీసు ఉన్నతాధికారుల నగర పర్యటన

## బాలాపూర్ నుంచి హుస్సేన్ సాగర్ వరకు 19 కి.మీ మేర ఉద్రిక్త ప్రాంతాల పరిశీలన


శనివారం నగరంలో పర్యటిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి అధికారులు

**పంజగుట్ట,సెప్టెంబర్ 14ప్రభాతవార్త:**గణేష్ విగ్రహాల తుది ఘట్టానికి సమయం దగ్గర పడడంతో ఆ మహత్తర కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా హైదరాబాద్ నగర పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ,హెచ్ఎండీ, ఆర్అండ్‌బీ, ట్రాన్స్‌కో, వాటర్‌వర్క్స్ అధికారులతో కలసి శనివారం నిమజ్జన రూట్లను తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, నగర పోలీసు కమీషనర్ సివిఆనంద్, జీహెచ్ఎంసీ కమీషనర్ అమ్రాపాలి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కూడిన ఉన్నత స్థాయి అధికారుల బృందం బాలాపూర్ గణేష్ ఆలయం నుండి నిమజ్జన ఊరేగింపు జరిగే ముఖ్య ప్రాంతాలలో పర్యటించారు.

ఈ పర్యటనలో ఎక్కడెక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎక్కడ ట్రాఫిక్ పూర్తిగా జామ్ అవుతుంది..ట్రాఫిక్ జామ్ కాకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలి..దాంతో పాటు నిమజ్జనానికి తరలివెళ్ళే వాహనాలు సజావుగా హుసేన్‌సాగర తీరానికి వెళ్ళేలా పర్తి స్థాయిలో ఉన్నతస్థాయి అధికారుల బృందం వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. బాలాపూర్ నుండి హుసేన్ సాగర్ వరకు ఉన్న 19 కిలోమీటర్ల మార్గంలో చంద్రాయణగుట్ట, ఫలక్‌నామా, చార్మినార్, నయాపూల్, ఎంజే మార్కెట్, తెలుగుతల్లి ఫ్లైఓర్ వంటి కీలక ప్రదేశాలున్నాయి. ఈ సందర్భంగా డీజీపీ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ నిమజ్జన ఊరేగింపు సజావుగా, వేగంగా కదలేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు సమన్వయంతో దృష్టిపెట్టా లని కోరారు.నగర సీపీ సివి ఆనంద్ మాట్లాడుతూ వివిధ మండపాలనుండి విగ్రహాలను సకాలంలో తరలించేలా అధికారులు నిర్వాహకులతో ముందుగానే చర్చించి అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు. విగ్రహాల ఎత్తు, రూట్‌లో ఉన్న జంక్షన్‌ల వద్ద క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హైదరాబాద్ సిటీ పోలీసులతో పాటు బయట నుంచి కూడా ప్రత్యేకంగా పోలీసులను రప్పించడం జరిగిందన్నారు. ఊరేగింపులో భాగంగా వివిధ రహదారులు సాధారణ ట్రాఫిక్ కోసం మూసివేయబడతాయన్నారు. భహాుళ క్విక్ రెస్పాన్స్ టీంలు, డాగ్‌స్క్వాడ్, యాంటీ చైన్ స్నాచింగ్ టీంలు,షీ టీంలను కూడా మోహరించనున్నారని అధికారులు తెలిపారు. పూర్తి స్థాయిలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో కూడిన జాయింట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 17 వ తేదీ తెల్లవారు జామునుంచే పనిచేస్తుందని తెలిపారు. ఈ యేడాది గణేష్ నిమజ్జనం, విగ్రహాల ఊరేగింపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

# దివ్యాంగుల ఇల్లు కూల్చివేయడం అన్యాయం...

### పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయడంలో నిర్లక్ష్యం

### త్వరలో పార్టీ ప్రజాప్రతినిధులతో ప్రాజెక్టుల సందర్శన...

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** పాలమూరు పట్టణ పరిధిలో దివ్యాంగుల ఇండ్లను కూల్చివేయడం అన్యాయమని, వారిని ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లలో సర్దుబాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 2007లో పాలమూరు పట్టణ సమీపంలో దివ్యాంగులకు పక్క ఇళ్ల నిర్మాణాలకు పట్టాలు ఇచ్చారని, అదే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగుల ఇండ్లను కూల్చివేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి పాలమూరు ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహించవద్దని ఆరోపించారు. 95శాతం పాలమూరు ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ హయంలోనే పూర్తైందని, కేవలం 5 శాతం నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయకపోవడం సరైన నిర్ణయం, సరైన విధానం కాదన్నారు. కొడంగల్ ప్రాంతంలో ఎత్తిపోతల ప్రాజెక్టులను నిర్మించాలనుకున్న సీఎం గతంలో మెగా కంపెనీ వద్దని చెప్పి అదే కంపెఈనిక పనులు అప్పగించడం ఎంత వరకు సమంజ సమని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా మెగా కంపెనీని బ్లాక్ లిస్ట్ జాబితాలోకి చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రాజెక్టు పనులు దాదాపుగా పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఆ మేరకు బీఆర్ఎస్‌కు చెందిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి త్వరలో ప్రాజెక్టుల సందర్శన చేపడుతామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని పరామర్శించిన కేటీఆర్...**

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పరామర్శించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతలక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని లక్ష్మారెడ్డి స్వగ్రామమైన ఆవంచకు కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పరామర్శించి శ్వేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతకు ముందు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష్మారెడ్డిని పరామర్శించి శ్వేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బర్లు,గొర్రెలతోపాటు పాల ఉత్పత్తిలోనూ బిఆర్‌ఎస్ దోపిడీ

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపణలు


### మదర్ డెయిరీ చైర్మన్‌గా మధుసూధన్ ఎన్నిక

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** బర్లు,గొర్రెలతో పాటు పాల ఉత్పత్తితోనూ బిఆర్‌ఎస్ దోపిడి చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీశ్‌రావు బినామీ అని, ఆ పేరుతో ఆయన చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ఆరోపించారు. నల్లగొండ,రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డెయిరీ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో పాలకవర్గం కాంగ్రెస్ హస్తగతం అయింది. చైర్మన్‌గా గుడిపాటి మధుసూధన్‌రెడ్డి ఎన్నికయ్యారు. మదర్ డెయిరీలో ఖాళీ అయిన 6 డైరక్టర్ల స్థానాల ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గెలుపొందారు. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న 9 మంది పాలకవర్గ సభ్యులు, కొత్తగా ఎన్నికైన 6 గురు సభ్యులతో శనివారం మదర్ డెయిరీ కార్యాలయంలో ఎన్నికల అధికారి వెంకటరెడ్డి సమక్షంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మధుసూదన్ రెడ్డిని డైరక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మదర్ డైరీ చైర్మన్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సర్టిఫికేట్లు అందజేస్తూ అభినందించారు, ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలు,సర్కార్ స్కూళ్లు,హాస్టళ్లు,హాస్పిటళ్లకు మదర్ డైరీ పాలు సరఫరా చేయాలని మంత్రి ఆదేశాలిచ్చారు. యాదరిగుట్ట, వేములవాడ దేవస్థానాలకు లడ్డూల తయారీకి మదర్ డైరీ నుంచి నెయ్యి తరలింపును వెంటనే ప్రారంభించాలని మంత్రి కొండా సురేఖను కోరారు. ఇలా చేయడం ద్వారా రూ.60 కోట్ల అప్పులో ఉన్న మదర్ డైరీ అప్పును త్వరగా తీర్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో జారీచేసిన పాత జీవోను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

## సిఎం సహాయ నిధికి దివిస్ ల్యాబోరేటరీస్ సీఈవో డాక్టర్ కిరణ్ రూ.5కోట్ల విరాళం అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్14:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5కోట్లు విరాళంగా దివిస్ ల్యాబోరేటరీస్ అందిం చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి దివిస్ ల్యాబోరేటరీస్ సీఈవో డాక్టర్ కిరణ్ చెక్‌ను అందజేశారు.

# ఆ ఇద్దరూ జీవించే హక్కులు కాలరాస్తున్నారు: పోప్ ఫ్రాన్సిస్



**రోమ్, సెప్టెంబర్14:** అమెరికాలో నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ నుంచి కమలాహారిస్, రిపబ్లికన్ పార్టీ నుంచి డొనాల్డ్ ట్రంప్‌లు ఎన్నికల బరిలో ఉన్నారు. అయితే అక్రమ వలసదారులకు వ్యతిరేకంగా ట్రంప్, అబార్షన్ హక్కులకు మద్దతుగా కమలహారిస్ ఇస్తున్న హామీలపై ఆయన మండిపడ్డారు. 12 రోజుల ఆసియా పర్యటనను ముగించుకుని తిరిగి రోమ్‌కు వస్తున్న ఆయన విమానంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ శరణార్థుల పథకాలను వ్యతిరేకిస్తున్నారు. కమలా హారిస్ పిల్లలను చంపేందుకు మద్దతిస్తున్నారు. రెండు చెడ్డ హామీలలో తక్కువ చెడు స్థాయి ఉన్నదాన్ని ఎంచుకోవాలి. అది నాకు తెలియదు. వారు ఇద్దరూ జీవించే హక్కులను కాలరాస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ తమ మనస్సాక్షి ప్రకారం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇక, అధ్యక్ష బరిలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని హామీ ఇవ్వగా కమలాహారిస్ అబార్షన్ హక్కులకు మద్దతుగా నిలిచారు.

# అనుభవంతోనే వృత్తి నైపుణ్యం సాధ్యం

### ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ టి.రవిశంకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** ఏరంగంలోనైనా డిగ్రీలతోనే విద్యార్థులు నిపుణులు కాలేరని ,తాము ఎంచుకున్న రంగంలోని విషయాలను ఆధ్యయనం చేయడం, పరస్పరం చర్చలు, అనుభవంతోనే సాధ్యమవుతుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) డిప్యూటీ గవర్నర్ టి.రబి శంకర్ అన్నారు. ఇన్సూరెన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్ అంత సులభమైన విషయాలు కావని ,ఈవృత్తిపట్ల విశ్వాసం, నిర్వాహణలో నిబద్దత, అకింతభావం వారి ఎదుగులకు దోహదపడతాయన్నారు. ఐడిఆర్‌డిఏఐ, తెలంగాణ ప్రభుత్వం సంయుక్త సౌజన్యంతో కొనసాగుతున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ (ఐఐఆర్ఎం) సాత్నకోత్సవం శనివారం గచ్చిబౌలిలో ఘనంగా జరిగింది. దీనికి రభిశంకర్ ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులకు బంగారు పథకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో వృత్తిలో సమస్యలు ఎదుర్కొవడం కళాశాలల్లో పాఠ్యాంశాలను విని నేర్చుకుని పరీక్షలు రాసి ఉత్తీర్ణులైనంత సులభం కాదన్నారు. ఎంత ఎక్కువ పనిచేస్తే అంత అనుభవాన్ని సాధించడానికి వీలవుతుందన్నారు. పంట పండించిన రైతులకు మార్కెట్‌లో ఉత్పత్తులకు తగ్గట్లుగా గిట్టుబాటు ధర రాదని అయినా వారు సాగు చేస్తూనే ఉంటారన్నారు. ఇంక క్లిష్టమైన సమస్యను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు ఆయన ఉదహరించారు. భీమారంగంలో పనిచేసేవారు కేవలం తమ లాభాల కోసమే కాకుండా వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సరికొత్త స్కీంను రూపొందించడానికి ఆలోచనలు చేయాలని సూచించారు. డైరెక్టర్ ఎ.దాస్ మాట్లాడుతూ భీమారంగంలో 2030 నాటికి 25వేల మంది నిపుణుల అవసరం ఉంటుందని అంచనా వేశారు. ఈకార్యక్రమంలో ఐఐఆర్ఎం డైరెక్టర్ రాజ్‌కుమార్ సిన్హా, ఆర్‌బిఐ రీజినల్ డైరెక్టర్ కమల్ పట్నాయక్, సభ్యులు, బిఐసి పట్నాయక్, సత్యజిత్ ప్రతిపాఠి, ఎస్‌బిఐ లైఫ్ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ అభిషేక్ ఖర మంజుదార్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడతున్న రవిశంకర్ తదితరులు

# రూ.2.01 లక్షలకోట్ల జీఎస్టీ ఎగవేత..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** పన్ను ఎగవేతలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం ఎంత కార్యాచరణ అమలుచేస్తున్నా మోసాలు మాత్రం ఎక్కడా ఆగడంలేదు. ఏదో ఒక రూపంలో కొందరు అక్రమార్కులు ఎగవేతలకు పాల్పడుతూనే ఉన్నారు. ఒక్క 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6084 కేసుల్లో సుమారు 2.01 లక్షలకోట్లు విలువైన జీఎస్టీని ఎగవేసినట్లు డైరెక్టరేట్‌జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) వెల్లడించింది. సేవల విభాగంలో ముఖ్యంగా ఆన్‌లైన్ గేమింగ్, బిఎఫ్ఎస్ఐలతపాటు ఇనుము, రాగి, తుక్కు వంటి ఖనిజాల విషయంలో పన్ను ఎగవేతకు ఆస్కారం ఉంటోందని డిజిజిఐ వార్షిక నివేదికను వెలువరించింది. 2022-2023 ఆర్థికసంవత్సరం 4872 కేసుల్లో 1.01 లక్షలకోట్లు ఎగవేతలను డిజిజిఐ గుర్తించింది. ఆ మొత్తం 2023-24 సంవత్సరంలో రూ.2.01 లక్షలకు పెరిగింది. ఈ మొత్తంలో 26,605 కోట్లు స్వచ్ఛందంగా వసూలయిందని డిజిజిఐ వివరించింది. 2022-23లో ఈ మొత్తం 20,713 కోట్లుగా ఉంటే మొత్తం ఎగవేతల్లో పూర్తిగా పన్నులు చెల్లించకపోవడానికి సంబంధించిన కేసులు 46శాతంగా ఉన్నాయి. 20శాతం నకిలీ ఇన్‌పుట్‌ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవి ఉన్నట్లు తేలింది. ఆన్‌లైన్‌గేమింగ్ రంగంనుంచే ఎక్కువ మొత్తంలో పన్ను ఎగవేతలు జరిగాయి. 78 కేసుల్లో 81,875 కోట్లు మేర పన్ను ఎగవేసినట్లు గుర్తించింది. బిఎఫ్ఎస్ఐ రంగంలో 171 కేసుల్లో 18,961 కోట్లు కాంట్రాక్టు సర్వీసులకు సంబంధించి 343 కేసుల్లో రూ.3846కోట్లు,ఫార్మాకు సంబంధించి 22కేసుల్లో రూ.40 కోట్లుమేర పన్ను ఎగవేతలు గుర్తించినట్లు డిజిజిఐ వెల్లడించింది. ఏటికేడాది ఈ మొత్తం పెరుగుతూనే ఉంది. జిఎస్టీ అమలులోకి వచ్చిన 2017లో 7879కోట్లుగా ఉన్న ఎగవేతల మొత్తం 2018-19లో 19,319 కోట్లు, 2019-20లో 21,739 కోట్లు, 2020-21లో 31,908 కోట్లు, 2021-22లో 50,325 కోట్లు, 2022-2023సంవత్సరంలో 1.01 లక్షలకోట్లకుపెరగడంగమనించాల్సిన విషయం.




# గన్నవరంనుంచి మరిన్ని నగరాలకు విమానాలు

### వచ్చేనెల విశాఖ-విజయవాడ కొత్త సర్వీసు ఆరంభం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**గన్నవరం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధానికి ఉన్న ఏకైక విమానాశ్రయమైన విజయవాడ విమానాశ్రయంనుండి దేశంలోని మరిన్ని నగరాలకు, విదేశాలకు విమాన సర్వీసులు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని, వచ్చేనెల్లో విశాఖ పట్నం-విజయవాడ మధ్య నూతనవిమానసర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌరవిమానయానశాఖా మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. గన్నవరం విమానా శ్రయం నుండి జాతీయరహదారికి నూతనంగా నిర్మించిన అప్రోచ్‌రోడ్‌ను శనివారం ఉదయం బందరు యంపి వల్లభనేని బాలశౌరి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, మైసూర్ యువరాజు యంపి యదువీర్ వడియార్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం విమానాశ్రయం ఆవరణలో మొక్కలు నాటారు. న్యూఢిల్లీ -గన్నవరంల మధ్య ఇండిగో నూతన విమానసర్వీసును మంత్రి ప్రారంభించి తొలి ప్రయాణికుడికి బోర్డింగ్‌పాస్‌ను అందించారు. ఈసందర్భంగా విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ పనుల జాప్యంపై మంత్రి అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. టెర్మినల్ భవనాన్ని సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా జరిగిన సభలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నెలకి సరాసరి 80వేలమంది ప్రయాణికులు ఇక్కడి నుండి రాకపోకలు సాగించగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈమూడు నెలల కాలంలో ప్రయాణికుల సంఖ్య లక్షకుపైగా చేరింద న్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ముంబాయికి రెండు, బెంగుళూరుకు ఒకటి, ఢిల్లీకి ఒకటి మొత్తం నాలుగు నూతన సర్వీసులు ప్రారంభించామన్నారు. రాజధానికి ఉన్న విమానాశ్రయం ఇదే కనుక దీని అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు. ఇక్కడి నుండి ఎయిర్‌కనెక్టివిటీని పెంచితే కేవలం ప్రయాణికులకే సౌలభ్యం కాకుండా రాష్ట్రఅభివృద్ధికి మేలు కలుగుతుందన్నారు.

రాష్ట్ర ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర పౌరవిమానయానశాఖామంత్రిగా అశోక్‌గజపతిరాజు ఉన్న సమయంలో గన్నవరం నుండి 32 విమానసర్వీసులు నడిచేవని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వాటి సంఖ్య 24కు పడిపోయిందన్నారు.

# హీరో కృష్ణ మానినేని రూ.10 లక్షల విరాళం




మొదటి సినిమా "జెట్టి" తోనే తన నటనతో హీరోగా మంచి పేరు సంపాదించుకున్న హీరో కృష్ణ మానినేని '100 డ్రీమ్స్' ఫౌండేషన్ పేరిట గత 8 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా విజయవాడలో సంభవించిన అకాల వర్షాలకు బుడమేరుకు గండ్లు పడి విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తి వేలాది మంది ప్రజలు నిరాశ్రయులైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణ మానినేని టీం విజయవాడలోని వరద బాధిత ప్రాంతాలలోని ప్రజలను అనేక విధాలుగా ఆదుకోవడం జరిగింది. ఈ విషయం కాస్తా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి దృష్టికి రావడంతో ఆయన స్వయంగా 100 డ్రీమ్స్ ఫౌండర్ని ఆహ్వానించడం జరిగింది. వరద బాధితుల సహాయార్థం హీరో కృష్ణ మానినేని, ఏపీ సిఎం సహాయనిధికి రూ.10 లక్షల విరాళాన్ని చెక్ రూపంలో డిప్యూటీ సిఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అందజేశారు. ఆ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారిని కలిసిన హీరో కృష్ణ మానినేని మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారు ఎంతో ఆత్మీయంగా పలకరించిన తీరు చాలా సంతోషాన్ని కలిగించింది. '100 డ్రీమ్స్' ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన శ్రద్ధగా విని, మా ప్రయత్నాలను ప్రశంసించి భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలని ఆశీర్వదించారు. ఇంత బిజీ సమయంలో కూడా మమ్మల్ని పిలిచి అభినందించిన పవన్ కళ్యాణ్ గారికి జీవితాంతం రుణపడి ఉంటాం' అని తెలిపారు.

# 'దళపతి 69' అనౌన్స్‌మెంట్ !

కోట్లాది మంది ఎదురు చూస్తోన్న క్షణాలు వచ్చేశాయి. చరిత్ర సృష్టించడానికి కె.వి.ఎన్.ప్రొడక్షన్ సిద్ధంగా ఉంది. ఫ్యాన్స్‌కు 5 నిమిసాలు 30సెకన్ల హృదయానికి హత్తుకునే వీడియోతో ఓ ఎమోషనల్ రోల్ కోస్టర్‌ను అందించారు. ఇందులో దళపతి విజయ్ తిరుగులేని లెగసీని సెలబ్రేట్ చేశారు. ఇదొక సాధారణమైన బహుమతి అయితే కాదు. ఇదొక ముగింపుకి ప్రారంభం. దళపతి 69. దళపతి విజయ్ చివరి సినిమాకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. కె.వి.ఎన్‌ప్రొడక్షన్స్ ఇప్పటి వరకు చేసిన ప్రకటనల్లో ఇదెంతో ప్రత్యేకమైనది. ప్రేక్షకులు, అభిమానుల హృదయాలకు కెవిఎన్ దగ్గరకు వెళ్లింది.



ఇదేదో ప్రత్యేకమైన రీల్ మాత్రం కాదు. ఇండియన్ సినిమాలో, అభిమానుల గుండెల్లో మరెవ్వరూ సంపాదించలేని గొప్ప స్థానాన్ని దక్కించుకున్న దళపతి విజయ్‌కి సంబంధించింది. అందరి గుండె లోతుల్లో అసమానమైన ఆయన స్థానానికి సంబంధించింది. వీధుల్లో, స్టేడియాల్లో అతని పేరుతో వచ్చే ప్రతిధ్వనికి ఈ వీడియో ఓ సజీవ సాక్ష్యంగా నిలిచింది. దళపతి విజయ్ సినిమాలనేవి కేవలం ఆస్వాదించటానికే కాదు. అవి జీవితాన్ని మార్చాయి. అభిమానుల భావోద్వేగాలతో వారి హృదయాలు అతని రూపంతో నిండిపోయాయి. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా దేశ వ్యాప్తంగా ఉన్న నగరాలన్నీ భావోద్వేగంతో కూడిన నిరీక్షణతో ఎదురు చూశాయి. సిల్వర్ స్క్రీన్‌ను మించి లార్జర్ దేన్ లైఫ్ అనేలా సినిమాలు చేసిన వ్యక్తిని వెండి తెరపై చివరిసారి వీక్షించటానికి, గౌరవించడానికి మేమంతా సంఘటితంగా ఉన్నామని అందరూఅంటున్నారు. స్టార్‌డమ్ సరికొత్తనిర్వచనాన్ని చెప్పిన దళపతి ప్రయత్నంలో చివరి అధ్యాయానికి సంబంధించిన ప్రకటన శనివారం భూమి బద్ధలయ్యేలా రానుంది. అందుకు వేదిక సిద్ధంగా ఉంది. అందులో భాగంగా దళపతి 69కు సంబంధించిన ప్రకటన రానుంది. దీంతో లెజెండ్ దళపతి విజయ్ శిఖరాగ్రానికి చేరుకుంటారు. ప్రతీ క్షణాన్ని మారుతుంది. హుర్రేఅనేలా దళపతి మ్యాజిక్‌ను థియేటర్స్‌లో ఎంజాయ్ చేయడానికి అభిమానులకు ఇది చివరి అవకాశం దీనిపై రూపొందించిన వీడియో అందరినీ హత్తుకుంటోంది. దళపతివిజయ్‌కు సంబంధించిన లెగసీని ఎంతో గొప్పగా, ప్రతిష్టాత్మకంగా ఇందులో చూపించారు.

# 'సత్యం సుందరం' టీజర్ రిలీజ్



హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోఊతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. టీజర్‌ని విడుదలచేసి మేకర్స్ ప్రమోషన్ ప్రారంభించారు. ఈ టీజర్ కార్తీ, అరవింద్‌స్వామి రెండు వరల్డ్స్ ని ప్రజెంట్ చేసింది, వారి ఆన్ -స్క్రీన్ కెమిస్ట్రీ హైలెట్‌గా వుంది.వీరిద్దరు డిఫరెంట్ లైఫ్ స్టైయిల్‌లో ఆకట్టుకున్నారు. కార్తీ అమాయకత్వంతో కూడిన రస్టిక్ క్యారెక్టర్ చేస్తే, అరవింద్‌స్వామి రిజర్వ్‌డ్, అర్బన్ పర్సనాలిటీగా కనిపించారు. 96లో డ్రామా క్రియేట్ చేసారు. ఈ టీజర్ గ్రేట్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసింది. ఈ సినిమాలో శ్రీదివ్య, స్వాతికొండే, దేవదర్శిని ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. మహేంద్రన్ జయరాజు కెమెరా పనితనం అద్భుతంగా ఉంది, గోవింద్ వసంత బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎమోషన్‌ని ఎలివెట్ చేసింది. ఈ చిత్రానికి ఆర్ గోవింద్‌రాజ్ ఎడిటర్. సత్యం సుందరం హ్యూమరస్ అండ్ హార్ట్ వార్నింగ్ మూవీని టీజర్ ప్రామిస్ చేస్తోంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సత్యం సుందరం సెప్టెంబర్ 28న విడుదల కానుంది. తారాగణం: కార్తీ, అరవింద్‌స్వామి, శ్రీదివ్య, స్వాతికొండే, దేవదర్శిని. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సి ప్రేమ్‌కుమార్, నిర్మాతలు: సూర్య, కార్తీ, బ్యానర్: 2డి ఎంటర్‌టైన్‌టెంట్, తెలుగు రిలీజ్: ఏషియాన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: గోవింద్ వసంతం: డీవోపీ: మహేందరన్ జయరాజ్, ఎడిటర్: ఆర్. గోవింద్‌రాజ్ పీఆర్వో: వంశీ–శేఖర్.

# 'లవ్, సితార' ట్రైలర్ విడుదల

లవ్, సితార కీలకపాత్రల్లో నటించి సో నాలి కులకర్ణి, జయశ్రీ, వర్జీనియా రోడ్రిగ్జ్, సంజయ్ భటియాని, తమరా డిసౌజా, రిజుల్ రాయ్ తదితరులు. భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జీ5. దీని నుంచి రాబోతున్న ఒరిజనల్ ఫిల్మ్ 'లవ్, సితార' సెప్టెంబర్ 27 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అనేక భావోద్వేగాల కలయికగా ఈ ఫ్యామిలీ డ్రామా తెరకెక్కింది. ఓ కుటుంబంలోని సభ్యుల మధ్య ఉండే వివిధ రకాలైన సమస్యలను, ఎమోషన్స్‌ను చక్కగా ఎలివేట్ చేసే సినిమా ఇదని ట్రైలర్‌ను చూస్తుంటే అర్థమవుతుంది. రోనీ స్క్రూవాలా ఆర్ఎస్‌విపి మూవీస్ నిర్మాణంలో వందనా కటారియా దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. ట్రైలర్‌ను గమనిస్తే.. ప్రకృతి అందాలతో ఆకట్టుకునే కేరళ పచ్చటి అందాల నడుమ తెరకెక్కిన లవ్ సితార. తార(శోభితా ధూళిపాళ) ఓ సత్వంత్ర్య భావాలున్న ఇంటీరియన్ డిజైనర్. అంతార్జాతీయంగా మంచి పేరున్న చెఫ్ అర్జున్(రాజీవ్ సిద్ధార్థ)తో ప్రేమలో పడుతుంది. వారిద్దరూ పెళ్లికి ముందు తార ఇంటికి వెళతారు. అక్కడ పెళ్లి జరగటానికి ముందు కుటుంబాల్లో విభేదాలు తెలియకుండా దాగిన నిజాలు బయటపడతాయి. చివరకు ఈ జంట ప్రయాణం ఎటువైపు సాగిందనేది సినిమా. సోనాలి కులకర్ణి, బి. జయశ్రీ, రోడిగ్స్ భూటియాని, తమరా డిసౌజా, రిజుల్ రే తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. లవ్, సితార సెప్టెంబర్ 27న జీ5లో ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది. ఈ సందర్భంగా.. శోభితా దూళిపాళ మాట్లాడుతూ, 'సితారలో నటించడం చక్కటి అనుభూతి నిచ్చింది. నేను పోషించిన పాత్రలో అనేక షెడ్స్ ఉన్నాయి. వైవిధ్యమైన పాత్ర. స్వతంత్ర భావాలున్న ఇంటీరియర్ డిజైనర్ పాత్రలో నటించాను. నిజాయితీగా ఉండే ఓ అమ్మాయి తన జీవితంలో ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎలా ఎదుర్కొందనేదే కథ. చక్కటి ఫ్యామిలీ ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి' అని అన్నారు. రాజీవ్ సిద్ధార్థ స్పందిస్తూ, 'లవ్, సితార' ట్రైలర్ అందరినీ ఆకట్టుకోవటం చాలా సంతోషంగా ఉంది. అందులో అర్జున్ అనే పాత్రలో నటించను. నేను ప్రేమించి అమ్మాయిని పెళ్లి చేసుకునే క్రమం లో ఎలాంటి మలుపు తీసుకుంది. నా చుట్టు ఉన్న పాత్రల్లో ఉన్న సంక్లిష్టత వాస్తవికతను ఎంత దగ్గరగా ఉంటాయనేది ఆసక్తిని రేపే విషయం. శోభితతో కలిసి నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్. జీ5 ప్రేక్షకులను ఈ ఒరిజినల్ ఫిల్మ్ మెప్పిస్తుందనే నమ్మకం ఉంది. 'లవ్, సితార' ప్రతి జీ5 వీక్షకుడికి నచ్చుతుందని నేను నమ్ముతున్నాను అని అన్నారు.



సెప్టెంబరు 27న ఫ్యామిలీ అండ్ లవ్ ఎమోషనల్ జర్నీ'లవ్, సితార' ప్రీమియర్‌ల కోసం జీ5ను ట్యూన్ చేయండి.




# ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై 'మనసున్న తల్లి'

ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే కుటుంబ కథలో 'తల్లి మనసు'.చిత్రాన్ని మలుస్తున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంతకిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగు పెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన ప్రధాన పాత్రధారులు. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వం శాఖలో విశేష అనుభవం గడించిన వి. శ్రీనివాస్(సిప్పి) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. హైదరాబాద్‌లోని వివిధ లొకేషన్స్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం రెండు పాటులతో పాటు 80 శాతం పూర్తయింది. ఈ విషయాన్ని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియ జేస్తూ, ఇంకో పాటుతో పాటు మిగతా టాకీపార్ట్ చిత్రీకరించడంతో ఈ నెలాఖరుకు షూటింగ్ మొత్తం ముగుస్తుందని చెప్పారు. షూటింగ్ ఆరంభించిన నాటి నుంచి గ్యాప్ లేకుండా సింగిల్ షెడ్యూల్ జరుపుతున్నామని ఆయన వివరించారు. మా నాన్న చిత్రాల స్థాయికి తగ్గట్టుగా చక్కటికథ, కథనాలతో తీస్తున్న చిత్రమిదని ఆయన చెప్పారు. సోషల్ మీడియాలో ఇటువంటి కథాబలం ఉన్న మంచి చిత్రాన్ని తీస్తుండటం పట్ల విశేష స్పందన, అభినందనలు లభిస్తున్నాయని తెలిపారు. చిత్ర సమర్పకులు ముత్యాలసుబ్బయ్య మాట్లాడుతూ, ఓ మంచి చిత్రాన్ని అందించాలన్న తపనతో మా అబ్బాయి నిర్మాతగా చేస్తున్న చిత్రమిదని,



ఫామిలీ ప్రేక్షకులతో పాటు యూత్‌ను ఆకట్టుకునేలా ఈ చిత్రం ఉంటుందని అన్నారు.దర్శకుడు వి. శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, వాస్తవ జీవితానికి దగ్గరగా, ఓ మధ్య తరగతి తల్లిపడే తపన, సంఘర్షను ఇందులో ఆవిష్కరిస్తున్నామని చెప్పారు.

# 'తెలుసు కదా' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ తన అప్ కమిం గ్ మూవీ 'తెలుసుకదా'లో కంప్లీట్ న్యూ అండ్ స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో కనిపించనున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరె క్టర్‌గా డెబ్యూ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ



బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ హైదరాబాద్‌లో పూర్త యింది. నెక్స్ట్ లెన్తీ షెడ్యూల్ కోసం సినిమా యూనిట్ సిద్ధమవుతోంది. ఈ సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 50% షూటింగ్ పూర్తయింది. అవుట్ పుట్‌తో టీమ్ హ్యాపీగా వుంది. నెల రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో సిద్ధు జొన్నలగడ్డ రాశిఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్షలపై కొన్ని కీలకసన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాలోని మొదటి పాటను సిద్ధు జొన్నలగడ్డ, రాశీఖన్నాలపై చిత్రీకరించారు. వర్కింగ్‌స్టిల్స్ సెట్స్‌లో ప్లజెంట్ ఎట్మాస్ఫియర్‌ని ప్రజెంట్ చేస్తున్నాయి.హై బడ్జెట్‌తో, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జ్ఞానశేఖర్ బాబా డీవోపీ కాగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ప్రొఫెషనల్ నవీన్ నూలి ఎడిటింగ్ హ్యాండిల్ చేస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్.నటీనటులు: సిద్ధు జొన్నల గడ్డ, రాశిఖన్నా, శ్రీనిధిశెట్టి, వైవా హర్ష తదితరులు.రచన, దర్శకత్వం: నీరజకోన, నిర్మాత: టీజీ విశ్వ ప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.

# నరుడి బ్రతుకు నటన' నుంచి 'చెప్పలేని అల్లరిదో' పాట


శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతిజయన్, ఐశ్వర్యా అనిల్‌కుమార్, వైవా రాఘవ వంటి వారు ప్రముఖ పాత్రల్లో నటించిన ఈమూవీని రిషికేశ్వర్ యోగి తెరకెక్కిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్, సుకుమార్ బొరెడ్డి, డా.సింధు రెడ్డి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్, పోస్టర్లు బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం విడుదలకు ముందే దాదాపు అరవైకి పైగా అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న సంగతి తెలిసిందే. కేరళలోని అందమైన ప్రాంతాల్లో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో మూవీ నుంచి మంచి మెలోడీ పాటను రిలీజ్ చేశారు. చెప్పలేని అల్లరేదో అంటూ సాగే ఈ పాటను చిత్రన్ రచించగా అనంతు ఆలపించారు. లోపెన్ ఇచ్చిన మెలోడీయస్ ట్యూన్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంతో వినసొంపుగా ఉన్న ఈ పాట లిరికల్ వీడియో, అందులో చూపించిన విజువల్స్ మరింత హైలెట్ అవుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. తారాగణం: శివకుమార్ రామచంద్రవరపు, నితిన్‌ప్రసన్న,



శృతిజయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వీవీప రాఘవ్, దయా నంద్ రెడ్డి తదితరులు. సాంకేతికవర్గం: నిర్మాతలు: టిజి విశ్వప్రసాద్, సుకుమార్‌బొరెడ్డి, డా. సింధూరెడ్డి, సహ నిర్మాత: వివేక్‌కూచిబొట్ల, రచయిత, ఎడిటర్, దర్శకుడు: రిషికేశ్వర్ యోగి, కెమెరామెన్: ఫహద్ అబ్దుల్ మజీద్, సంగీతం దర్శకుడు: ఎన్వై ఎక్స్‌లో పేజ్, పీఆర్వో: సాయి సతీష్ తదితరులు.

# 'హిట్: ది థర్డ్ కేస్' రెగ్యులర్ షూటింగ్

నేచురల్ స్టార్ నాని తన 32వ మూవీ హిట్: ది థర్డ్ కేస్‌లో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్‌పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. హిట్ ఆఫీసర్‌గా నాని క్యారెక్టర్‌ని పరిచయం చేసిన గ్రిప్పింగ్ గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభమైయింది. హీరో నాని మొదటి రోజే షూట్‌లో జాయిన్ అయ్యారు. ఈ మూవీలో హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా ఫెరోషియస్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు నాని. ఈ క్యారెక్టర్ కోసం నాని కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ డీవోపీ సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మిక్కీ జె మేయర్ మ్యూజిక్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. మే 1, 2025 వేసవిలో హిట్ 3 థియేటర్లలో విడుదల కానుంది. తారాగణం: నాని. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా.శైలేష కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధవు, చీఫ్ కో–డైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలర్స్: ఎస్ రఘునాథ్ వర్మ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# మీ సోదరిగా వచ్చా..ఇదే నా చివరిప్రయత్నం



## వైద్యుల నిరసన శిబిరంలో సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా, సెప్టెంబరు 14:** కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారంకేసులో డిమాండ్ల సాధనకోసం వైద్యులుచేస్తున్న నిరవధిక ఆందోళనలో అనూహ్యపరిణామం చోటుచేసుకుంది. అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీక్షా శిబిరానికి వెళ్లి వైద్యులనుద్దేశించి ప్రసంగించారు. నేను ముఖ్యమంత్రిగా మీవద్దకు రాలేదని, మీ పెద్దసోదరిగా మాత్రమే వచ్చానని అన్నారు. స్వాస్థ్యభవన్‌ఎదుట జూనియర్ వైద్యులు గత నెలరోజులుగా ఆందోళన సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మధ్యాహ్నం నిరసన శిబిరానికి సిఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. ఆమెను చూడగానే న్యాయం కావాలి అంటూ జూనియర్ డాక్టర్లు నినాదాలుచేసారు. మీ సమస్యను పరిష్కరించడానికి ఇదే నా చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో తాను కూడా విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు కానీ సమస్యను పరిష్కరించేందుకు మీతో చర్చలకోసం చాలారోజులనుంచి ఎదురుచూస్తున్నా భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్‌చేసేందుకు ఇక్కడకు వచ్చాయి. ముఖ్యమంత్రిగా కాదు మీ దీదీ అంటే సోదరిగా వచ్చా నాకు సిఎం పదవి ముఖ్యం కాదు నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడిపించడంలేదు. బాధితురాలికి న్యాయం జరగాలనే తాను కోరుకుంటున్నట్లు మమతా బెనర్జీ అన్నారు.

ఎండా,వానాల్లోను మీరు రోడ్లపై ఆందోళనచేస్తుంటే నాకు ఎన్నో నిద్రలేని రాత్రులు ఎదురయ్యాయని, మీ డిమాండ్లను కచ్చితంగా అధ్యయనంచేస్తాం. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం. ఆర్జీకర్ ఆసుపత్రిలో రోగుల సంరక్షణ కమిటీని రద్దుచేస్తున్నా. దర్యాప్తును వేగవంతం చేయాలని సిబిఐని కోరుతున్నా. నామీద విశ్వాసం ఉంటే చర్చలకు రండి. మీరు వెంటనే విధుల్లోచేరండి. మీపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని బెనర్జీ అన్నారు. తమ డిమాండ్లపై చర్చ జరిగేవరకూ రాజీకొచ్చే ప్రసక్తేలేదని వైద్యులు తేల్చిచెప్పడంతో సిఎం అక్కడినుంచి వెళ్లిపోయారు. మీనిరవధిక ఆందోళన వల్ల అటు మీ కుటుంబాలు కూడా ఆందోళన చెందుతున్నాయని, అనేకమంది రోగులు వైద్యం అందక చనిపోయారని అన్నారు. తానేమి ఉత్తరప్రదేశ్ తరహా కార్యాచరణ అమలుచేయనని మీరు ఎంతోశ్రమిస్తున్నారని, మీరెంత ముఖ్యమో నాకు తెలుసునని ఆమె అన్నారు. ఇదే నాచివరి ప్రయత్నం అని మీకు నాపై నమ్మకం ఉంటే మీ ఫిర్యాదులన్నింటినీ పరిశీలించి చర్యలు తీసుకుంటానన్నారు. సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ ఉందని, పదవ తేదీవరకు మాత్రమే గడువు ఇచ్చిందని గుర్తుచేసారు. మీరు ఇబ్బందిపడటం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదని, మీసోదరిగా మిమ్మల్ని విజ్ఞప్తిచేసేందుకే ఇక్కడికి వచ్చానని ఆమె చెప్పారు. తానుసైతం 26 రోజులపాటు సింగూర్‌లో ఆందోళన చేసానని ఆనాడు తనవద్దకు ప్రభుత్వపరంగా ఎవ్వరూ రాలేదని ఆమె అన్నారు. ఆమె దీక్షాశిబిరానికి రావడంపై వైద్యులు స్వాగతించారు. పారదర్శకమైన సమావేశం జరగాలని, ఐదు డిమాండ్లపై చర్చలుజరగాలని వారు చెప్పారు. ట్రైనీ డాక్టర్ హత్యోదంతంలో బాధ్యులైన అందరిపైనా చర్యలు తీసుకోవాలని, వారిలో కళాశాల ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌పైనా కఠిన చర్యలుండాలని డిమాండ్‌చేసారు. అలాగే కోల్‌కత్తా నగర పోలీస్ కమిషనర్ వినీత్‌గోయల్ రాజీనామా చేయాలని, ఆరోగ్యశాఖ కార్యదర్శి నారాయణ్ స్వరూప్‌నిగమ్ కూడా రాజీనామా చేయాలన్నారు. హెల్త్‌కేర్ వర్కర్లు పనిచేసే చోట సరైనభద్రత కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెదిరింపుల ధోరణులు నిర్మూలించాలని వారు కోరుతున్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఏచూరి భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి జెపి నడ్డా, కేరళ సిఎం పినరయ్ విజయన్ తదితరులు

## 15-17 తేదీల్లో ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన

### వేలకోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు శంకుస్థాపన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:**ఓవైపు హర్యానా, జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూనే ప్రధానిమోడీ ఆదివారం నుంచి మంగళవారం వరకూ మూడు రాష్ట్రాల్లో పర్యటనకు వెళుతున్నారు. జార్ఖండ్‌లోని టాటానగర్‌లో 660కోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు భూమి పూజ, మరికొన్నింటిని జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే జార్ఖండ్ నుంచే ఆరు వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. గుజరాత్ పర్యటనలోభాగంగా ఎనిమిది వేల కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులకు శంకుస్థాపనలుచేస్తారు. అలాగే ప్రపంచస్థాయి పునరుత్పత్తి ఇంధన ఇన్వెస్టర్ల సదస్సును ఆయన ప్రారంభిస్తారు. ఈసందర్భంగా గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను కూడా ప్రారంభిస్తారు. మహిళా సంక్షేమానికి ఒడిశా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తున్నారు. అలాగే భువనేశ్వర్‌నుంచే ప్రధానమంత్రి 26 లక్షలమంది ప్రధానిమంత్రి ఆవాస్‌యోజన లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదనపు కుటుంబాల ఎంపికకోసం ఈసందర్భంగా గృహనిర్మాణ శాఖ రూపొందించిన ఆవాస్‌ప్లస్2024 యాప్‌ను కూడా ప్రారంభిస్తారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన లబ్దిదారులతో ముచ్చటిస్తారు. అహ్మదాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టును ప్రారంభించి గిఫ్ట్‌సిటీవరకూ మెట్రోలో ప్రయాణిస్తారు. ఒక్క గుజరాత్‌లోనే ఎనిమిది వేలకోట్ల విలువైన ప్రాజెక్టులుప్రారంభిస్తారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్ జిల్లా హజారిబాగ్ పట్టణంలో కోచింగ్ డిపోకు శకుంస్థానచేయడంతోపాటు మాధుపూర్ బైపాస్ లైన్‌కు శంకుస్థాపనచేస్తారు. గిరిధ్ జైసిధ్ హజారిబాగ్ పట్టణాలమధ్య దూరాన్నిఈ బైపాస్‌లైన్ తగ్గిస్తుంది. గుజరాత్‌లో భుజ్‌నుంచి అహ్మదాబాద్‌కు వందే మెట్రో రైలును ప్రారంభిస్తారు. మొట్టమొదటిసారిగా 20 కోచ్‌ల వందేభారత్‌ను వారణాసినుంచి ఢిల్లీకి ప్రవేశపెడుతున్నారు. ఒడిశాలో కోటిమంది మహిళలకు లబ్దిచేకూరేందుకు వీలుగా మొట్టమొదటిసారి సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తారు. ఈ స్కీం కింద 21ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు ఐదేళ్లపాటు 50వేల రూపాయలు అందుకుంటారు. రెండు సమాన వాయిదాల్లో పదివేల వంతున ఆతర్వాత అందిస్తారు.అలాగే భువనేశ్వర్‌లోనే 2800 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు భూమి పూజనిర్వహిస్తారు. జాతీయ రహదారులప్రాజెకులకు సంబంధించి వెయ్యికోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. 14 రాష్ట్రాలపరిధిలో సుమారు పది లక్షలమంది లబ్దిదారుల పిఎం ఆవాస్‌యోజన పక్కాగృహాల లబ్దిదారుల గృహప్రవేశం వర్చు వల్‌గా ప్రారంభిస్తారు.



## అంతరిక్షం నుంచే ఓటు వేయనున్న సునీతా విలియమ్స్!

**వాషింగ్టన్, సెప్టెంబర్ 14:** బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా అంతరిక్షంలోనే చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ తాజాగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాలో త్వరలోనే జరగబోయే ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఆ ఎన్నికల్లో తాము అంతరిక్షం నుంచే ఓటు హక్కు వినియోగించుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సునీత, విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఐఎస్‌ఎస్ నుంచే ఓటు వేయాలనుకుంటున్నట్లు వీరిద్దరు తెలిపారు. బ్యాలెట్ కోసం మా అభ్యర్థనను కిందకు పంపించాం. అమెరికా పౌరులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం మా కీలక కర్తవ్యం. మా విధిని నెరవేర్చు కునేందుకు నాసా సహకరిస్తుంది అని విల్‌మోర్ వెల్లడించారు. అనంతరం సునీత మాట్లాడుతూ ఓటు మాబాధ్యత. అంతరిక్షం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎదురుచూస్తున్నా అని ఆనందం వ్యక్తం చేశారు.

## మోడీ పర్యటనవేళ జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ల మోత!



**శ్రీనగర్, సెప్టెంబరు 14:** కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్‌లో మరో నాలుగురోజుల్లో అసెంబ్లీ ఎన్నికలుప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో వరుసగా ఉగ్రదాడులు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలోనే మూడుచోట్ల జరిగిన కాల్పుల ఘటనల్లో ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. మరోవైపు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌లో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జమ్ముకాశ్మీర్ పర్యటనకు ముందు ఈపరిణామాలు చోటుచేసుకోవడంగమనార్హం. బారాముల్లా జిల్లాలోని పట్టాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘావర్గాలనుంచి పక్కాసమాచారం వచ్చింది. దీంతో ఆర్మీ, జమ్ముకాశ్మీర్ పోలీసులు అర్థరాత్రి దాటిన తర్వాత సంయుక్త ఆపరేషన్‌చేపట్టారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుఝామున భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. దీనితో బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు హత మైనట్లు ఆర్మీ నార్తర్న్ కమాండ్ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోంది. అంతకుముందు కతువా జిల్లాలో రైజింగ్‌స్టార్ కార్ప్స్ జమ్ముకాశ్మీర్ పోలీసులు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌ను చేపట్టాయి. సుదీర్ఘంగా కొనసాగిన ఈఎన్‌కౌంటర్‌లో ముందు రోజు రాత్రి ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు కిష్త్‌వార్ జిల్లాలో ఉగ్రవాదులతోజరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. వారిలో ఒకరు జూనియర్‌కమిషన్డ్ అధికారి కావడం గమనార్హం. ఉగ్రవాదుల కదలికలపై అందిన సమాచారంతో యాంటి టెర్రిస్ట్ ఆపరేషన్ చేపట్టగాఈఘటన చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధానిమోడీ శనివారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించారు. దోడా జిల్లాలో జరిగే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే వరస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం గమనార్హం. కిష్త్‌వార్, ఉధంపూర్; పూంఛ్; రాజౌరి జిల్లాల్లో యాంటి టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లుభద్రతా బలగాలు వెల్లడించాయి.

ఈ ప్రాంతాల్లోవరుసగా రెండోరోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారతప్రధాని ఈజిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి. జమ్ముకాశ్మీర్‌లో ఈనెల 18న తొలివిడతపోలింగ్ జరుగుతుంది. చీనాబ్ లోయలోని కిష్త్‌వాడ్ రాంబన్, దోడాతోపాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24స్థానాలకు పోలింగ్‌జరగనుంది.

## అమెరికాలో మన జర్నలిస్టును అవమానించిన కాంగ్రెస్



### ప్రధాని నరేంద్ర మోడీ

**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 14:** అమెరికాలో మన జర్నలిస్టును కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాక్‌స్వాతంత్ర్యానికి సారథులుగా ప్రకటించుకునేవారు ఈ పరిస్థితికి కారణమయ్యారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం జమ్మూకశ్మీర్ పర్యటనలో జర్నలిస్టుపై దాడి గురించి ప్రస్తావిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ఎంపి రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఒక జర్నలిస్టుపై దాడి జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. రాహుల్‌గాంధీ బృందం ఆ ఘటనకు పాల్పడినట్లు వాటి సారాంశం. వారు ప్రేమ దుకాణాలు నడుపుతున్నామని ప్రచారం చేసుకుంటుంటారు. కానీ అమెరికాలో మన జర్నలిస్టును అవమానించారు. ఈ ఘటన విదేశీ గడ్డపై మన గౌరవాన్ని తగ్గించింది. రాజ్యాంగం అనే పదం కాంగ్రెస్‌కు సరిపోదు' అని ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎండగట్టారు. వారు కేంద్రంలో అధికారంలోకి రావాలనుకునేది ప్రజలను జైలుకు పంపడానికా? లేక ప్రజల కోసం పనిచేయడానికా? అని ప్రశ్నించారు. తాము ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు వెల్లడించారు. ఎలాంటి ఎజెండా లేనప్పుడు ప్రజలను జైలుకు పంపాలని అనుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఖర్గే 400 అంటూ ప్రచారం చేసిన వారు ఎక్కడికి వెళ్లారు? వారి సీట్లు 240కి పడిపోయాయి. మాకు మరో 20 సీట్లు వచ్చి ఉంటే వారంతా జైలుకు వెళ్లేవారు. వారు జైలుకెళ్లడానికి అర్హులు అని బిజెపిపై విమర్శలు చేశారు. నాలుగు రోజుల్లో తొలివిడత ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో ఈరోజు ప్రధాని మోడీ దోడా జిల్లాలో పర్యటించారు.

వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి అని దుయ్యబట్టారు. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్ 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్‌వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

## ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్‌కుంభకోణంపై సిట్ ఛార్జిషీట్

**బెంగళూరు, సెప్టెంబరు 14:** జనతాదళ్ సెక్యూలర్ ఎంపిప్రజ్వల్ రేవణ్ణపై సెక్స్ కుంభకోణానికి సంబంధించి దర్యాప్తుచేస్తున్న ప్రత్యేక దర్యాప్తు టీమ్ (సిట్) 1690 పేజీలతో మూడో ఛార్జిషీట్ దాఖలుచేసింది. ఎంపి, ఎమ్మెల్యేల కేసుల విచారణ కోర్టుకు ఛార్జిషీట్‌ను నివేదించిన సిట్ కొన్ని అనూహ్యమైన వివరాలను కూడా పొందుపరిచింది. ఈ నివేదికలో బాధితుల వివరాలను కూడా వెల్లడించింది. లైంగికంగా విపరీతంగా వేధించేవాడని అకృత్యాల సమయంలో మహిళలు నవ్వాలని బెదిరిస్తుండేవాడని, అనేక సార్లు తుపాకిని చూపించి మాపై అత్యాచారాలుచేసినట్లు బాధిత మహిళలు వాంగ్మూలం ఇచ్చినట్లు ఛార్జిషీట్‌లో వివరించింది. 2020 నుంచి 2023 మధ్యకాలంలో రేవణ్ణ ఈ లైంగిక దాడులన్నింటినీ విడియోలు తీసి వాటిపై ఎవరికి చెప్పినా వాటిని సోషల్‌మీడియాలో పోస్టుచేస్తానని బెదిరించేవాడన్నారు. ప్రజ్వల్‌కు ఉన్న హోలేనరిసిపుర నివాసంలోని మూడో అంతస్తు గదిలో ఈ అకృత్యాలు జరిగేవని ప్రతి మహిళపై జరిగే అత్యాచారాన్ని ముందు జాగ్రత్తగా విడియోలు తీసేవాడని మహిళలు తెలిపినట్లు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఈ ఛార్జిషీటులో ఒక ఎమ్మెల్యే సాక్ష్యం కూడా పొందుపరిచారు. ప్రజ్వల్ ఒక బాధితురాలితోజరిగిన వాగ్వాదాన్ని



స్వయంగాచూసానని, ఇద్దరూ హాజరయిన ఒక కార్యక్రమంలో ఆమహిళను గెస్టుహౌస్‌కు రావాలని బెదిరించారని, ఆ తర్వాత ఆమెను బెదిరించి లైంగికంగా లోబరుచుకున్నారని ఎమ్మెల్యే వెల్లడించినట్లు ఛార్జిషీట్‌లో సిట్ వెల్లడించింది. తమ దర్యాప్తులో సుమారు 120 సాక్షులను ప్రశ్నించామని, సుదీర్ఘ వాంగ్మూలాలు సేకరించినట్లు వెల్లడించింది.

పదేపదే అత్యాచారంకింద సెక్షన్ 376(2)ఎన్, బెదిరింపులు 506, ఆమోదనీయం కాని లైంగిక వైఖరి 354(ఎ)(1), నేరపూరితంగా ఒత్తిడి లొంగుబాటు 354(బి),354(సి),ఐటి చట్టం పరిధిలోని పలు సెక్షన్ల కింద కేసులునమోదు చేసినట్లు ఛార్జిషీటులో పొందుపరిచారు. ఇదిలా ఉంటే ప్రజ్వల్‌రేవణ్ణ బెయిల్ పిటిషన్‌పై ఈనెల 19న కర్ణాటక హైకోర్టు విచారణచేయనున్నది.

## ఆధార్ అప్‌డేషన్‌కు మరో మూడునెలలు గడువు పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్‌చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగుస్తున్నవేళ మరోమారు ఈ గడువును పొడిగించారు. ఆధార్ జారీ సంస్థ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) ఒక ప్రకటనచేస్తూ 2024 డిసెంబరు 14వరకూ పెంచుతున్నట్లు తెలిపింది. దీనితో ఆధార్ కార్డులో చిరునామాల మార్పులు చేసుకోవాలనుకునేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకోవచ్చు. ప్రతి పదేళ్లకో సారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్‌చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువుపత్రాలు అందించాలి. ఉచిత సేవలు మై ఆధార్ పోర్టల్‌ద్వారా మాత్రమే లభిస్తాయి. పేరు, పుట్టినతేదీ,చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిసాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో 50 రూపాయలు చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. ముందు ఆధార్ వెబ్‌సైట్‌లో ఆధార్‌నెంబరుతో లాగిన్ అయిన తర్వాత రిజిస్టరు అయిన మొబైల్ నంబరుకు ఒటిపివస్తుంది. ఆ తర్వాత క్లిక్‌చేస్తే వివరాలన్నీ స్క్రీన్‌పైకి వస్తాయి. వివరాల్లో సవరణ ఉంటే చేసుకుని ఉన్న వివరాలను మరోసారి పరిశీలించుకుని నెక్స్ట్‌పై క్లిక్‌చేయాలి. తర్వాత డ్రాప్‌డౌన్ లిస్టులో డాక్యుమెంట్లు ఎంచుకోవాలి. డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్‌చేసి సబ్మిట్‌పై క్లిక్‌చేయాలి. 14 అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నంబరు వస్తుంది. దీనిద్వారా అప్‌డేట్ స్టేటస్ ఎక్కడివరకూ వచ్చిందో ఎప్పటికప్పుడు చెక్‌చేసుకోవచ్చు.

## టపాసులతో కేజ్రీవాల్‌కు స్వాగతం

### అభిమానులపై కేసు నమోదు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** మద్యం విధానానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిన్న రాత్రి తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సిఎంకు టపాసులతో స్వాగతం పలికారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. బాణసంచా వినియోగంపై ఢిల్లీలో నిషేధం ఉండటమే ఇందుకు కారణం. తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఢిల్లీ సివిల్ లైన్స్‌లో సిఎం నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు టపాసులు పేల్చారు. దీంతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో భారతీయ న్యాయ సంహిత చట్టం కింద గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు.

## ఏమో.. నా మనసు మారొచ్చేమో!

### కమలాహారిస్‌తో మరో డిబేట్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 14:** అమెరికాలో నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన మొదటి డిబేట్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ హోరాహోరీగా తలపడ్డారు. ఈ క్రమంలో తాను కమలా హారిస్‌తో మరో డిబేట్‌కు సిద్ధంగా లేనని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇంతలోనే ఆయన తన మాట మార్చేశారు. తన మూడ్‌బాగుంటే చర్చలో పాల్గొంటానని వ్యాఖ్యానించారు. కాలిఫోర్నియాలో విలేకరుల సమావేశంలో ఆయన కమలాహారిస్‌తో మరో చర్చకు సిద్ధమేనా అని విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.

## వైద్యులపై దాడికి కుట్ర..




### టిఎంసి సంచలన ఆరోపణలు

**కోల్‌కతా, సెప్టెంబర్ 14:** నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడి చేసేందుకు కుట్ర జరుగుతోందని తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. మమతాబెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీసిందుకు కొన్ని విపక్ష శక్తులు యత్నిస్తున్నాయని విమర్శించింది. ఈ ఆరోపణలకు ఒక వీడియో క్లిప్‌ను రుజువుగా చూపించింది. ఈనేపథ్యంలో ఆరోగ్యవిభాగం ప్రాంగణం సమీపంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కుట్రతో ప్రమేయం ఉందని అనుమానిస్తోన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించి టిఎంసి ఓ ఆడియో క్లిప్‌ను విడుదల చేసింది. అందులో ఇద్దరు వ్యక్తుల సంభాషణ వినిపించింది. స్వస్థ్ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడికి ప్లాన్ చేసినట్లు అందులో వినిపించింది. దీనిని సుమోటోగా తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్లిప్‌తో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అందులో ఓ సిపిఎం నేత కూడా ఉన్నారు. ఇదిలా ఉంటే స్వస్థ్ భవన్ వద్ద మంగళవారం నుంచి వైద్యులు నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల్లో మెరుగైన భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్ హత్యాచార ఘటన నేపథ్యంలో మెడికల్ సెక్టార్‌లో జరుగుతోన్న అవకతవకల గురించి వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి ఆరోగ్య విభాగంలోని ఉన్నతస్థాయి అధికారులపై వేటు వేయాలని వారు పట్టుబడుతున్నారు. అలాగే బాధితురాలి కుటుంబానికి న్యాయం దక్కాలంటూ వారు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారితో చర్చలు జరిపేందుకు మమతా బెనర్జీ ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే చర్చల విషయంలో ప్రభుత్వం, వైద్యుల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. దీనికి ముగింపు పలికేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని జూనియర్ వైద్యులు కోరారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. పశ్చిమబెంగాల్ జూనియ్ డాక్టర్స్ ఫ్రంట్ తరఫున రాసిన నాలుగు పేజీల లేఖను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డాకు సైతం పంపారు.

## అణ్వాయుధాల తయారీ పెంపునకు కిమ్ ఆదేశం

**ప్యాంగాంగ్(ఉ.కొరియా), సెప్టెంబరు 14:** నిత్యం క్షిపణులు శక్తివంతమైన బాంబుల పరీక్షలతో కవ్వించే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ మరోసారి వార్తల్లోకి వచ్చారు. అణ్వాయుధాల తయారీలో కీలకమైన యురేనియం శుద్ధికేంద్రాన్ని సందర్శించి శతృదేశాలపై మరింత ఒత్తిడిపెంచే ప్రయత్నంచేసారు. ఆ కేంద్రానికి కిమ్ వెళ్లిన చిత్రాలను శాస్త్రవేత్తలతో ఆయన మాట్లాడుతున్న దృశ్యాలను ఉత్తరకొరియా అధికారిక మీడియా వెల్లడించింది. అణ్వాయుధాల ఉత్పత్తి కార్యకలాపాలగురించి కిమ్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయుధాల సంఖ్యను భారీగా పెంచడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యురేనియం శుద్ధి కేంద్రం సాంకేతికస ఆమర్థ్యం పట్ల కిమ్ సంతృప్తి వ్యక్తంచేసారని మీడియా సంస్థ వివరించింది. ఈ కేంద్రానికి సంబంధించి చాలా ఏళ్లుగా గోప్యత పాటించిన ఉత్తరకొరియా కొత్తగా ఆచిత్రాలు బయటపడటంపై సర్వత్రా ఆసక్తి పెరిగింది. శుద్ధికేంద్రం సందర్శించిన తర్వాత ఒక రాకెట్ లాంచర్‌ప్రయోగాన్ని కిమ్ వీక్షించారు. అనంతరం ప్రత్యేకదళాలు శిక్షణపొందుతున్న ప్రాంతానికి వెళ్లి వారితోగ్రూప్ ఫోటో దిగారు. ఈ క్రమంలోనే గన్‌చేతపట్టి కాల్పులు జరిపారు. యురేనియం శుద్ధికేంద్రం ఎక్కడ ఉంది. దానివద్దకు కిమ్ ఎప్పుడు వెళ్లారన్న వివరాలు సంస్థ వెల్లడించలేదు.

2010లో యోంగ్‌బ్యోన్‌లోని యురేనియం శుద్ధి కేంద్రాన్ని ఉత్తరకొరియా తొలిసారి బాహ్య ప్రపంచానికి చూపించింది. అప్పట్లో దానిని అమెరికా ప్రతినిధుల బృందం సందర్శించింది. ఇటీవలి కాలంలో యోంగ్‌బ్యోన్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌లో శుద్ధీకరణ సౌకర్యాలను మరింత విస్తరించుకున్నట్లు ఉపగ్రహ చిత్రాల ఆధారంగా తెలుస్తోంది.



## ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ ఘన విజయం

### లివింగ్‌స్టన్ విధ్వంసం

**ఢిల్లీ:** స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగున్న టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ తిరిగి పుంజుకుంది. కార్డిఫ్ వేదికగా జరిగిన రెండో టీ20లో 3 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసిస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో యువ ఆటగాడు ఫ్రైజర్ మెక్‌గర్క్ 50 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, జోష్ ఇంగ్లిష్ 42 పరుగులు, హెడ్ 31 పరుగులు, మాథ్యూ షార్ట్ 28 పరుగులతో రాణించారు.

ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 2 వికెట్లు, లివింగ్ స్టోన్ 2 వికెట్లు పడగొట్టగా, సామ్ కుర్రాన్, రషీద్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 194 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ లైమ్ లివింగ్‌స్టోన్ విధ్వంసం సృష్టించాడు. ఆసిస్ బౌలర్లను ఊతకోత కోశాడు. కేవలం 47 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 87 పరుగులు చేశాడు. అతడితో పాటు, జాకబ్ బితల్ 24 బంతుల్లో 44 పరుగులు చేయగా, కెప్టెన్ సాల్ట్ 23 బంతుల్లో 39 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆస్ట్రేలియా బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్ మాథ్యూ షార్ట్ 5 వికెట్లు పడగొట్టి ఔరా అన్పించాడు. అతడితో పాటు, అబాట్ రెండు వికెట్లు సాధించాడు.

స్ట్రేలియా బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్ మాథ్యూ షార్ట్ 5 వికెట్లు పడగొట్టి ఔరా అన్పించాడు. అలాగే అబాట్ రెండు వికెట్లు సాధించాడు. మిగితా బౌలర్లందరూ విఫలమయ్యారు. ఆల్ రౌండ్ షోతో అదరగొట్టిన లైమ్ లివింగ్ స్టోన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక సిరీస్ ఫలితాన్ని తేల్చే మూడో టీ20 మాంచెస్టర్ వేదికగా ఈ నెల 15వ తేదీన జరగనుంది.

# ఆస్ట్రేలియాకు షాక్

## వరల్డ్ చాంపియన్ ఫైనల్‌కు అడ్డు

### న్యూజిలాండ్‌కే ఎక్కువ అవకాశం



**ఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కోసం కసరత్తులు ఇప్పటికే మొదలయ్యాయ. పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునే పనిలో అన్ని జట్లూ బిజీగా ఉన్నాయి. ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియాలు పాయింట్ల పట్టికలో టాప్-2 స్థానాలను ఆక్రమించాయి. ఈ వరల్డ్ చాంపియన్‌షప్ ఫైనల్ ఈ రెండు జట్లు మధ్య మరోసారి టైటిల్ పోరు కనిపించవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే పాయింట్ల పట్టికలో వేరే నంబర్ల గేమ్ జరుగుతోంది. ఆస్ట్రేలియా ముందు ఓ జట్టు అడ్డుగా నిలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కూడా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ సమీకరణాన్ని పంచుకుంది. పాయింట్ల పట్టికలో టీమిండియా అగ్రస్థానంలో ఉంది. ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో భారత్ జట్టు స్వదేశంలో 2 టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. దీంతో పాయింట్ల పట్టికలో తన స్థానం రింత పటిష్టం చేసుకోవచ్చు. కానీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో భారత్‌కే అత్యధిక అవకాశాలు ఉన్నాయి. బాంగ్లాదేశ్ తర్వాత భారత్ కూడా న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టుల్లో కనీసం 3 టెస్టుల్లో భారత్ గెలిస్తే ఫైనల్స్‌లో చోటు ఖాయం చేసుకోవచ్చు. టీమిండియా మొత్తం 10 టెస్టుల్లో గెలిస్తే ఆ జట్టు పాయింట్ల శాతం 85.09 అవుతుంది. ఆస్ట్రేలియా టూర్‌తో పాటు, సొంతగడ్డపై 5 టెస్టుల్లోనూ భారత్ గెలిస్తే పాయింట్ల శాతం 79.76కు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం టీమిండియాకు ఫైనల్ చేరే మార్గం సులభమైంది. ఇక ఆస్ట్రేలియా విషయానికి వస్తే గత 10 ఏళ్లుగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకోలేకపోయింది. ఈ సారి కూడా వచ్చే గవాస్కర్ ట్రోఫీ ఈ జట్టుకు పెద్ద సవాల్‌గా మారనుంది. ఆస్ట్రేలియా జట్టు భారత్‌పై 5 టెస్టులు, శ్రీలంకతో సవ్దఏశంలో 2 టెస్టులు గెలిస్తే అది గరిష్టంగా 76.32 శాతం పాయింట్లను స్కోర్ చేస్తుంది. ఇది ఫైనల్‌కు మంచింది. అయితే ఆస్ట్రేలియా ముందు న్యూజిలాండ్ జట్టు అడ్డంకిగా మారుతోంది. ఆస్ట్రేలియా కంటే న్యూజిలాండ్‌కే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కివీస్ జట్టు భారత్‌తో 3 టెస్టులు, శ్రీలంకతో 2 టెస్టులు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్‌తో 3 టెస్టుల సిరీస్ కూడా జరగనుంది. ఈ జట్టుకు ఇంకా 8 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం న్యూజిలాండ్ 50 శాతం పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. అయితే అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే ఈ జట్టు 78.57 పాయింట్లు పొందే అవకాశం ఉంది.

# భారత్ చేతిలో పాక్ ఓటమి

### 2-1 తేడాతో సెమీస్‌కు



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. టోర్నీ ఆఖరి లీగ్ నామమాత్రపు మ్యాచ్‌లో దాయాదిని 2-1తో ఓడించింది. తద్వారా లీగ్ దశలో ఓటమన్నది లేకుండానే సెమీస్ వరకూ అజేయంగా నిలిచింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన భారత్ సెమీస్ చేరుకోగా, చైనా లోని మోకీ వేదికగా శనివారం పాక్‌తో నామమాత్రపు మ్యాచ్ ఆడింది. ఇందులో కూడా విజయం సాధించింది. కాగా ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ ఇప్పటికే సెమీ ఫైనల్ చేరుకున్నాయి. టీమిండియా 12 పాయింట్లతో పాక్ 8 పాయింట్లతో టాప్-4 బెర్తులను ఖరారు చేసుకున్నాయి. అయితే లీగ్ దశలో నామమాత్రపు పోరులో దాయాదులు పోటీ పడటం మరింత ఆసక్తిని పెంచింది. ఈ నేపథ్యంలో ఆది నుండి వరుస విజయాలతో జోరు మీదున్న హర్మన్‌ప్రీత్ సింగ్ సేన నామ మాత్రపు పోరులోనూ దుమ్ము లేపింది. తొలి గోల్ పాకిస్థాన్ కొట్టగా, ఆట 8వ నిముషంలో అహ్మద్ నదీం తమ జట్టుకు తొలి పాయింట్ అందించాడు. అయితే భారత్ జట్టు కెప్టెన్, ఉత్తమ డ్రాగ్‌ఫికర్లలో ఒకడైన హర్మన్‌ప్రీత్ దాయాదిని పై చేయి సాధించనివ్వకుండా అడ్డుకున్నారు. మ్యాచ్ తొలి అర్థ భాగంలోనే పెనాల్టీ కార్నర్ ద్వారా 2 గోల్స్ కొట్టి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. మిగిలిన ఆటగాళ్లంతా సమిష్టిగా రాణించి మ్యాచ్ ముగిసే వరకూ పాక్‌కు మరో గోల్ చేసే అవకాశం ఇవ్వకుండా గెలుపు సాధించింది. ఇక ఈ టోర్నీలో భారత్ అంతకు ముందు చైనాను 3-0తోను, మలేషియాను 8-1, కొరియాను 3-1తో ఓడించింది. ఇక భారత్‌తో పాటు పాకిస్థాన్, దక్షిణ కొరియా సెమీ ఫైనల్ బెర్తులను ఇప్పటికే ఖరారు చేసుకున్నాయి. మలేషియా, చైనాలలో ఏదో ఒక జట్టు వీటితో పాటు సెమీస్‌లో నిలిచే అవకాశం ఉంది.



## చెన్నైలో బంగ్లా టెస్టుకు టీమిండియా ప్రిపరేషన్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో త్వరలో జరగనున్న టెస్ట్ మ్యాచ్‌కు రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా ప్రిపరేషన్ మొదలుపెట్టింది. బాంగ్లాదేశ్‌తో జరిగే ఈ టెస్టు సిరీస్ కోసం భారత్ క్రికెటర్ల బృందం చెన్నై చేరుకుంది. తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి భారత్ బృదంలో కలిశారు. నెల రోజుల బ్రేక్ తర్వాత మళ్లీ టీమిండియా క్రికెటర్లు ప్రాక్టీస్ షురూ చేశారు. కొత్త కోచ్ గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో శిక్షణ జరుగుతోంది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ కూడా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటున్నారు. ఈ క్రికెటర్లనశిక్షణకు సంబంధించిన ఫొటోలను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రసవత్తరమైన హోం సీజన్ కోసం టీమిండియా కౌంట్‌డౌన్ మొదలైనట్లు అందులో పేర్కొంది. కాగా బంగ్లాదేశ్‌తో రెండు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నెల 19వ తేదీ నుండి చెన్నైలో తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. కోచ్ గంభీర్‌తో పాటు, అతని సపోర్టు స్టాఫ్‌కు ఇది తొలి టెస్టు సిరీస్ కానుంది.



## ఏసియన్ ఛాంపియన్స్ విజేతగా భారత్

### 48 పతకాలను కొల్లగొట్టిన దేశ అథ్లెట్లు

**ఢిల్లీ:** సౌత్ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో పతకాల పంట పండింది. వీటితో పాటు, ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సైతం భారత్ కైవసం చేసుకుంది. చెన్నైలో జరిగిన ఈ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో భారత్ అథ్లెట్లు తమ సత్తా చూపించారు. ఫలితంగా ఈ టోర్నమెంట్‌లో భారత్ ఏకంగా 48 పతకాలను కొల్లగొట్టింది. అంతేకాకుండా ఓవరాల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ టోర్నమెంట్ చివరి రోజు ముగిసే సమయానికి భారత్ అథ్లెట్లు సాధించిన మొత్తం పతకాల్లో 21స్వర్ణాలు, 22రజతాలు, 5కాంస్య పతకాలుఉన్నాయి.ఇక రెండో స్థానంలో శ్రీలంక నిలిచింది. శ్రీలంక అథ్లెట్లు 35 పతకాలను దక్కించుకున్నారు.వీటిలో 9 స్వర్ణాలు, 9 రజతాలు, 5 కాంస్య పతకాలు ఉన్నాయి.

# సెబి చీఫ్‌పై మరోసారి కాంగ్రెస్ ఆరోపణలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** సెబి చీఫ్ మాధబి పురి బచ్‌ని కాంగ్రెస్ పార్టీ మరోసారి లక్ష్యంగా చేసుకుంది. గతంలో చేసిన ఆరోపణలకు ఆమె, ఆమె భర్త శుక్రవారం సుదీర్ఘ వివరణ ఇచ్చిన వేళ, మరోసారి కొత్త ఆరోపణలతో ముందుకొచ్చింది. సెబి ఛైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ ఆ పార్టీ నేత పవన్ ఖేర్ మరోసారి ఆరోపణలు గుప్పించారు. సెబీలో ఉంటూ 2017నుంచి 2023మధ్య లిస్టెడ్‌సెక్యూరిటీల్లో రూ.36.9 కోట్లు ట్రేడింగ్ చేశారంటూ ఆరోపించారు. 2018-19 పెద్ద మొత్తంలో ట్రేడింగ్ నిర్వహించారని పేర్కొన్నారు. విదేశీ ఫండ్స్‌లోనూ మదుపు చేశారని పవన్ ఖేరా ఆరోపించారు. ఇందులో చైనాకు చెందిన పెట్టుబడులూ ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం నాలుగు అంతర్జాతీయ ఫండ్స్‌లో ఆమె మదుపు చేయగా, అందులో చైనాకు చెందిన గ్లోబల్ ఎక్స్ ఎంసిఎస్‌సిఐ చైనా కన్జ్యూమర్, ఇన్వెస్కోచైనా టెక్నాలజీ ఇటిఎఫ్‌లో ఆమె పెట్టుబడులు ఉన్నాయని ఆరోపించారు. ఈ పెట్టుబడుల గురించి ఆమె ఎప్పుడు ప్రకటించారు? ఈ విషయం ప్రభుత్వ ఏజెన్సీలకు తెలుసా? అని నిలదీశారు. అలాగే సెబీ ఛైర్‌పర్సన్ ఇచ్చిన వివరణనూ తోసిపుచ్చారు. ముఖ్యంగా ఐసిఐసిఐ, మహీంద్రా గ్రూప్ విషయంలో ఇచ్చిన వివరణ ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు. సెబి చీఫ్‌పై తమ పార్టీ నేత పవన్ ఖేరా తాజా ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోడీపై విమర్శలు ఎక్కుపెట్టింది. సెబి ఛైర్‌పర్సన్‌పై వస్తున్న ఆరోపణల గురించి మోడీకి తెలుసా? అంటూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. బయటకు పొక్కని సున్నితమైన ధరల సమాచారం కలిగిన లిస్టెడ్ సెక్యూరిటీల్లో సెబి ఛైర్‌పర్సన్ ట్రేడింగ్ చేసిన విషయం తెలుసా? భారత్ వెలుపల సెబి చీఫ్‌కు పెట్టుబడులు ఉన్న విషయం తెలుసా? అంటూ నిలదీశారు. ఒకవేళ తెలిస్తే, పెట్టుబడులు, ఆయా తేదీలు చెప్పగలరా? ఓ వైపు చైనాతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సెబి ఛైర్‌పర్సన్ చైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన విషయం తెలుసా? అని ప్రశ్నించారు.


## ప్రపంచ అత్యుత్తమ వెయ్యి కంపెనీల్లో భారత్ నుంచి 22 కంపెనీలు..



**ముంబై, సెప్టెంబరు 14:** ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల జాబితాను తాజాగా విడుదల చేసింది. టైమ్ బెస్ట్ కంపెనీస్ 2024 పేరిట విడుదల చేసిన ఈ లిస్ట్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1000 కంపెనీలు ఉండగా, వీటిలో భారత్‌కు చెందిన 22 సంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఇందులో కంపెనీల జాబితాలో తొలి స్థానంలో ఏ అదానీ సంస్థనో, అంబానీకి చెందిన సంస్థనో చోటు దక్కించుకుందను కుంటే పొరపాటే. ప్రముఖ టెక్ కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ తొలి స్థానా న్ని కైవసం చేసుకుంది. టైమ్ విడుదల చేసిన అత్యుత్తమ భారతీయ కంపెనీల జాబితాలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 112 ర్యాంక్‌తో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత 119 ర్యాంకుతో ఇన్ఫోసిస్, 134ర్యాంక్‌తోవిప్రో, 187ర్యాంక్‌తో మహీంద్రా గ్రూప్ నిలిచాయి. బ్యాంకుల విభాగంలో 504 ర్యాంక్‌తో యాక్సిస్‌బ్యాంకు ముందంజలో ఉంది. ఆ తర్వాత స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 518 ర్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు 525 ర్యాంక్‌తో, కోటాక్ మహీంద్రా బ్యాంకు 551 ర్యాంకు దక్కించుకున్నాయి. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ 646 ర్యాంకు, అదానీ గ్రూప్ 736 ర్యాంకు సంపాదించుకున్నాయి. ఉద్యోగుల సంతృప్తి, ఆదాయాల్లో వృద్ధి, సుస్థిరత, సమానత్వం ఆధారంగా టైమ్, ఈ కంపెనీకు ర్యాంకింగ్ ఇచ్చింది. 50 దేశాల్లో మొత్తం 1,70,000 మంది ఉద్యోగులపై ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపింది. దీంతోపాటు 2021 నుంచి 2023 వరకు కంపెనీ వృద్ధిని పరిగణనలోకి తీసుకుంది. 2023 నాటికి కంపెనీలు 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయం కలిగి ఉన్న వాటిని ఎంపిక చేసింది. హెచ్‌సిఎల్ టెక్ 112, ఇన్ఫోసిస్ 119, విప్రో 134, మహీంద్రా గ్రూప్ 187, యాక్సిస్‌బ్యాంకు 504, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 518, ఐసిఐసిఐ బ్యాంకు 525, ఎల్అండ్‌టి 549, కోటాక్ మహీంద్రాబ్యాంకు 551, ఐటిసి 586, హీరో మోటోకార్ప్597, రిలయన్స్ ఇండస్ట్రీస్646, మథర్ సన్‌గ్రూప్ 697, అదానీగ్రూప్ 736, ఎన్‌టిపిసి లిమిటెడ్ 752, ఎస్ బ్యాంకు 783, బ్యాంకు ఆఫ్‌ఇండియా 850, గోద్రెజ్ 921, బజాజ్ గ్రూప్ 952, సిప్లా 957, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 987, ఎంఆర్ఎఫ్ 993.

# వాణిజ్యం

## ఆల్‌టైమ్ గరిష్టానికి భారత్ విదేశీ నిల్వలు




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** భారత్ విదేశీ నిల్వలు సరికొత్త రికార్డు గరిష్టాలకు చేరాయని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటనలో తెలిపింది. ఈ నెల 6వ తేదీతో ముగిసిన వారానికి భారత్ విదేశీ నిల్వలు 5.2 బిలియన్ డాలర్లు పెరిగి ఆల్‌టైమ్ హై 689.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఆగస్టు 30తో ముగిసిన వారంలో నిల్వలు 2.3 బిలియన్ డాలర్లు పెరిగి 683.99 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఆర్‌బిఐ వీక్లీ స్టాటిస్టికల్ డేటా ప్రకారం, మొత్తం విదేశీ నిల్వల్లో విదేశీ కరెన్సీ ఆస్తులవిలువ 5.10బిలియన్ డాలర్లు పెరిగి 604.1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ కరెన్సీల్లో యూరో, పౌండ్, యెన్, యూఎస్ డాలర్ వంటి కరెన్సీ ఆస్తులు అధికంగా ఉన్నాయి. అలాగే బంగారం నిల్వలు 129మిలియన్ డాలర్లు పెరిగి 61.98 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. ఐఎంఎఫ్ వద్ద మనదేశ స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 9 మిలియన్ డాలర్లు పెరిగి 4.63 బిలియన్ డాలర్లకు చేరాయి. అమెరికా డాలరుతో భారత్‌కరెన్సీ రూపాయిమారకం క్షీణతను నియంత్రించేందుకు ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు లిక్విడిటీ మేనేజ్‌మెంట్ ద్వారా జోక్యం చేసుకుంటోంది.

## 'ఇవి'లను ప్రోత్సహించేందుకు కేంద్రం నయా పాలసీ..




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పలు రాయితీలను అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి సహాయక పర్యావరణ వ్యవస్థ మెరుగుపర్చేందుకు పిఎం ఈ ఎలక్ట్రిక్ డ్రైవ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటివకు భారతదేశంలో అందుబాటులో ఉన్న ఫేమ్ స్కీమ్ గడువు ఈ యేడాది మార్చిలో ముగిసింది. పిఎం ఈ డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కులతో పాటు ఎలక్ట్రిక్ అంబులెన్స్‌ల కొనుగోలుపై రాయితీలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మొత్తం 10,900 కోట్లను కేటాయించింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం పిఎం ఇ-బస్ సేవా-చెల్లింపు భద్రతా మెకానిజం పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది. ఇది 33,435 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ వ్యయంతో 2028-29 వరకు భారతదేశం అంతటా 38వేల కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులను విడుదల చేయాలనే లక్ష్యంతో ఉంది. కొత్తగా ప్రవేవపెట్టిన పిఎం ఇ-డ్రైవ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పిఎం ఇ-డ్రైవ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10,900 కోట్లు కేటాయించింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఇవిలను ప్రోత్సహించడానికి రూ.33,679 కోట్ల విలువైన రాయితీలు లేదా డిమాండ్ ప్రోత్సాహకాను అందిస్తుంది. పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ కార్లు, హైబ్రిడ్ కార్లకు ప్రోత్సాహకాలు అందించడానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. అంటే పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు. అయితే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు.

## పెరగనున్న వంట నూనె ధరలు!



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** మన దేశంలో గత కొన్ని రోజులుగా స్థిరంగా ఉన్న వంట నూనెల ధరలు ఇప్పుడు మరింత పెరగనున్నాయి. ముడి, రిఫైన్డ్ వంటనూనెలపై ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒక్కసారిగా దిగుమతి సుంకం పెంచేసింది. దీనికి సంబంధించి కేంద్రం ఒక ప్రకటనచేసింది. గతంలో వీటిపై అసలు ఎలాంటి టాక్స్ లేదు. ఇప్పుడు దాదాపు 20శాతం వరకుపెంచేసింది. ప్రపంచంలోనే అతిపెద్దవంట నూనెల ఎగుమతిదారుగా ఉన్న భారత్, స్థానికంగా నూనె పండించే రైతులకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయంతో వంట నూనెల ధరలు పెరగనున్నాయి. డిమాండ్ తగ్గనుండమే దీనికికారణంగా చెప్పవచ్చు. ఈ క్రమంలోనే పామాయిల్, సోయా ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ వంటి వాటి విదేశీ కొనుగోళ్లు తగ్గుతాయని చెప్పొచ్చు. చాలా కాలం తర్వాత ప్రభుత్వం వినియోగదారులు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా వెజిటబుల్ ఆయిల్ బ్రోకరేజ్ సంస్థ సన్‌విన్ గ్రూప్ సిఇఒ సందీప్ బజోరియా అన్నారు. ఈ చర్యతో సోయాబీన్ సహా ఆయా పంటలను పండించిన రైతులకు నిర్ణయించిన కనీస మద్దతు ధర లభించనుంది. దేశీయ సోయాబీన్ ధరలు 100 కిలోలకు దాదాపు రూ.4,600 ఉన్నాయి. రాష్ట్ర సెట్ మద్దతు ధర రూ.4,892 కంటే తక్కువగా ఉంది. భారతదేశంలో కూరగాయల నూనె డిమాండ్‌లో 70శాతానికి పైగా దిగుమతుల ద్వారా వస్తుంది. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ నుంచి పామాయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి సోయా ఆయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నారు. భారతదేశం ఎడిబుల్ ఆయిల్ దిగుమతుల్లో 50శాతానికిపైగా పామాయిల్ కలిగి ఉంది. కాబట్టి వచ్చే వారం పామాయిల్ ధరలపై భారత్ సుంకం పెంపు ప్రతికూల ప్రభావం చూపుతుందని న్యూఢిల్లీకి చెందిన గ్లోబల్ ట్రేడింగ్ హౌస్ డీలర్ అన్నారు.

## ఉల్లిగడ్డలపై నిషేధం ఎత్తివేత



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దేశీయంగా ఉల్లి ధరలు పెరగకుండా ఎగుమతులపై కేంద్రం గతేడాది ఆంక్షలు విధించింది. తాజాగా వీటిని ఎత్తేయడంతో తిరిగి ఎగుమతులు పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వంతొలుత ఆంక్షలు పెట్టిన సమయంలో 40శాతం ఎగుమతి సుంకం చెల్లించాలనే నిబంధన తీసుకొచ్చారు. ఈ యేడాది మే నెలలో ఆ సుంకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే అదే సమయంలో టన్ను ఉల్లి ఎగుమతికి 550 డాలర్లు కనీస ధరను నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువకు ఉల్లిని విదేశాలకు అమ్మకూడదు. దాంతో ఎగుమతులు తగ్గి దేశీయంగా ధరలు పెరగకుండా కట్టడి చేయొచ్చని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా జూన్‌లో ఉల్లి ఎగుమతులు 50శాతానికిపైగా పడిపోయాయి. 2024-25 యేడాదికిగాను జులై 31, 2024 వరకు 2.60 లక్షల టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేశారు. అదే 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా 17.17 లక్షల టన్నుల ఉల్లి పాయలను ఎగుమతి చేశారు. మహారాష్ట్ర లోని నాసిక్‌లో దేశంలోనే అతిపెద్ద ఉల్లి మార్కెట్ ఉంది. ఏప్రిల్-జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి స్థానికంగా ఓట్లుతగ్గిపోవడంకొంత ఆందోళన కలిగించే అంశంగా పరిణమించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.